

# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 176 శనివారం 21 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ

- ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో అడోబ్, ఆరామ్‌కో, ఎన్విడియా వంటి దిగ్గజాలతో సీఎం భేటీ
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక చర్చలు
- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరని స్పష్టం చేసిన చంద్రబాబు
- పాఠశాలల్లో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు లెగో సంస్థతో సంప్రదింపులు



### టెక్ దిగ్గజాలతో చంద్రబాబు విస్తృత చర్చలు

### నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా

### ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు. ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. - మిగతా3లో

# ఆ రోజు త్వరలోనే వస్తుంది



- ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన - మిగతా3లో



## చైనా, బంగ్లాలకు భారత్ చెక్

- 'చికెన్ నెక్' సమీపంలో ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్- దేశంలోనే తొలిసారిగా నిర్మాణం
- భారత్ తొలి అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్-36 కిలోమీటర్లలో 15.79 కిలోమీటర్లు బ్రహ్మపుత్ర నది అడుగునే
- రూ.18,662 కోట్లతో నిర్మాణానికి ప్రణాళికలు
- పచ్చజెండా ఊపిన కేంద్ర కేబినెట్

# గెలుపు కాదు.. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం

### ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్‌లో తలపడిన జట్లు

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన హోం మంత్రి అనిత

### డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా హాజరు



అమరావతి

మంగళగిరి 6వ బెటాలియన్‌లో శుక్రవారం రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దాదాపు ఆరు రాష్ట్రాల నుండి 10 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఐదు రోజులు పాటు మూలపాడు గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. పోలీసులు అనునిత్యం విధులు - మిగతా3లో

# ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం




- భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం
- సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం
- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐహబ్
- గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ
- ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు



## ఈసీకి సహాయం చేయడానికి జ్యుడిషియల్ అధికారులను నియమించాలి

- సుప్రీం కోర్టు ఆదేశం
- ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీకి సాయం అందించేందుకు జ్యుడీషియల్ అధికాలను నియమించాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు కోల్‌కతా హైకోర్టుకు సూచన
- ఫిబ్రవరి 28వ తేదీ నాటికి ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగం మూల స్తంభం

### అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి

దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. అసెంబ్లీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు విద్యుత్ సంస్కరణలతోనే హైదరాబాద్ లో ఐటీ రంగం అభివద్ధి చెందింది. 2014--19లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపాం. 2014--19లోనే రెన్యుబుల్ ఎనర్జీని 7 గిగావాట్లకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు ది. 2019--24 మధ్య కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసింది. 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.30 వేల కోట్లు భారం వేశారు. రెన్యుబుల్ ఎనర్జీ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి వైసీపీ - మిగతా3లో

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

- ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!
- ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపుల రద్దుకు ప్రతిపాదన
- ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు
- 98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు
- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్



జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది. ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది. ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు. తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

## ఈసీకి సహాయం చేయడానికి జ్యుడిషియల్ అధికారులను నియమించాలి



బంగాల్‌లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కమిషన్‌కు సహాయం చేయడానికి జిల్లా ప్రస్తుత, మాజీ న్యాయమూర్తులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఈ వ్యవహారంపై ఈసీ, బంగాల్ ప్రభుత్వం పరస్పరం ఆరోపణలు చేసుకోవటం దురదృష్టకరమని పేర్కొంది. బంగాల్ ప్రభుత్వం తగిన సంఖ్యలో గ్రేడ్-ఎ అధికారులను నియమించకపోవటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చి సారథ్యంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.
అదేవిధంగా, ఈనెల 28వ తేదీ నాటికి ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి ఇచ్చింది. అనుబంధ ఓటరు జాబితా తర్వాత ప్రకటించాలని సూచించింది. ఎస్ఐఆర్‌లో పాల్గొనే జ్యుడీషియల్ అధికారులకు రవాణా సదుపాయంతోపాటు భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది.

## పెళ్లి అయ్యే వరకు ఫోన్ మాట్లాడంపై నిషేధం- వధూవరులిద్దరికీ ఆ కమ్యూనిటీ వింత షరతు!

ప్రస్తుత కాలంలో పెళ్లి కుదిరిందంటే చాలు కాబోయే వధూవరులిద్దరూ ఫోన్‌లో ముచ్చట్లు మొదలుపెట్టేస్తున్నారు. వివాహానికి ముందే అన్ని విషయాలను పంచుకుంటున్నారు. అందుతో తమ వ్యక్తిగత, కుటుంబ విషయాలు కూడా ఉంటున్నాయి. ఈ క్రమంలో మనస్పర్థలు, అనుమానాలు, అపోహలతో చాలా మంది పెళ్లికి ముందే విడిపోతున్నారు. నిశ్చితార్థం (ఎంగేజ్‌మెంట్) అయినప్పటికీ వివాహం వరకు బంధం కొనసాగట్లేదు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌లో సేన్ కమ్యూనిటీ (సమాజం) కీలక నిర్ణయం తీసుకుంది. తమ సామాజిక వర్గానికి చెందిన వధువరూలిద్దరూ నిశ్చితార్థం తర్వాత తమకు కాబోయేవారితో ఫోన్ మాట్లాడడంపై నిషేధం విధించింది.

### ఏకగ్రీవంగా నిర్ణయం

నిశ్చితార్థం తర్వాత చాలా పెళ్లిళ్లు ఆగిపోవడాన్ని బలోద్ జిల్లాలోని సేన్ కమ్యూనిటీ చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లి వరకు తమకు కాబోయే భాగస్వామితో వధూవరులిద్దరూ రహస్యంగా ఫోన్‌లో మాట్లాడకూడదని నిర్ణయించింది. కాబోయే భర్త లేదా భార్యతో కుటుంబ సభ్యుల సమక్షంలో మాట్లాడొచ్చని స్పష్టం చేసింది. కాబోయే భార్యాభర్తలు ఒకరితో ఒకరు రహస్యంగా ఫోన్‌లో మాట్లాడడంపై నిషేధం విధించింది. ఈ మేరకు సేన్ కమ్యూనిటీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఆధునిక యుగంలో ఫోన్లు కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్నాయని సేన్ కమ్యూనిటీ బరోద్ జిల్లా అధ్యక్షుడు సంతోష్? కౌశిక్ అభిప్రాయపడ్డారు. అందుకే మళ్లీ పాత విధానాలను అనుసరిస్తున్నామని పేర్కొన్నారు. నిశ్చితార్థం అయిన తర్వాత వివాహం వరకు కాబోయే వధూవరులిద్దరూ ఫోన్‌లో రహస్యంగా మాట్లాడకూడదని నిర్ణయించామని తెలిపారు. ఇటీవల కాలంలో తమ సామాజిక వర్గానికి చెందిన నిశ్చితార్థమైన చాలా జంటలు పెళ్లికి ముందే విడిపోయా నని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొబైల్ ఫోన్‌లో గంటల తరబడి మాట్లాడటం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

### 'నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం'

తమ సామాజిక వర్గం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని సేన్ కమ్యూనిటీ కార్యదర్శి సీమా కౌశిక్ తెలిపారు. సుదీర్ఘమైన ఆలోచనల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. "నిశ్చితార్థం తర్వాత మొబైల్ ఫోన్‌లలో మాట్లాడే ధోరణి సేన్ కమ్యూనిటీలో అనేక సంఘటనలకు దారితీసింది. చాలా మంది యువతీయువకులు నిశ్చితార్థం చేసుకున్నప్పటికీ, ఆ బంధం పెళ్లి వరకు వెళ్లలేదు" అని సీమా కౌశిక్ అభిప్రాయపడ్డారు.

# చైనా, బంగ్లాలకు భారత్ చెక్

ఒకే ఒక్క కీలక ప్రాజెక్టుతో చైనా, బంగ్లాదేశ్‌లకు భారత్ చెక్ పెట్టబోతోంది. దేశంలోనే తొలిసారిగా అసోంలోని బ్రహ్మపుత్ర నది కింద ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్ అండ్ రైల్ టన్నెల్ నిర్మాణానికి భారత్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మన దేశ భద్రతకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమైంది. ఇటీవలే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడల్ కింద దాదాపు రూ.18,662 కోట్లతో ఈ టన్నెల్ ప్రాజెక్టును నిర్మించనున్నారు. పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్ నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కోవడానికి ఇదెలా సహాయపడుతుంది ? ఈ ప్రాజెక్టు వల్ల బార్డర్‌లో భారత ఆర్మీ బలం ఎంతమేర పెరుగుతుంది? సిలిగురి కారిడార్ (చికెన్ నెక్ కారిడార్) భద్రతను ఈ టన్నెల్ ఎలా బలోపేతం చేస్తుంది? ఈశాన్య రాష్ట్రాలకు కలిగే ప్రయోజనాలేంటి? ఈ కథనంలో తెలుసుకుందాం.

### 36 కి.మీ.లో 15.79 కిలోమీటర్లు నది అడుగునే

ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్ అండ్ రైల్ టన్నెల్ అంటే రెండు టన్నెల్స్ పక్కపక్కనే ఉంటాయి. ఒక టన్నెల్‌లోని రైలుపట్టాల మీదుగా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. మరొక టన్నెల్‌లోని రోడ్డు మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. బంగాల్ రాష్ట్రంలో ఉత్తర దినాజ్‌పుర్ జిల్లాలోని తీన్ మిలే హాత్ నుంచి డార్జిలింగ్ జిల్లాలోని సిలిగురి నగరానికి 11 కిలోమీటర్ల దూరంలోని రంగపాణి పట్టణం వరకు 36 కిలోమీటర్ల పరిధిలో ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను నిర్మించనున్నారు. ఈ టన్నెల్ రోడ్డు, రైలు మార్గాల్లో బంగాల్‌తో అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, ఇతర ఈశాన్య రాష్ట్రాలను కనెక్ట్ చేస్తుంది. కీలకమైన విషయం ఏమిటంటే, ఈ సొరంగంలోని మొత్తం 36 కిలోమీటర్ల విస్తీర్ణంలో 15.79 కిలోమీటర్ల విభాగాన్ని అసోం రాష్ట్రంలో బ్రహ్మపుత్ర నది కింద నీటి అడుగున నిర్మిస్తారు. అసోంలో బ్రహ్మపుత్ర నది ఉత్తరం ఒడ్డున ఉన్న గోహ్‌పుర్ పట్టణం నుంచి బ్రహ్మపుత్ర నది దక్షిణం ఒడ్డున ఉన్న నుమాలీఘర్ వరకు నది కింద అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం జరగనుంది.

### రెండు జాతీయ రహదారులు, రెండు రైల్వే లైన్లు అనుసంధానం

రోడ్ అండ్ రైల్ టన్నెల్ నిర్మించనున్న 36 కిలోమీటర్ల మార్గంలో ప్రస్తుతమున్న రెండు ట్రాక్‌ల రైల్వే లైన్‌ను నాలుగు ట్రాక్‌లుగా మారుస్తారు. ఈ టన్నెల్ ప్రాజెక్టు ఎన్‌హెచ్-15, ఎన్‌హెచ్-715 జాతీయ రహదారులతో పాటు, రెండు రైల్వే లైన్లకు కలుపుతుంది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే జోన్ పరిధిలోని రంగియా డివిజన్‌లో గోహ్‌పుర్ వైపునున్న రంగియా-ముకోంగ్‌సెలెక్ రైల్వే లైన్, తీన్‌సుకియా డివిజన్‌లో నుమాలీఘర్ వైపునున్న ఫుర్కేటింగ్-మరియాని లూప్ లైన్‌లను ఈ ప్రాజెక్టు కనెక్ట్ చేస్తుంది.




### 240 కి.మీ దూరం 34 కి.మీకు తగ్గిపోతుంది!

ప్రస్తుతం జాతీయ రహదారి మార్గంలో అసోంలోని నుమాలీఘర్ - గోహ్‌పుర్ పట్టణాల మధ్య 240 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ దూరాన్ని వాహనంలో ప్రయాణించడానికి సగటున 6 గంటల టైం పడుతుంది. అండర్ వాటర్ రోడ్, రైల్ టన్నెల్ అందుబాటులోకి వచ్చాక నుమాలీఘర్, గోహ్‌పుర్ మధ్య కేవలం 34 కిలోమీటర్ల దూరమే ఉంటుంది. నుమాలీఘర్ నుంచి గోహ్‌పుర్‌కు 20 నిమిషాల్లోనే వెళ్లొచ్చు.

### బ్రహ్మపుత్ర తీరప్రాంతం దశ తిరుగుతుంది!

అసోంలోని నుమాలీఘర్ అనేది ప్రధాన పారిశ్రామిక కేంద్రం. నుమాలీఘర్ రిఫైనరీ లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ చమురు కంపెనీ అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నుమాలీఘర్, గోహ్‌పుర్‌ల మధ్య రైల్, రోడ్ కనెక్టివిటీ పెరిగితే అసోం రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, వ్యాపార వికాసం రెక్కలు తొడుగుతాయి. అండర్ వాటర్ రోడ్, రైల్ టన్నెల్ అనేది అసోంలోని 11 ఆర్థిక కేంద్రాలు, 3 సామాజిక కేంద్రాలు, 2 పర్యాటక కేంద్రాలు, 8 లాజిస్టిక్స్ కేంద్రాలను కలుపుతుంది. రాష్ట్రంలోని 4 ప్రధాన రైల్వే స్టేషన్లు, 2 విమానాశ్రయాలు, 2 లోతట్టు జలమార్గాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. దీనివల్ల వస్తు,ఉత్పత్తులు, ప్రయాణికుల రాకపోకలు వేగవంతం అవుతాయి. మొత్తంమీద ఈ టన్నెల్ ప్రాజెక్ట్ అసోం పరిధిలో దాదాపు 80 లక్షల రోజుల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. అసోం సహా ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వేగంగా సహాయక సామాగ్రిని, రెస్క్యూ టీమ్‌లను తరలించే వీలు కలుగుతుంది.

### చైనా, బంగ్లాదేశ్‌లకు చెక్- భారత సైన్యానికి కొత్తమార్గాలు

ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్ అండ్ రైల్ టన్నెల్ బంగ్లాదేశ్ సరిహద్దులోని రెండు సైనిక స్థావరాల దాకా వెళ్తుంది. ఆ స్థావరాలకు శరవేగంగా సైనికులు, ఆయుధాలను చేరవేసే వీలు కలుగుతుంది.
బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో మరో మూడు కొత్త సైనిక స్థావరాలను భారత సైన్యం నిర్మిస్తోంది. వీటిలో ఒకటి బిహార్‌లోని కిషన్‌గంజ్‌లో, మరొకటి బంగాల్‌లోని చోప్రాలో, ఇంకొకటి అసోంలోని ధుబ్రిలో ఉన్నాయి.
వీటికి చేరువగా ఈ రైలు-రోడ్డు మార్గం వెళుతుంది.
నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌ల అంతర్జాతీయ సరిహద్దులు ఈ రైలు-రోడ్డు సొరంగ మార్గానికి చాలా దగ్గరగా ఉంటాయి. సైనిక ఘర్షణలు తలెత్తితే, ఈ టన్నెల్ మార్గంలో వేగంగా మూడు దేశాల సరిహద్దుల సమీపం వరకు భారత్ ఆయుధాలు, సైనికులను తరలించగలదు.
బంగాల్‌లోని సిలిగురి కారిడార్‌ను చికెన్ నెక్ కారిడార్ అంటారు. ఇది నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనాలోని చుంబీ లోయలకు అత్యంత సమీపంలో ఉంటుంది. సిలిగురి నగరం పరిధిలోని బాగ్ డోగ్రా విమానాశ్రయం సమీపం నుంచే ఈ టన్నెల్‌ను నిర్మించనున్నారు.
బంగాల్‌లోని సిలిగురి సమీపంలోనే భారత సైన్యానికి బెంగ్‌డుబి సైనిక స్థావరం ఉంది. సిలిగురి కారిడార్ భద్రతకు ఇది కీలకమైంది. ఈ సైనిక స్థావరానికి కూడా చేరువగానే రోడ్ - రైల్ టన్నెల్ ఉంటుంది
బంగాల్‌లోని సుక్నాలో భారత ఆర్మీకి చెందిన 33వ కార్ప్స్ ప్రధాన కార్యాలయం ఉంది. దీన్నే త్రిశక్తి కార్ప్స్ అంటారు. ఇది కూడా టన్నెల్‌కు చేరువగానే ఉంటుంది. అత్యవసరాలు, యుద్ధ పరిస్థితుల్లో త్రిశక్తి కార్ప్స్ దళాలు ఈ టన్నెల్ మీదుగా రైళ్లు, వాహనాల ద్వారా సరిహద్దుల దాకా చేరుకోగలుగుతారు.
ప్రపంచంలో నీటి అడుగున రైల్వే సొరంగాలు ఎక్కడున్నాయి? డెన్మార్క్, స్వీడన్ దేశాలు భారత్ కంటే ముందే నీటి అడుగున రోడ్ కమ్ రైల్ టన్నెల్‌ను నిర్మించాయి. నీటి అడుగున నిర్మించిన అతి పొడవైన రైల్వే సొరంగంగా ఓరెసుండ్ టన్నెల్ రికార్డును సాధించింది. దీని మొత్తం పొడవు 16 కి.మీ. ఇందులో దాదాపు 4 కి.మీ భాగాన్ని సముద్రం కింద నిర్మించారు. ఈ టన్నెల్ డెన్మార్క్‌లోని కోపెన్ హగెన్ నగరాన్ని, స్వీడన్‌లోని మాల్మో నగరంతో అనుసంధానిస్తుంది. 2000 సంవత్సరంలోనే దీని నిర్మాణం పూర్తయింది. ఈ టన్నెల్‌లో మొత్తం 5 ట్యూబ్‌లు ఉన్నాయి. వీటిలోని రెండు ట్యూబ్‌లలో నాలుగు లేన్ల రోడ్లు ఉన్నాయి. మిగతా రెండు ట్యూబ్‌లలో రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఇంకొక ట్యూబ్‌లను అత్యవసరాల కోసం సిద్ధంగా ఉంచారు. ఈ సొరంగంలో వెంటిలేషన్, లైటింగ్, అధునాతన సెక్యూరిటీ ఫీచర్స్ ఉన్నాయి. అసోంలో బ్రహ్మపుత్ర నది కింద టన్నెల్ నిర్మాణం పూర్తయ్యాక భారత్ పేరు కూడా డెన్మార్క్, స్వీడన్ లాంటి దేశాల సరసన చేరనుంది.

# ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం

'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. అమెరికా సారథ్యంలోని టెక్ కూటమి 'పాక్స్ సిలికా'లో భారత్ చేరికపై దిల్లీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య టెక్ భాగస్వామ్యం అత్యంత కీలకమైందన్నారు. 'పాక్స్ సిలికా' కూటమిలోకి భారత్ చేరనున్న నేపథ్యంలో ఆ కూటమిలోని అన్ని దేశాలకు పిచాయ్ అభినందనలు తెలిపారు. అమెరికా సారథ్యంలోని 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక వల్ల ఏఐ టెక్నాలజీ, సెమీ కండక్టర్లు, అరుదైన ఖనిజ నిక్షేపాలతో ముడిపడిన అంతర్జాతీయ సప్లై చైన్లకు భద్రత, రక్షణ లభిస్తాయన్నారు.

### భారత ప్రభుత్వంతో కలిసి ఏఐ యాప్స్ తెస్తాం

'ఏఐ విభాగంలో భారత్ అసాధారణమైన భవిష్యత్తును చూడబోతోంది. ఇందుకోసం మేం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తాం. కొత్త ప్రోడక్ట్స్, సామర్థ్యం పెంపు, మౌలిక వసతుల పెంపు ద్వారా చేయూతను అందిస్తాం. భారతీయ కస్టమర్లు, వ్యాపారాలు, డెవలపర్ల కోసం ఏఐ ప్రోడక్ట్స్, సాఫ్ట్‌వేర్లను తయారు చేసే దిశగా ప్రస్తుతం కసరత్తు చేస్తున్నాం. ఏఐ కోచ్ సాఫ్ట్‌వేర్ కోసం 22 గెమ్మా ఓపెన్ సోర్స్ లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్‌ను ఇప్పటికే విడుదల చేశాం' 'కొత్త ఏఐ ప్రోడక్ట్స్ అభివృద్ధి విషయంలో మేం భారత ప్రభుత్వంతోనూ కలిసి పనిచేస్తున్నాం. రైతులకు సకాలంలో వాతావరణ సూచనలను అందించే, రోగుల్లో డయాబెటిక్ రెటినోపతిని గుర్తించే ఏఐ యాప్‌లను ప్రభుత్వంతో కలిసి తీసుకురాబోతున్నాం. వీలైనన్ని ఎక్కువ భారతీయ భాషల్లో ఈ యాప్‌లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు.



### ఆ ఫీచర్లను భారత్‌లోనే ఎక్కువ వినియోగిస్తున్నారు

'సర్కిల్ టు సెర్చ్, లెన్స్ లాంటి గూగుల్ స్కామ్ డిటెక్షన్ ఫీచర్లను ప్రపంచంలో ఎక్కువగా భారత్‌లోనే వినియోగిస్తున్నారు. జెమిని యాప్ వినియోగం యావత్ ప్రపంచంలో శరవేగంగా పెరుగుతోంది. ఆ యాప్ 10 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. ఎంతోమంది భారతీయ కంటెంట్ క్రియేటర్లు యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి భారతీయ సంగీతం, కళలు, సంస్కృతిని చూపిస్తున్నారు' 'భారతీయులకు ఏఐ స్కిల్స్‌ను నేర్పడంపైనా మేం ఫోకస్ పెట్టాం. ఇందుకోసం గూగుల్ ఏఐ స్కిల్స్ ప్రోగ్రాం నడుస్తోంది. కోటిమంది భారతీయులకు ఏఐ టూల్స్‌పై అవగాహన కల్పించాలని మేం టార్గెట్‌గా పెట్టుకున్నాం. విద్యార్థులు, కొత్తగా టెక్ ప్రొఫెషన్స్‌లోకి ఎంటరయ్యే వారికి గూగుల్ ఏఐ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు మేం వాధ్వానీ ఏఐ కంపెనీతో కలిసి పనిచేస్తున్నాం. ఈ వారం ఆరంభంలోనే దీనిపై నిర్ణయం జరిగింది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు.

### సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం

'భారత్‌లోనే తొలి ఫుల్ స్టాక్ ఏఐ హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకోసం రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి పెడతాం. ఆ ఏఐ హబ్ సామర్థ్యం గిగావాట్ల స్థాయిలో ఉంటుంది. దానివల్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఉద్యోగాలు, ఏఐ టెక్నాలజీ ఫలాలు, కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. భారత్, అమెరికాల మధ్య డిజిటల్ ట్రేడ్ రూట్ల ఏర్పాటులోనూ గూగుల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇరుదేశాల నడుమ వారధిగా పనిచేస్తుంది. అందుకోసం విశ్వసనీయమైన డిజిటల్ ప్రోడక్ట్స్, సముద్రగర్భ కేబుల్స్, ఏఐ హబ్‌లు అవసరం' 'ఇండియా- అమెరికా కనెక్ట్ కార్యక్రమాన్నీ మేం ఇప్పటికే ప్రకటించాం. దీనిలో తొలి ప్రధాన అంతర్జాతీయ సముద్ర గర్భ గేట్‌వేగా విశాఖపట్నం నిలుస్తుంది. వైజాగ్ నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల వరకు సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ కనెక్ట్ అవుతాయి. ముంబయి టు పశ్చిమ ఆస్ట్రేలియా వరకూ సముద్ర గర్భ కేబుల్స్ ఏర్పాటు అవుతాయి. కొత్తగా అమెరికా ఏర్పాటు చేసిన పాక్స్ సిలికా కూటమి ఈవిధమైన సప్లై చైన్ల భద్రతకు హామీ ఇస్తోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వివరించారు.

# రిటైర్ అవుతారా? రిటర్న్ అవుతారా?- రాజ్యసభ పోల్స్ వేళ శరద్ పవార్ ప్లాన్ ఏంటి?

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరగబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేదు లేదు, కాదు కాదు అంటూనే రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఎన్‌సీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో విస్తృతమైన పరిచయాలతో పాటు సుదీర్ఘ అనుభవం, జాతీయ స్థాయిలో పేరు కలిగిన 85 ఏళ్ల శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపాలని యోచిస్తోంది. మహారాష్ట్రలోని 7 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి ఒకే ఒక్కరిని రాజ్యసభకు పంపగలుగుతుంది. ఆ ఒక్క అవకాశాన్ని శరద్ పవార్ పొందబోతున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీన్ని కాంగ్రెస్‌లోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది.

### వరుసగా మూడోసారి రాజ్యసభకు శరద్ పవార్

రాజ్యసభకు వెళ్లాలనే కోరిక తనకు లేదని శరద్ పవార్ ఇంతకుముందే పలుమార్లు స్పష్టం చేశారు. అయితే, అజిత్ పవార్ మరణంతో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారిన దృష్ట్యా ఆయన రాజ్యసభకు వెళ్లేందుకు మొగ్గుచూపుతారనే అంచనాలు వెలువడుతున్నాయి. తన పార్టీ ఎన్‌సీపీ (ఎస్‌పీ) కోసం కాకుండా, ప్రతిపక్ష ఎంవీఏ కూటమి భవిష్యత్తు కోసం రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు శరద్ పవార్ సిద్ధం అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గత ఆరు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న శరద్ పవార్, ఇప్పటివరకు కేవలం రెండుసార్లే రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2014లో భారత రాజకీయాల్లో బీజేపీ ప్రభంజనం మొదల య్యాక, శరద్ పవార్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఈవిధంగా 2014, 2020లో రాజ్యసభకు ఆయన ఎన్నికయ్యారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా ఉన్న శరద్ పవార్ పదవీకాలం 2026 ఏప్రిల్?తో ముగియనుంది. దీంతో వరుసగా మూడోసారి ఆయన్ను రాజ్య సభకు పంపి, జాతీయస్థాయిలో ప్రతిపక్ష ఇండియా కూటమి వాణిని బలోపేతం చేయాలని విపక్షాలు భావిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్‌ను ఫిబ్రవరి 18వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహారాష్ట్రలో మొత్తం 288 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఒక సీటును గెలవాలంటే కనీసం 37 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిలో శరద్ పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన ఉన్నాయి. ఈ కూటమికి 50 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అత్యధికంగా ఉద్ధవ్ శివసేనకు 20 మంది, కాంగ్రెస్‌కు 16 మంది, శరద్ ఎన్‌సీపీకి 10 మంది, సమాజ్ వాదీ పార్టీకి ఇద్దరు, పీజాంట్స్ అండ్ వర్కర్స్, సీపీఐ పార్టీలకు చెరొక ఎమ్మెల్యేలు ఉన్నారు. 7 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో ఒకే ఒక సీటును గెలిచే బలం మహా వికాస్ అఘాడీ కూటమికి ఉంది. ఇటీవలి కాలంలో శరద్ పవార్ ఎన్‌సీపీ, బీజేపీ మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యంపై రాజకీయ వర్గాల్లో హాట్ డిబేట్ నడుస్తోంది. శరద్ పవార్ ఎన్‌సీపీ భవిష్యత్తులో బీజేపీలో విలీనం అవుతుందనే ఆందోళన కాంగ్రెస్‌లోని ఒక వర్గం నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ రాజ్యసభ ఎన్నికల్లో విపక్ష ఎంవీఏ కూటమికి లభించే ఒక్కగానొక్క రాజ్యసభ సీటును శరద్ పవార్‌కే కేటాయిస్తే,

# తమ్ముళ్ల ధిక్కార స్వరం

**ఏలూరు :** ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజక వర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలో నూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు.నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస-్ౖతన్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతు న్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్



పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్ఠానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెం ట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారిం ది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపు తోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యక ర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.అయితే ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూ లేనట్లుగా విభేదాలు రచ్చకెక్కడం..తొలిసారి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అసలు ఈ పరిస్థితికి కారణమేంటి? రఘురామ ఒంటెద్దు పోకడలకు పోతున్నారా? లేక ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన రఘురామకు టీడీపీ క్యాడర్, లీడర్లతో సరైన సంబంధాలు లేవా? లేక టీడీపీ నేతలకే రఘురామ అంటే గిట్టట్లేదా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఉండి నియోజకవర్గంలో పరిస్థితులపై పార్టీ హైకమాండ్ కూడా ఆరా తీసిందన్న వార్తలు కూడా ఆసక్తికరంగా మారా యి. ఇదే సమ-యంలో గత ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ నిత్యం అసమ్మతి రాగం వినిపించిన రఘురామ ఇప్పుడు అదే పరిస్థితి ని ఫేస్ చేస్తుండటం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# గూగుల్.. అడ్డంకులు లేవ్

**విజయవాడ :** విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన భూసేకరణ సమస్యలు ఎదురయ్యాయి.. కొందరు రైతులు కోర్టుకు వెళ్లడంతో ఇబ్బందులు వచ్చాయి. అయితే ప్రభుత్వం రైతులకు పరిహారం పెంచడంతో భూసేకరణ వేగవంతం అయ్యింది. తాజాగా మిగిలిన ఒక్క రైతు కూడా భూసేకరణకు అంగీకారపత్రం ఇచ్చారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. భూసేకరణ సమస్యలన్నీ కొలిక్కి వచ్చాయి.. అవాంతరాలన్నీ దాటుకుని శంకుస్థాపనకు సిద్ధవ-ౌవుతున్నారు. భూసేకరణకు ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల్ని ఒప్పించి పరిహారం కూడా జమ చేశారు. ఈ భూసేకరణ ప్రక్రియలో మిగిలిన ఒక్క రైతు కూడా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో గూగుల్ డేటా సెంటర్‌కు అడ్డంకులు తొలగిపోయాయి.. అన్నీ కుదిరితే వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తర్లువాడ రైతుల పేరుతో భూసేకరణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత ఊహించని విధంగా కొందరు రైతులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఆర్డీవో విచారణ కూడా జరిపారు. కొంతమంది రైతుల్ని ప్రలోభాలకు గురిచేసినట్లు తేలిందని వార్తలొచ్చాయి. తమకు భూములు ఇస్తే లక్షల్లో ఇస్తామని.. ప్లాట్ డెవలప్‌చేసి ఇస్తామని నమ్మించినట్లు గుర్తించారు. భూములు ఇచ్చేందుకు ఓకే చెబితే చాలు.. చెప్పిన దాంట్లో 50శాతం బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామంటూ ఆఫర్లు ఇచ్చారు.ఆ వెంటనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రైతుల సమస్యలు, భూసేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పరిహారాన్ని పెంచారు.. గతంలో




రూ.17 లక్షలుగా ఉన్న పరిహారాన్ని.. రూ.40 లక్షలకు పెంచారు. అంతేకాదు 20 సెంట్ల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు రికార్డుల్లో లేని శివాయ్ జమేదార్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులకు పరిహారాన్ని ఎకరాకు రూ.10 లక్షలకు పెంచారు. ఇటు ఇంటికో ఉద్యోగం, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు ఇలా హామీలు ఇచ్చారు. 520 మంది రైతులకు బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 3సెంట్ల నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం పరిహారం పెంచడంతో పాటుగా మరికొన్ని వరాలు ప్రకటించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.ఈ భూసేకరణ ప్రక్రియలో ఒకే ఒక్క రైతు మిగిలారు. గణేష్ అనే రైతు మొన్నటి వరకు భూమిని ఇచ్చేందుకు నిరాకరించారు. ఆయన కూడా చివరికి భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రెండు రోజుల క్రితం కలిసి తన అసైన్డ్ భూమి రూ.1.94 ఎకరాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల్ని కలిసి భూమిని ఇచ్చేందుకు అంగీకార పత్రాలను సమర్పించారు. దీంతో భూసేకరణకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు విశాఖపట్నంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు అదనపు భూముల్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదనపు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఉత్త-ర్వులు జారీ చేసింది. గతంలో రైడెన్‌కు 480 ఎకరాలు కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు దానిని 601.40 ఎకరాలకు పెంచారు. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెయ్యి మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

## వేకెంట్ ల్యాండ్ పన్నులో 50 శాతం తగ్గింపు

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూర-ౌతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శాఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందం టున్నారు. ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు.. ఇకపై 50శాతం మాత్రమే వసూలు చేస్తారు. ఈ నిర్ణయంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు జరుగుతుంది.

## ఆ రోజు త్వరలోనే వస్తుంది

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

-మొదటిపేజీ తరువాయి

ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది. ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు.

### ఏఐ, డిజైన్ రంగాల్లో భాగస్వామ్యానికి పిలుపు

ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

### పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు.

### ఏఐ స్టాళ్లను సందర్శించిన సీఎం

సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.

## గెలుపు కాదు.. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తూ ఉంటారు. ప్రజా భద్రత కోసం 24 గంటలు పోలీసులు పని చేస్తారు. పోలీసులకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాలా సంతోషం. పోలీసులకు క్రీడల నిర్వహించడం వలన, వారిలో ఐక్యత పెరుగుతుంది. అమరావతి అంటేనే ప్రజల రాజధాని. అమరావతి రాజధానిని ప్రపంచ రాజధానిగా మార్చడానికి సీఎం చంద్రబాబు ఎంతో కషి చేస్తున్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయి. క్రీడల్లో పాల్గొడం ముఖ్యం. గెలుపు ముఖ్యం కాదు అని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐజీపీ స్పోర్ట్స్ కే.వి. మోహన్ రావు, డీఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కేకేఎన్ అనుబు రాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగం మూల స్తంభం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరిమి కొట్టింది. అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. దేశంలో తొలిసారి 13 పైసలు ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నాం. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. అన్నీ వర్గాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నాం. ప్రజా సంక్షేమం కోసం ఈ బడ్జెట్ లో 13 వేల కోట్లు సబ్సిడీకి కేటాయించాము. విద్యుత్ సబ్సిడీ ద్వారా 22 లక్షల మంది రైతులు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఆక్వా రైతుల సంక్షేమం కోసం కేవలం రూ. 1.50 కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నాం. 20 లక్షల ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం. చేనేత, దోభీ, సెలూన్లకు కూటమి ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని అందిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి హ్యాండ్లూమ్ 200 యూనిట్లు, పవర్ లూమ్ కి 500 యూనిట్లు ఉచితంగా అందిస్తున్నాం. విద్యుత్ ఉత్పత్తిలో కూడా రాష్ట్రం 21,457 మెగావాట్ల ఇన్ష?స్టల్డ్ కెపాసిటీతో ముందంజలో ఉంది. ఇటీవల ఏపీజెన్కో రికార్డు స్థాయిలో 6 వేల మెగావాట్ల ఉత్పత్తితో రికార్డు సాధించింది. యూనిట్ కొనుగోలు ధరను రూ.7.71 నుంచి రూ.6.35కు తగ్గించి రూ. 340 కోట్లు ఆదా చేశాం. ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నాం అని అన్నారు.

## ఉగాది నాటికి డీఎస్సీ

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే క్షేత్ర స్థాయి నుంచి ఖాళీల వివరాలను సేకరించింది. మొత్తం 3,600 వరకు పోస్టులు ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో ఈ పోస్టులకు మార్చిలో అంటే ఉగాది పండుగ సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని ప్రభుత్వ వర్గాల సమాచారం.ప్రతీయేటా డీఎస్సీ నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు ఈ ఏడాది కూడా డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. గతేడాది ఏప్రిల్ నెలలో మొత్తం 16,347 పోస్టులకు డీఎస్సీ ప్రకటించగా.. వీటిలో 15,941 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోవడంతో నిలిచిపోయాయి.అయితే, ఈ ఏడాదికి సంబంధించిన డీఎస్సీని వచ్చే నెలలోనే ఉగాది పండుగ సందర్భంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. ఈ ఏడాది డీఎస్సీకి కూడా గత ఏడాది డీఎస్సీ మాదిరిగానే సిలబస్, మార్గదర్శకాలనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే వెబ్‌సైట్‌లో ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను అధికారులు అందుబాటులో ఉంచారు.ఈ ఏడాది నిర్వహించే డీఎస్సీలో భాగంగా పోస్టుల భర్తీ నిమిత్తం.. రాష్ట్ర సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ల నుంచి అధికారులు సమాచారం తీసుకున్నారు. వీటిల్లో 1200 ఖాళీలు ఉ ంటాయని, వీటితోపాటు మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 700 వరకు ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ కలిపి మొత్తం 3,600 వరకు పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న టీచర్లకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వీరికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని నిర్ణయించింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు!

> రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు.

ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస-్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్లు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమ-యంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9 ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. బీజేపీ ఏజెంట్‌గా ఈసీ వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓలకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాస్గి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ÷ళ్లైలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

## బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

### మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

**లండన్, ఫిబ్రవరి 20:** ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.






# ఏఐ సమ్మిట్‌లో హైడ్రామా

### చొక్కాలు విప్పి కాంగ్రెస్ కార్యకర్తల వీరంగం!

### భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నినాదాలు

### అంతర్జాతీయ వేదికపై అప్రతిష్ట.. ఇది 'నేషనల్ షేమ్' అంటూ బీజేపీ ఫైర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశ రాజధానిలోని భారత్ మండపం వేదికగా ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు, విదేశీ ప్రతినిధుల సమక్షంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. సదస్సు చివరి రోజున పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హాలులోకి దూసుకువచ్చి చొక్కాలు విప్పి నిరసన తెలపడం సంచలనంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హాల్ నంబర్ 5లోకి దాదాపు 10 మంది యువకులు గుంపుగా ప్రవేశించారు. ఒక్కసారిగా తమ చొక్కాలు విప్పేసి, గాలిలో ఊపుతూ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా "పీఎం ఈజ్‌ప్రామిస్డ్" అని రాసి ఉన్న టీ-షర్టులను ప్రదర్శిస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం (ట్రేడ్‌డీల్) వల్ల దేశానికి నష్టం జరుగుతోందని ఆరోపించారు. వీరంతా ఆన్లైన్ ద్వారా ప్రతినిధులుగా రిజిస్టర్ చేసుకుని, లోపల ధరించిన నిరసన టీ-షర్టులపై స్వెటర్లు, జాకెట్లు వేసుకుని భద్రతా సిబ్బందిని బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది.

#### ఇది దేశానికే అవమానం

ఈ ఘటనపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది కేవలం నిరసన కాదని, అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను దిగజార్చే "నేషనల్ షేమ్" అని అభివర్ణించారు. "ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంటే, కాంగ్రెస్ ఇలాంటి చిల్లర రాజకీయాలతో దేశాన్ని అప్రతిష్టపాలు చేస్తోంది" అని ధ్వజమెత్తారు. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ.. ఇది ఐఎన్సీ కాదు, ఏఎన్సీ (యాంటీ నేషనల్‌కాంగ్రెస్)అని విమర్శించారు. మరోవైపు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ తమ కార్యకర్తల చర్యను సమర్థించారు. నిరుద్యోగం, దేశ ప్రయోజనాలను పణంగా పెట్టే వాణిజ్య ఒప్పందాలపై గళం ఎత్తడం తమ హక్కు అని స్పష్టం చేశారు. అయితే, అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే భారత్ మండపంలోకి నిరసనకారులు ఎలా ప్రవేశించారనే దానిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే 10 మందిని అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# చర్యలు తీసుకోవాలి

**- ఉద్యోగుల గ్రీవెన్స్ 16 అర్జీలు - జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో 16 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి -8, విద్యుత్ శాఖ-3, వ్యవసాయ శాఖ -2, ఖజానా శాఖ, విద్యా శాఖ, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈనెల మూడో శనివారం "జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్"నినాదంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

**పాడేరు రూరల్ ఫిబ్రవరి 20, మనుసులో మాట..** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల " జీరో వేస్ట, నిర్ణయించడం జరిగిందని, అధికారులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఐటీడీఏ సమాజ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో సహాయ కలెక్టర కె సాహిత్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుద్యాన్ని మెరుగుపరిచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెల మూడవ వారాన్ని రాష్ట్రవ్యాప్తంగా "స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవంగా పాటించాలని, ఉన్నతాధికారులు, కార్యాలయ సిబ్బంది అందరు విజయవంతం చెయ్యాలని
ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమం కేవలం ఒక రోజు కార్యక్రమంలా కాకుండా, ప్రజలందరిని భాగస్వాములను చేస్తూ ఒక సామాజిక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవాన్ని 'జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్' (వతీశీ ఝుర్వ రాఞవతీ +శీజవతీఝుఅఎవ) అనే నినాదంతో నిర్వహించనున్నామని
ఎక్కడా చెత్తాచెదారం కనిపించకుండా చేయడం, వ్యర్థాల నిర్వహణలో జవాబుదారీతనాన్ని పెంచడం ఈ నినాదం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.
గ్రామపంచాయతీ,మండలాలలో ముఖ్యమైన కూడలిలు, సంతల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించి, క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించి, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహనకల్పించాలన్నారు
ప్రస్తుతం ఇంటింటి వ్యర్థాల సేకరణ తడి, పొడి మరియు హానికర వ్యర్థాలను సేకరించి మూలగానే వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, ప్లాస్టిక్ రహితం, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన, తీసుకోవలిసిన చర్యలు పై ముందుగానే అధికారులతో సమీక్షించి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాల భాగస్వామ్యం,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులను ఈ పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం.
"పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా, జీరో వేస్ట్' లక్ష్య సాధనలో ప్రజలంతా సహకరించి మన రాష్ట్రాన్ని, జిల్లాని, మండలన్ని, పంచాయితీ, గ్రామాల లోను అధికారులందరూ వారి వారి కార్యాలయ పరిధిలో సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలిని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిబేట్ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణకు ఈ-ఆటో లు



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 20 మసులో మాట..** అల్లూరి జిల్లా లోని , గ్రామ పంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణ నిమిత్తం స్వచ్ఛభారత్ -స్వచ్ఛంధ్ర లో భాగంగా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి 4 ఈ ఆటోలు, 25 ట్రై సైకిల్లు చెత్త సేకరణ ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ జిల్లాకు వచ్చాయని వాటిని శుక్రవారం ఐటిడి ప్రాంగణంలో సహాయ కలెక్టర్ కె. సాహిత్ ,పాడేరు ఇన్చార్జ్ ఆర్డిఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు గ్రామసచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి ఎస్ కుమార్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి

### మునగపాకలో జరిగిన

# భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**- పాత నేరస్తుడు అరెస్ట్ - రూ.30.39 లక్షల విలువైన 16.5తులాల బంగారం స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్**





**మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట..** మునగపాక మండలంలో జరిగిన భారీ గృహ దొంగతనం కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు అత్యంత వేగంగా, కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ శుక్రవారం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి, రికవరీ చేసిన సొత్తును వెల్లడించారు.
కేసు వివరాలు & దర్యాప్తు: ఫిబ్రవరి 15న శివరాత్రి పర్వదినం సందర్భంగా మునగపాక మండలం, గంట వానిపాలెంకు చెందిన కరణం ఉమావతి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలోని 17.5 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీసులు (సి ఆర్ నెంబర్: 55/2026) కేసు నమోదు చేశారు.
పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి, ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నాయి.
నిందితుడు & నేర చరిత్ర: అరెస్ట్ అయిన నిందితుడు కోన రాజేష్ (23), అనకాపల్లి టౌన్ నివాసి. ఇతను పాత నేరస్తుడు (రిపీట్ అపెండర్) అని విచారణలో తేలింది. ఇతనిపై గతంలోనూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు గృహ దొంగతనం కేసులు నమోదయ్యాయి:
ప్రస్తుతం నిందితుడి నుండి 16.5 తులాల (192.3 గ్రాములు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ.30,39,000/-
నేర నియంత్రణలో జిల్లా పోలీసుల ప్రగతి (2024 - 2026):
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తీసుకుంటున్న పటిష్ట చర్యల వల్ల దొంగతనాల కేసులలో రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని గణాంకాలను వివరించారు:
2024 సంవత్సరంలో 46% కేసుల్లో డిటెక్షన్, 60% శాతం ప్రాపర్టీ రికవరీ, 2025 సంవత్సరంలో 59% కేసులలో డిటెక్షన్, 63% ప్రాపర్టీ రికవరీ,
"2026 సంవత్సరంలో ఇప్పటివరకు నమోదైన రెండు ప్రధాన (గ్రేవీ కేసులలోనూ 100% డిటెక్షన్ మరియు 100% ఆస్తి రికవరీ సాధించడం జిల్లా పోలీసుల పనితీరుకు నిదర్శనం" అని ఎస్పీ కొనియాడారు.
ప్రజలకు ఎస్పీ సూచనలు:
ఎల్ హెచ్ ఎం ఎస్ వినియోగం: ఇళ్లకు తాళం వేసి వెళ్లేవారు , లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలను తప్పనిసరిగా వాడాలి.
సీసీటీవీ కెమెరాలు: ప్రతి వీధిలో మరియు ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరగాళ్లను త్వరగా గుర్తించవచ్చు.
బ్యాంక్ లాకర్లు: ఇంట్లో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉంచడం కంటే బ్యాంక్ లాకర్లను ఉపయోగించడం శ్రేయస్కరం.
అతి తక్కువ సమయంలో కేసును ఛేదించిన పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు మరియు వారి సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు మరియు సిబ్బంది, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ టి.విజయ, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# ప్రభుత్వ పథకాల లక్ష్యాలను త్వరితగతిన సాధించాలి

**- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు ప్రగతి సమీక్షా**
**- పథకాల లక్ష్యాల సాధనకు జిల్లా కలక్టర్లు కృషి చేయాలి.**
**- వీడియో కాన్ఫరెన్సులో స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి, 20:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లక్ష్యాల సాధనకు జిల్లా కలక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చెస్తున్న పథకాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా కలక్టర్లకు దిశా నిర్దేశం చేస్తు పథకాల లక్ష్యాల సాధనకు జిల్లా కలక్టర్లు కృషి చేయాలని తెలిపారు. రెవన్యూ, పి.జి.ఆర్.ఎస్. లో ప్రజల వినతులు, పంచాయితీరాజ్, వ్యవసాయం, విద్యుత్, పరిశ్రమలు, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పోలీస్ వ్యవస్థ (గంజాయి నిర్మూలన, మహిళలపై దాడు లు), సాంఘిక సంక్షేమం, బి.సి. సంక్షేమం, ఎస్.సి. కార్పోరేషనుపథకాల అమలు, మున్సిపల్ సర్వీసెస్, మున్సిపా లిటి శానిటేషను, కుటుంబ సర్వే, జిరో ప్రోవర్టీ పి4, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్, విద్యుత్ శాఖ ఎస్.ఇ.లక్షణరావు, ఎస్.సి. కార్పోరేషను ఇ.డి. వెంకటే శ్వరరావు, సోషల్ వెల్ఫేర్ డిడి అన్నపూర్ణమ్మ, బి.సి. వేల్ఫేర్ అధికారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత

**- జిలా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

**- మహిళలు,పిల్లలకు రక్షణగా నిలిచే చట్టాలు, వాటి శిక్షల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు.**
**- గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగు పట్ల ప్రతి విద్యార్థిని అవగాహన ఉండాలి.**
**- మహిళలు మరియు పిల్లల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీట్స్ తెరుస్తామని, జైలుకు పంపుతామని హెచ్చరిక**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 20:** మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఫిబ్రవరి 20న ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, భద్రత చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించుటలో భాగంగా పోలీసు స్టేషన్లను ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో పోలీసు సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, వారి చెప్పే ఫిర్యాదులపట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా, విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను శక్తి బృందాలు, ఇతర పోలీసు సిబ్బంది సందర్శించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగు, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసులు సహాయం పొందే విధానంపట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ తరుపున చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తమ పోలీసు స్టేషను పరిధి లోని ముఖ్య కూడళ్లు, ఉన్నత పాఠశాలలు, కళాశాలలను, బస్టాండులు మరియు రైల్వే స్టేషన్ లను సందర్శించి ప్రజలు, మహిళలు, విద్యార్థినులతో మమేకమై, వారికి అర్థమయ్యే రీతిలో మహిళల రక్షణకు బాసటగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. డ్రోన్ లను వినియోగించి శివారు ప్రాంతాలు, మరియు ఖాళీ ప్రదేశాలలో నిఘా ఏర్పాటుచేస్తున్నామని తెలిపిన జిల్లా ఎస్పీ. మహిళలు మరియు పిల్లల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీట్స్ తెరుస్తామని, జైలుకు పంపుతామని హెచ్చరించారు.




### ఆర్టీసీ డిపోలను పినాకిల్ ప్రైవేట్ విద్యుత్ బస్సుల పేరిట స్థలాలను ప్రవేట్ వారికి కట్టబెట్టాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ

### అనకాపల్లి ఆర్టీసీ గేటు ఎదుట

# ఎస్ డబ్ల్యూఎఫ్ నిరసన

**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** ఆర్టీసీ డిపోలు, ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి ఆర్టీసీ డిపో గేటు ఎదుట శుక్రవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ) నిరసన కార్యక్రమం చేపట్టింది. దీనికి సిఐటియు మద్దతు తెలిపింది. ఎస్ డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షులు బత్తిన అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ఎన్. వి పరమేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు వీ.వీ శ్రీనివాస్, రుత్తల శంకరరావు లు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ లలో విలువైన ఆస్తులను కాపాడుకోవాలని వారన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులను, విద్యుత్ బస్సులు గా మార్చాలని జీవో ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీలో 750 ప్రైవేటు విద్యుత్ బస్సులు ఉన్నాయన్నారు. 11 నగరాలలో 12 డిపో లలో పూణే కు చెందిన పినాకిల్ కంపెనీ ద్వారా ప్రవేశిస్తున్నాయని ఆరోపించారు. దీని ఫలితంగా నెల్లూరు-2, గుంటూరు-2, విద్యాధరపురం, మంగళగిరి డిపోల ను పూర్తిగా ఖాళీ చేసి పినాకిల్ కంపెనీకి అప్పజెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదన్నారు. వీటితో పాటు గాజువాక, కాకినాడ, కడప, అనంతపురం, కర్నూలు ఆరు డిపోల లో సగం గ్యారేజీలను ఈ కంపెనీకి ఇవ్వనున్నట్టు విమర్శించారు. ఇవేకాక ప్రైవేట్ విద్యుత్ బస్సుల కోసం సివిల్, ఎలక్ట్రికల్ పనుల కోసం విశాఖపట్నం లోని సింహపురి డిపోను, మంగళగిరి లో అమరావతి డిపోను గ్రీన్ ఫీల్డ్ డిపోలుగా ప్రభుత్వ స్థలాలలో ఆర్టీసీ నిర్మించనున్నదన్నారు. దీనివల్ల వేల కోట్ల రూపాయల విలువగల ఆర్టీసీ స్థలాలు పినాకిల్ కంపెనీ పరమవు తాయని దుయ్యబట్టారు. ఏదేమైనా ఆర్టీసీ ప్రైవేటీకరణ చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ప్రైవేట్ విద్యుత్ బస్సుల స్థానంలో వెంటనే మూడువేల డీజిల్ బస్సులు కొనాలని వారన్నారు. అలాగే 11,000 మంది రెగ్యులర్ కార్మికుల రిక్రూట్మెంట్లు చేపట్టాలని. విద్యుత్తు బస్సులు ఆర్టీసీలకే నేరుగా కేటాయించాలని, జిసిసి పద్ధతి రద్దుచేయాలని, ఆర్టీసీ బస్టాండ్లు, విలువైన స్థలాలు ప్రైవేట్ కార్పొరేటర్లకు లీజికిచ్చే విధానాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ కే. తేలయ్యబాబు, ఎస్ డబ్ల్యూఎఫ్ అనకాపల్లి డిపో నాయకులు ఎస్. రామ త్రిమూర్తులు, ఎస్.రమణ, జి.ఏ.రావు. అద్దె బస్సులు యూనియన్ నాయకులు ఎంపీ నాయుడు, పలకా సత్యనారాయణ, దుర్గారావు, ఔట్సోర్సింగ్ వి.పీ. సాగర్ పాల్గొన్నారు.

# పన్ను బకాయి దారులపై చర్యలు

**- అనకాపల్లి జివిఎంసి జోనల్ కమిషనర్ చక్రవర్తి**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** మహా విశాఖ నగరపాలక సంస్థ (జివిఎంసి) అనకాపల్లి జోన్ పరిధిలో ఇంటి పన్ను, కుళాయి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల పై చర్యలు ప్రారంభించామని జోనల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం పట్టణం లోని పలు ప్రాంతాలలో రెవెన్యూ అధికారులు రమణ, ఉగ్గిన శ్రీను తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. బకాయిదారుల నివాసాలకు వెళ్లి కొళాయి కనెక్షన్లను కట్ చేయించారు. జప్తు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించామన్నారు. ముందుగా పన్ను బకాయిదారులకు జప్తు నోటీసులను అందజేస్తున్నా మన్నారు. అ తర్వాత కుళాయి కనెక్షన్లు కట్ చేస్తున్నామన్నారు. అనకాపల్లి జోన్ పరిధిలోని ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు.

### అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కి

# రెండు బంగారు మంగళ సూత్రాలు

**విశాఖ చిన్న వాల్తేరు నివాసి పల్లా వెంకట చంద్రశేఖర్ అందజేత**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి కి శుక్రవారం విశాఖపట్నం చిన్న వాల్టేర్ నివాసి పల్లా వెంకట చంద్రశేఖర్ రెండు బంగారు (39-961 గ్రాములు) మంగళ సూత్రాలను దేవస్థాన కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళ శ్రీధర్ లకు అందజేసి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ మాజీ ఛైర్మెన్ బి.ఎస్.ఎం.కే జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రీ-సర్వే అర్జీలపై,భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు

# అలసత్వం వహిస్తే ఉపేక్షించం

- రైతులకు అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్ ల(ఎజిఎల్) విషయంలో అధికారులు జాప్యం చేస్తే సహించేదిలేదు
- కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట
- అర్హులైన పేదలందరికి పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం
- టీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం
- అనారోగ్యానికి గురైన టీడీపీ శ్రేణులు నుండి సీఎం సహాయ నిది దరఖాస్తులు స్వీకరణ
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కు ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు,కాలువలు నిర్మించాలని కోరారు. కశింకోట మండలంలోని గ్రామంలో ఇళ్లపై విద్యుత్ తీగలు ఉన్నాయని తొలగించాలని కోరగా ఆయన ఆర్ఇసిఎస్ అధికారులతో మాట్లాడారు. అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్య పై, వాటర్ ట్యాంక్ సమస్యలపై పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అనకాపల్లి మండలం లోని గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పిర్యాదు చేయగా ఆయన తహసీల్దార్ తో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలను మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారని ఈ సమస్యలన్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. అంతేకాకుండా ఎపీటిఐడిసిఓ గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కె. కె.వి.ఎ నారాయణరావు, బి.ఎస్.ఎం.కె జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పోలవరపు త్రినాధ్, సూర్య ప్రభ, అధికసంఖ్యలో ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు చేతుల మీదగా 18 లక్షల సీసీ రోడ్డు

# శంకుస్థాపన

**నాతవరం ఫిబ్రవరి20( మనసులో మాట)..** నాతవరం మండలం లింగంపేట పంచాయతీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు 18 లక్షల రూపాయలు సీసీ రోడ్ల కు ఇవ్వడం జరిగింది. సీసీరోడ్డు నిర్మాణం పనులను పంచాయతీ నాయకులు దొర నర్సీపట్నం మార్కెట్ డైరెక్టర్ కోటనందూరు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, టిడిపి శాశ్వత సభ్యులు డా. వెలగా వెంకటకృష్ణారావు . టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెలగ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కాటన్ ప్రభుత్వం ఉండవలసిందే అన్నారు రాష్ట్రంలో ఎక్కడైనా సిసి రోడ్లు పూర్తయింటే ఒక కూటమి ప్రభుత్వం వల అని చెప్పారు. అభివృద్ధి అంటే టిడిపి అంటే అభివృద్ధి అని చెప్పారు.

నర్సీపట్నంలో అంబేడ్కర్ భవనానికి స్థలం

# కేటాయించాలి

- జై భీమ్ రావు భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు



నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 20, ( మనసులో మాట) : నర్సీపట్నం పట్టణంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, దళితుల సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా అంబేడ్కర్ భవనం అత్యవసరమని తెలిపారు. పట్టణంలో వేలాది సంఖ్యలో దళితులు నివసిస్తున్నప్పటికీ, వారికి ప్రత్యేకంగా శుభకార్యాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెళ్లిళ్లు, వేడుకలు, సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లను అద్దెకు తీసుకోవాల్సి వస్తోందని, దీనివల్ల పేద దళిత కుటుంబాలు అధిక ఆర్థిక భారం ఎదుర్కొంటున్నాయని అన్నారు . నర్సీపట్నంలో ఇతర వర్గాలకు చెందిన కల్యాణ మండపాలు ఉన్నప్పటికీ, దళితుల కోసం ప్రత్యేకంగా ఒక కమ్యూనిటీ హాల్ కూడా లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దొరకలేదని చెప్పారు.స్థానిక ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయిన చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ అంశంపై తక్షణమే చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ "!

ముంచింగిపుట్టు ఫిబ్రవరి 20,( మనసులో మాట ) మండలంలోని పెదగూడ పంచాయతీ గత్తుమలడ గ్రామంలో శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట కు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.

విగ్రహ దాతలు కూడ మత్స్యరాజు, సుందరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి కార్యక్రమంలో ప్రారంభించారు. ఈనెల 26వ తేదీన రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపడుతున్నామని విగ్రహ దాతలు, గ్రామస్తులు, తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టటం ఏ జన్మలో చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లకే బాలన్న, గ్రామస్తులు,ఆనందరావు, అర్జున్, మన్మధరావు, శ్యాంసుందర్రావు, వెంకటలక్ష్మి, వైసీపీ నేత దాసు,తదితరులు, పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరూ విధిగా పాటించాలి

జివిఎంసి జోనల్ కమిషనర్ చక్రవర్తి - పిల్లావారివీధి లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** పరిసరాల పరిశుభ్రత అందరూ విధిగా పాటించాలని అనకాపల్లి జివిఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు. 84 వ వార్డు లోని పిల్లా వారివీధి లో శుక్రవారం ఫ్రైడే, డ్రేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడానికి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాకరంగా తీసుకున్న కార్యక్రమానికి వార్డులో ప్రజలకు అవగాహన కల్పించడానికి వార్డు పరిధిలో ప్రతి ఏరియాలో జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది, మలేరియా సిబ్బంది పాల్గొని పరిసరాలు పరిశ్రమంగా ఉంచుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మురికి కాలవలో ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బోండాలు వంటివి వేయకుండా ఉండాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఉత్పత్తి అవుతాయని, దోమ కాటుకి గురి కావడం, మలేరియా వంటి జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు టిడిపి అధ్యక్షులు తలారి ప్రసాదు, ఉపాధ్యక్షులు పిళ్ళా తారకేశ్వరరావు, కూటమి నాయకులు కాండ్రేగుల జగదీశ్వరరావు, ఆడారి రవి, బొడ్డేడ రామప్పరావు, లగుడు రాజేష్, బూడిద తాతాజీ, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండవ కాలువ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 20:** కోటవురట్ల మండలంలో తాండవ కాలువ అభివృద్ధి పనులకు ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ శుక్రవారం స్థానిక గొల్లపేట వద్ద శంకుస్థాపన చేశారు. 6.6కి.మీ. పొడుగున కాలువ మరమ్మతు పనులు చేపట్టనున్నారు. మండల పరిధిలో తాండవ కాలువ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.1.66 కోట్లు మంజూరు చేసిందన్నారు. తాండవ కాలువ ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ పోలీస్ అధికారుల సహకారంతో ముందు ఆక్రమణలను గుర్తిస్తామన్నారు. మండలంలో కాలువ చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాండవ రిజర్వాయర్ లో సాగునీరు పుష్కలంగా ఉందన్నారు. రిజర్వాయర్ పరిధిలో అన్నిచోట్ల మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో 17.40 కిలోమీటర్లు తాండవ కాలువ ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, స్థానిక తాండవ కాలువ చైర్మన్ పల్లెల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్ జానకి శ్రీను, డీఈ అనురాధ, ఏఈఈ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై పోలీసుల దాడి

## 14 మంది అరెస్ట్

- 3 కార్లు, 2ద్విచక్ర వాహనాలు, 14 సెల్ ఫోన్లు, రూ.5,600 నగదు స్వాధీనం



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 20 (మనసులో మాట);** మండలంలోని తైపురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై శుక్రవారం తెల్లవారు జామున పోలీసులు నిర్వహించిన దాడుల్లో 14 మందిని అరెస్ట్ చేసి, మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనములు , 14 మొబైల్ ఫోన్లు, రూ.5,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు గారి పర్యవేక్షణలో బుచ్చయ్యపేట ఎస్సై ఎ.శ్రీనివాసరావు మరియు సిబ్బంది తెల్లవారు జామున మెరుపు దాడి నిర్వహించారు. బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ తైపురం శివారున ఉన్న 'సిరివనం లే-అవుట్' నందు కొంతమంది ఆర్గనైజ్డ్ క్రైమ్లో భాగంగా పెద్ద ఎత్తున డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంతో పోలీసులు వ్యూహాత్మకంగా దాడి చేసి, ఘటనా స్థలంలో 14 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా నిందితుల నుండి బ్రెజా, మారుతి స్విఫ్ట్, స్కోడా (3 కార్లు), పల్సర్ బైక్, స్కూటీ (2 ద్విచక్ర వాహనాలు), 14 మొబైల్ ఫోన్లు, రూ.5,600 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు నేర చరిత్ర: అరెస్టయిన 14 మందిలో 11 మంది పాత నేరస్థులుగా గుర్తించబడ్డారు. వీరిపై గతంలో విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని, వీరు వృత్తిపరంగా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని, జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.



## అనకాపల్లి లో ఘనంగా గౌరీపరమేశ్వర్ల ఊంజల్ సేవ

**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం లోని శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో శుక్రవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల 213 వ ఊంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణశర్మ , పొందూరు సూర్యనారాయణ శాస్త్రి వేదవిదులైన పండితులచే ఈ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమం లో మళ్ల అప్పారావు, రఘురాజ్ అరుణ దంపతులు, శ్రీకర సతీష్, పర్ధ పవన్, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకంశెట్టి సుజాత హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దూరదర్శన్ లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్కు

# గడువు పెంపు

## ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కోసం డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరా నికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్ల) ఎంపానెల్మెంట్ కు దరఖాస్తుల స్వీకరణ గడువు 10 మార్చి, 2026 వరకూ పొడిగించింది. జర్నలిజంలో అనుభవం కలిగిన వారిని నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఎన్ యు (ప్రాంతీయ వార్త విభాగం), డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్, ఐఐఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో ఒక ప్రకటన ద్వారా స్ట్రింగర్ల నియామకానికి ఆహ్వానించిన గడువు 20 ఫిబ్రవరితో ముగుస్తోంది. అయితే ఈ ధరఖాస్తుల స్వీకరణ గడువును 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకూ పొడిగించడం జరిగింది. పాత్రికేయ రంగంలో అనుభవం, అభిరుచి ఉన్న ఇతరులు ఈ స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్ కు ధరఖాస్తు చేయవచ్చు. ప్రసార భారతి నియమ నిబంధనలు అనుసరించి ఇతర సంస్థల్లో పని చేస్తున్న వ్యక్తులూ కూడా స్ట్రింగర్లుగా ఎంపికైతే దూరదర్శన్ లో కూడా వార్తలు అందించి అధనపు ఉపాధి పొందవచ్చును. ఈ ఎంపానెల్మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ.1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

## చెట్టుపల్లిలో లేగ దూడల ప్రదర్శన



నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 20, ( మనసులో మాట) : మండలంలోని చెట్టుపల్లి పశువుల ఆసుపత్రి ఆవరణలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం కూటమి నాయకుల ఆధ్వర్యంలో పశు వైద్య బృందం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, గ్రామాలలో వ్యవసాయంతో పాటు పాడి పశువుల పోషణలోనే ఎక్కువమంది జీవనాధారం సాగిస్తూ ఉంటారని, పశువుల పోషణలో మెలకువలు వ్యాధి నిరోధక టీకాలు ఆయా వయసులను బట్టి పోషకాహారం ఏ విధంగా అందించాలి ఇత్యాది విషయాలపై పశు వైద్య నిపుణులు అందించిన సలహాలు సూచనలు పాటించాలన్నారు. పశు వైద్య ఉన్నతాధికారి మాట్లాడుతూ, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశానుసారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో లేగ దూడల ప్రదర్శన లో ఆహ్లాదకరమైన పోటీ తత్వం పెంచేటందుకు, ఆరోగ్యవంతమైన లేగ దూడలను ఎంపిక చేసి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన రూరల్ ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, మట్ట సతీష్, మోపాడ సత్యప్రసాద్, పశు వైద్య శాఖ అధికారులు సిబ్బందితో పాటుగా పాడి రైతులు పాల్గొన్నారు

## రోలుగుంట పరిధిలో నేడు విద్యుత్ కు అంతరాయం



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 20, ( మనసులో మాట) :** రోలుగుంట సబ్ స్టేషన్ లో కొత్తగా 2 వీసీబీ లు నిర్మాణం, పెయింటింగ్ పనులు జరుగు చున్న కారణంగా కొన్ని గంటలు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 3ఫేజ్ వ్యవసాయ విద్యుత్ ఉదయం 4 గంటల నుండి 9 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి 7 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు. 33 కెవి రోలుగుంట మండల పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అయ్యా! తహసీల్దార్ మీ వైఖరి మార్చుకోండి

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట):** ఫిబ్రవరి 20::విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గుర్ల మండలం దేవునికనపాక రెవిన్యూ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 40 లో ఇరవై ఎకరాలు సర్వే నెంబర్ 1 లో తొమ్మిది ఎకరాల ప్రభుత్వభూమి వుంది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉన్నపుడు 1979 లో అప్పటి ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న గిరిజనులకు ఐ పట్టా ఇచ్చా రు.వారి సాగులో ఉన్న భూమిని ఆన్లైన్ లో పెట్టాలని అక్కడ గిరిజనులు వీ=ాకి ఎన్నో వినతి పత్రాలు అందచేసిన పట్టించుకోవడం లేదు. ఇదే అదునుగా పక్క పంచాయతీ రాజకీయ నాయుకులు రెవిన్యూని మానేజ్ చేస్తూ వారి భూములపై దౌర్జన్యం గా. ప్రొక్లేనర్లతో సదును చేస్తున్నారు. ఇదే విషయాన్నీ రెవిన్యూ అధికారులుకు తెలియచేస్తే పట్టించుకోరు. పోలీసలకు అక్కడ చదును చేస్తున్న ప్రొక్లేనర్లు పట్టిస్తే వదిలేస్తున్నారు.. ఎ=ా. వీ=ా లకి చెబితే అది ప్రభుత్వభూమి అంటున్నారు.. కనీసం ప్రభుత్వం భూమిని అయినా కాపాడే పనితీరు చూపించకుండా స్థానిక ఎ=ా. వీ=ా అలసత్వం చూపిస్తున్నారు.. ఇప్పటికైనా జిల్లా రెవిన్యూ అధికారులు స్థానిక వీ=ా పై. ఎ=ా పై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకొని. స్థానిక గిరిజనులు సాగులో ఉండి అప్పటి ప్రభుత్వం వారు ఇచ్చిన ఐ పట్టాలను ఆన్లైన్ చేసి స్థానిక గిరిజనులకు అప్పగించగలరని మనవి తుమ్మి అప్పలరాజు దొర గిరిజన నాయుకులు.

## అందరికి అందుబాటులో వైద్య సేవలు




**గాజువాక (మనసులో మాట) ఫిబ్రవరి 20..** సువిధ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజేపి నేత కేఎన్ఆర్ గాజువాక డ్రైవర్స్ కోలనీ రోడ్డులో నూతన సువిద హాస్పిటల్ ×జఖ వార్డుని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వై.స్రవంతి మహిళా డాక్టర్ సొంతంగా హాస్పిటల్ పెట్టి మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, దినదినాభివృద్ధి చెందుతూ, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్ రాజ్ కుమార్,కూటమి నాయకులు శంకరరావు తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహ బిల్లులు చెల్లించాలని వినతి




**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, (మనసులో మాట):** పిఎం జన్మన్ 2.0 సర్వే చేసిన గృహ లబ్దిదారులకు బకాయిలు చెల్లించాలని పాడేరు స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో పి వి టి జి గిరిజనులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని సాగర పంచాయతీ బలియగుడ పివిటిజి గ్రామంలో 2.0 సర్వేలో 9మంది పిఎం జన్మన్ గృహ లబ్దిదారులకు బేస్ మెంట్ తో పాటు వివిధ దశల్లో గృహ లు నిర్మించుకుని ఉన్నారన్నారు.బిల్లులు సకాలంలో అందకపోవడంతో నిర్మాణ దశలో ఆగిపోయ్యాయనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు బి శ్రీను,రాధ, జినో, గిరిజన సంఘం నాయకులు పి డొంబు, కె విదాసు,పి,మోహన్ దాస్, కె సద్దు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు

# లాల్ సింగ్ ఆర్య పర్యటనని విజయవంతం చేయాలి

**జిల్లా నుంచి భారీగా తరలి వెళ్లాలి - బిజెపి పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి**



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):** ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు లాల్ సింగ్ ఆర్య పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నేతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం చదువులవారి వీధిలో ఉన్న జిల్లా బిజెపి కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోటివాడ సా్మ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్వారపరెడ్డి పరమేశ్వర రావు హాజరై మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య రాష్ట్ర పర్యటన ఉందన్నారు. ఆయన పర్యటనలో భాగంగా విజయవాడలో జరగబోవు మనసులో మాట, సోషల్ మీడియా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. జిల్లా లోని ఎస్సీ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, మన్ కీ బాత్ కన్వీనర్ లు హాజరై ఈ యొక్క కార్యక్రమంని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ దేశ అభివృద్ధి, ఇతరత్రా విషయాలను ప్రజలతో మనసులో మాట రేడియో, టీవీ, సోషల్ మీడియా వేదిక ద్వారా తన భావాలను ప్రజలతో నేరుగా పంచుకుంటారన్నారు. అన్ని మండలాల శ్రేణులను సమయత్వం చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ కర్రి రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కారు ప్రసన్న కుమార్, అంబేద్కర్, ఆకాష్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పై సానుకూల స్పందన

**- అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ కు వినతులు వెల్లువ**



**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనసు లో మాట):** అనకాపల్లి రింగ్ రోడ్డు లోని జనసేనపార్టీ కార్యాలయం లో శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు వివిధ సమస్యలు పై అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ కు వినతి పత్రాలను అందజేశారు. సమస్యలు పై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు, కార్యకర్తలకు రాంకీ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

**జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి,అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనలతో అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేపట్టాలని అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ పిలుపునిచ్చారు. శుక్రవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో రాంకీ అధ్యక్షతన అనకాపల్లి నియోజకవర్గ ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. త్వరలో జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని రాంకీ అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా అసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ళ రామచంద్రరరావు, జనసేన పార్టీ ప్రతినిధులు దొడ్డి నాగేశ్వరావు, దూలం గోపి, తాడి రామకృష్ణ, సకల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లి స్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ

**- భూమి పూజ నిర్వహించిన జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్**



**మునగపాక , ఫిబ్రవరి 20, మనసులో మాట..** ఎలమంచిలి నియోజవర్గం మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల తో ఐదు కులస్తుల సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు ప్రారంభించడం జరిగినది. 10 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాజేష్ అన్నారు., ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్ మాట్లాడుతూ ఇది మరవలేని రోజని మన శాసనసభ్యులు సుందర విజయకుమార్ ఆశీస్సులతో ఈ రోడ్డు ప్రారంభించడం జరిగినదని, ఈ రోడ్డు పూర్తవడం పట్ల ఐదు కులాలకి ఎంతో మేలు జరుగు తుందని మల్ల రాజేష్ ఈ రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు రాజేష్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేగుల నూక అప్పారావు , మాజీ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల సత్యనారాయణ , షేక్ సైదులు , మద్దాల నర్సింగ్ రావు , తురాయి మోహన్ , మల్ల ప్రసాద్, మల్ల తులసి, షేక్ కాశి, తదితరులు పాల్గొన్నారు.ఈ రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల మన శాసనసభ్యులకు గ్రామ ప్రజలు ఐదు కులస్తుల గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సైకిల్ ర్యాలీ




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) :** ఫిబ్రవరి20:: పోలియో రహిత సమాజమే లక్షంగా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని
రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. పోలియో నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ ఇచ్చాపురం నుంచి విజయవాడ వరకు నిర్వహిస్తున్న ర్యాలీ శుక్రవారం విజయనగరం పట్టణానికి చేరుకుంది. స్థానిక కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఈ సైకిల్ ర్యాలీకి ఇక్కడి రోటరీ క్లబ్ ప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పోలియోను తరిమి వేసే లక్ష్యం తో రోటరీ దశాబ్దాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ ర్యాలీ కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ నుంచి, బాలాజీ మార్కెట్, రైల్వే స్టేషన్ రోడ్, మయూర జంక్షన్ మీదుగా ఎస్వీ ఎన్ హోటల్ కు చేరుకుంది.
ఈ కార్యక్రమం లో రోటరీ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఆర్.కె.జైన్, డాక్టర్ ఎం.వెంకటేశ్వర రావు, ఎం. రామారావు, రీజినల్ పోలియో చైర్ టి.ఎల్.ఎన్.మూర్తి, రోటరీ క్లబ్స్ అధ్యక్షులు రవి, విజయ్ అగర్వాల్, విజయ్ పెంటపాటి, కార్యదర్శులు డాక్టర్ రాధికా రాణి , ఉదయ్, రోటరీ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులో మాట) ఫిబ్రవరి 20:**
పల్లవించిన పదనిసలు.. పరవళ్లు తొక్కిన పదనర్తనలు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక వైభవం కన్నుల పండుగగా, వీనుల విందుగా సాగింది..పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. ప్రముఖ వీణ, గాత్ర విద్వాంసురాలు శైలజా కుమారి నేతృత్వంలో మహత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గాయత్రి నృత్య దర్శకత్వంలో వరలక్ష్మీ త్యాగరాజ సంగీత కళాశాల విద్యార్థులు తమ నాట్యంతో,హర్షిత నృత్య దర్శకత్వంలో గీతాంజలి పాఠశాల విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆద్యంతం అలరించారు. నంది అవార్డు పురస్కార గ్రహీత దాసరి తిరుపతినాయుడు, కాగుపాటి నారాయణమూర్తి, ఎం వి సుధాకర్ పట్నాయక్‌లు హృద్యమైన పద్యాలను ఆలపించారు. కార్యక్రమంలో ముందుగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు, ముళ్ళపూడి సుభద్ర దేవి, నాలుగెస్సులరాజు, పిన్నింటి సూర్యనారాయణ, కళావతి దంపతులతో కలసి జ్యోతి ప్రజ్వలనం చేసారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలో నృత్య ప్రదర్శనలు గావిస్తూ విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్న అన్నా నేహా అన్నాథామస్‌కు ప్రముఖ సంగీత విద్వాంసురాలు లక్ష్మీరామదాసుతో కలసి ఘంటసాల సంగీత సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ నటరాజ పురస్కారాన్ని ప్రదానం చేసారు. అన్నా నేహా థామస్ నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులందరూ పరవశులయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ అధిపతి డాక్టర్ వరూధిని సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి,డిమ్స్ కంప్యూటర్స్ రాజు, డి వి సత్యనారాయణ, పలుకూరి ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు



## అంకంపాలెంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఎంపీడీఓ తనిఖీ

**కొయ్యూరు ఫిబ్రవరి 20 (మనసులో మాట):** మండలంలోని బకులూరు పంచాయితీ పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులను ఎంపీడీఓ జిడివి ప్రసాద్ పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ప్రత్యక్షంగా సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యత, కార్మికుల హాజరు, మస్టర్ రోల్స్ నమోదు తదితర అంశాలను పరిశీలించారు. పనులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సమయపాలనతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ శ్రీను, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

అరబుపాలెం గ్రామంలో పదిలక్షల 40 వేలు తో

# సిసి రోడ్ ఏర్పాటు

**భూమి పూజ నిర్వహిస్తున్న కూటమి నేతలు టెక్కలి పరశురాం, పెంటకోట విజయ్**



**మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట..** మండలంలోని అరబు పాలెం గ్రామంలో 1040000 ఎన్నారైజిఎస్ గ్రాంట్ సీసీ రోడ్ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జనసేన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పెంటకోట చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎల్లపు సంతోష్ కుమార్, దొడ్డి బుజ్జి, కొయిరాడాగంగాధర్, సర్పంచు బొడ్డేడ శ్రీనివాసరావు, బొడ్డేడ బుజ్జి, ఆడారి శ్రీను క్లస్టర్ ఇంచార్జ్ కాంగ్రేగుల శంకర్ , ఉలింగుల గోవిందా, నాగేష్, గంగాధర్ సూరిశెట్టి అప్పలనాయుడు, ఎలక రవి తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో మూడు లక్షల రూపాయలతో రోడ్డు, కాలువ ఏర్పాటుకు భూమి పూజ

**- భూమి పూజ నిర్వహిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు**



**మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ నిధులు పంచాయతీ నిధులతో కలిపి మూడు లక్షల రూపాయలు సిసి రోడ్డు మరియుకాలువ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, జడ్పిటిసి పెంటకోట సోమిశెట్టి నారాయణ, ఎంపీటీసీ బి గణేష్ వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మండల వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, జనసేన పార్టీ నేతలు బొడ్డేడ అప్పలనాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కోనపల్లిరామ్మోహ(న్రావు, పిల్లి అప్పారావు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరు కూడా పాల్గొనడం జరిగింది.

కూటమి ప్రభుత్వ పాలనలో

# గ్రామీణ రహదారులకు మహర్దశ

**మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం**



**మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పంచాయతీల్లోనూ గ్రామీణ రహదారులు కలకలలాడుతున్నాయని మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం అన్నారు. మునగపాక ఇందిరమ్మ కాలనీలో ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్డు ఏర్పాటుకు 25 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకు జనసేన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల టిడిపి అధ్యక్షుడుపెంటకోట విజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు, కాంద్రేగుల సంధ్య, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి గణేష్, కారుకొండ కాశి, ఎలక రవి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## విశాఖ డైయిరీ యాజమాన్యం ఒకేసారి లీటర్ ఐదు రూపాయలు పెంచి

# రైతులకు న్యాయం

### విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకు అభినందనలు తెలిపిన ఎల్లపు రాజేష్

మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట

పాడి రైతుల కష్టాన్ని గుర్తించి విశాఖ డైరీ చైర్మన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ కు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు ఎల్లపు రాజేష్ తో పాటు అనకాపల్లి బిజెపి కమిటీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా విశాఖ డైరీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసీరాలతో పాటు తన కుమారుడు ఆడారి ఆనంద కుమార్ కూడా ఎనలేని కృషి చేస్తున్నారని ఎల్లపు రాజేష్ అభినందించారు. బిజెపి నేత ఆడారి ఆనంద్ కుమార్ కు అనకాపల్లి జిల్లా బిజెపి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశామని రాజేష్ అన్నారు

## చినగోగాడలో యూపిల్ స్ మెక్కలు ధగ్ధం



**చీడికాడ, ఫిబ్రవరి 20, (మనసులో మాట)..** మండలంలో చినగోగాడ గ్రామంలో రెండు ఏకరాల్లో యూపిలుస్ మెక్కలు అగ్నికి దగ్ధం కాగా సుమారు 50వేలు రుపాయాలు నష్ఠం వాటిల్గింది వివరాలుల్లోకి వెళ్లితే చినగోగాడ గ్రామానికి చెందిన రెడ్డి బలరాం కనకంకు చెందిన రెండు ఏకరాల యూపిలుస్ మెక్కలు అగ్నికి దగ్ధం అయ్యాయి సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దలము సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు

## ప్రహరీ గోడ నిర్మాణం కు శంఖుస్థాపన



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి20,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కు ఆగ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ శుక్రవారం శంఖుస్థాపన చేసారు. మండలపరిషత్ నిధులు నుండిరూ. 5 లక్షలు మంజూరుకావటంతో రక్షణగోడ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.స్మశానవాటిక స్థలం అక్రమణలను నిరోదించేందుకు ప్రహరీ గోడ ఉపకరిస్తుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానాపతిబాబూరావు, కట్టా అప్పలకొండ,గుర్రం నానాజీ,ప్రగడగోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ థియేటర్ జంక్షన్,ఆర్టీసీ కాంప్లెక్స్ లో హై డెఫిషియన్సీ కెమెరాలు ఏర్పాటు



**పాయకరావుపేట ఫిబ్రవరి 20 మనసులో మాట.** పాయకరావుపేట గౌతమ్ థియేటర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ లో నాలుగు హై డెఫిషియన్సీ కెమెరాలను శుక్రవారం పోలీసులు ఏర్పాటు చేశారు.గౌతమ్ థియేటర్ జంక్షన్ లో ఇటీవల కాలంలో రద్దీ బాగా పెరిగిన నేపథ్యంలో అలాగే తునికి,హైవేకి, పాయకరావుపేట టౌన్ కు ఈ జంక్షన్ ప్రధానంగా మారడంతో పోలీసులు ఈ జంక్షన్ ను హాట్స్పాట్ గా గుర్తించి కెమెరాలు ఏర్పాటు చేశారు.

# సమానత్వం – సమగ్రాభివృద్ధికి పునాది




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 20:** ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. మన దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కల్పించాలని లక్ష్యంతో రూపొందించబడింది. అందువల్ల ప్రతి పౌరుడు సామాజిక న్యాయం సాధనలో తన వంతు పాత్ర పోషించాలి. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చేస్తున్న విశేష కృషి గూర్చి తెలియజేశారు. న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప బీద అన్న తేడా లేదు అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ముఖ్యంగా ఏ పౌరుడు ఆర్థిక కారణాల మూలంగా గాని మరి ఏ ఇతర అసమానతుల మూలంగా గాని న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకుండా ఉండడం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది. న్యాయ సలహాలు పొందడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 వినియోగించుకోవచ్చు నని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు సిబ్బంది జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్యానల్ న్యాయవాది డాక్టర్ పైల రమేష్ కుమార్ పాల్గొని సమానత్వం న్యాయం పై ప్రతిజ్ఞ చేశారు అదేవిధంగా సామాజిక న్యాయంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ సర్టిఫికెట్స్ మరియు బహుమతి ప్రధానం చేశారు.

# నర్సీపట్నంలో ప్రమోద్ నాయుడు సూర్య ఘర్ యోజన సోలార్ ఆఫీస్ ప్రారంభం..



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, ఫిబ్రవరి 20 (మనసులో మాట)..** నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శారద నగర్ లో ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన ఆఫీసును అనకాపల్లి జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ ప్రసాద్ ప్రారంభించారు... ఈ సందర్భంగా మొదట జ్యోతి ప్రజ్వలన చేసి ఆఫీసును ప్రారంభించారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్ వారు నర్సీపట్నంలో ప్రధానమంత్రి సూర్యకర్ యోజన స్కీం ద్వారా ప్రజలకు మరింత చేరువుగా అయ్యేందుకు నర్సీపట్నంలో కార్యాలయమును ప్రారంభించడం జరిగిందని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సూర్యకర్ యోజన ద్వారా 78 వేల వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని సోలార్ ప్యానల్స్ కూడా 30 సంవత్సరాలు వారంటీతో ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రమోద నాయుడు మాట్లాడుతూ నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో నమ్మకమైన సంస్థగా మీ అందరి సహకారంతో ఎదుగుతున్న సంస్థని ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వారు ఇచ్చే సబ్సిడీ మరియు తక్కువ ఈఎంఐ తో రూఫ్ టాప్ సోలార్ వేయించుకోవాలని ఈ పథకం ద్వారా గృహవినియోగదారులకు ఉచిత విద్యుత్తు పొందే ఆస్కారము ఏర్పడుతుందని అన్నారు. బ్యాంకు రుణాలు కూడా త్వరగా ఇప్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఒక కిలో వాట్ కు 30 వేల రూపాయలు ప్రభుత్వ రాయితీ, రెండు కిలో వాట్స్ కు 60,000 ప్రభుత్వ రాయితీ, మూడు కిలో వాట్స్ కు 78,000 ప్రభుత్వ రాయితీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ త్రినాథరావు, రూరల్ డిప్యూటీ ఇంజనీర్ సునీల్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు మరియు సంస్థ జనరల్ మేనేజర్ మౌర్య, ఆఫీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

### ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి నెలలో మూడవ శుక్రవారం నిర్వహించే

# ఉద్యోగుల గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

### -పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎంవీఎస్ లోకేశ్వరరావు



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 20 మసులో మాట..** ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ ను జిల్లాలో ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారితో కలిసి ఉద్యోగుల గ్రీవెన్స్ ను నిర్వహించారు. వివిధ సమస్యలతో వచ్చిన రెవెన్యూ, సచివాలయ, ఇతర శాఖల ఉద్యోగుల నుంచి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించే విధముగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి రెవెన్యూ విఆర్ఓల ప్రమోషన్ల పై సమస్యను అధికారుల ముందు ఉంచారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి కె. ప్రసాద రావు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలకు. అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ వైకాపా పార్టీ



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 20..** గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నాయకుల్లో మార్పు లేదని అసత్యాలు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మిగిలిపోయారని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు.ఈరోజు పార్టీ కార్యాలయంలో 86వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ప్రజారంచకమైన పరిపాలన అందిస్తూ ఉంటే చూసి ఓర్వలేక. జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఆవాకులు చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. కల్తీ నీతో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామినీ మోసగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో 86వ అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ. ప్రధాన కార్యదర్శి జగదీష్. గాజువాక నియోజవర్గ తెలుగు యూత్ అధ్యక్షులు మానాపురం గణపతి ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్. 86వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ రేగుంట శ్రీనివాసరావు అధిక సంఖ్యలో వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాడేరుఅరకు జాతీయ రహదారిపై ప్రత్యేక తనిఖీలు

### వాహనాదారులకు అవగాహన - కల్పస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి రమేష్



**హుకుంపేటఫిబ్రవరి 20 మనుసులో మాట..** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీటీవో ఆదేశాల మేరకు పాడేరుఅరకు జాతీయ రహదారి ఎన్హెచ్ 516ఇ పై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్న అతివేగం, పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, హెల్మెట్ వినియోగం లేకపోవడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న జీపులు, ఆటోలు గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై చలానాలు విధించారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ సూచించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి రమేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో కార్యాలయ సిబ్బంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని స్పష్టం చేశారు...

# పూజిత పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడీలో పిల్లలకు కంచాల పంపిణీ



**పాయకరావుపేట ఫిబ్రవరి 20 మనసులో మాట.** పాయకరావుపేట పల్లి వీధి అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ చదువుతున్న పూజిత పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించారు.పూజిత తల్లిదండ్రులు రవి,వరలక్ష్మి తమ కుమార్తె చదువుతున్న అంగన్వాడి కేంద్రంలో సెక్టర్ సూపర్వైజర్ కే.లలిత,అంగన్వాడి కార్యకర్త కే.ఎన్.ఎస్. కుమారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా పూజిత పుట్టినరోజు గుర్తుగా తోటి చిన్నారులకు తినేందుకు కంచాలను సూపర్వైజర్ లలిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. సూపర్వైజర్ లలిత మాట్లాడుతూ ఈ రోజుల్లో పుట్టినరోజుల కోసం వేలాది రూపాయలు అనవసరమైన ఖర్చు చేస్తున్న తరుణంలో, అంగన్వాడి కేంద్రానికి ఉపయోగపడే విధంగా కంచాలు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారుల్లో సేవాభావం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీనూకాంబికా విగ్రహా ప్రతిష్ఠ

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 20,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం కాపులవాతడ గ్రామంలో శ్రీనూకాంబికా అమ్మవారిఆలయంలో శుక్రవారం విగ్రహాప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నూతనంగా ప్రతిష్ట చేసిన అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు.నూతన ఆలయంలో అమ్మవారిని పలువురునాయుకులుదర్శించుకొని పూజలునిర్వహించారు. టిడిపిమండలశాఖ అధ్యక్షుడు అబద్ధం, పిఎసి ఎస్ చైర్మన్ రామకృష్ణ, టిడిపినేత వెంకట్రాజు తోపాటుగ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నయనానందం విశాలాక్షి విశ్వేశ్వరుల కళ్యాణం

### కళ్యాణం నిర్వహిస్తున్న పూజారి పరిటి సోమశేఖర శర్మ కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



**మునగపాక, ఫిబ్రవరి 20, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక మెయిన్ రోడ్ లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశాలాక్షి విశ్వేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి పర్యటి సోమశేఖర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణ మహోత్సవాన్ని 11, 18 నిమిషాలకు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో జంటలు పూజా కార్యక్రమంలో కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాలాక్షి విశ్వేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కనులారా కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ సూరిశెట్టి రాము, కోశాధికారి వేగి సాయిబు నాయుడు, నిర్వాహకులు పెంటకోట సూర్యనారాయణ, పెంటకోట జగన్నాథం నాయుడు, పి అచ్చం నాయుడు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తిమ్మాపురం లో అగ్నిప్రమాదం భారీగా ఆస్తినష్ఠం



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 20, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డుతిమ్మాపురంలోఒక ఇంట్లో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇంట్లో ఎవ్వరూ లేనిసమయంలో ఒకఫ్లోర్ లో మంటలు వ్యాపించటాన్ని స్థానికులు గమనించారు. మంటలునుఆదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అదుపులోకిరాక పోవటంతో నక్కపల్లి అగ్నిమాపకసిబ్బందికి సమాచారం ఇవ్వటంతో సిబ్బంది అగ్ని మాపక వాహనంతో వచ్చి మంటలనుఆదుపుచేసే చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదంలో ఒక ఫ్లోరుమొత్తం అగ్నికి అహుతికావటంతో భారీ నష్ఠం జరిగినట్లు అంచానా వేస్తున్నారు. ప్రమాదానికికారణం విద్యుత్ షాక్ షర్ట్యూట్ గా భావిస్తున్నారు. స్థానిక ఎస్ ఐ విభీషణరావుసంఘటన స్థలాన్ని పరిశీలించి, సహాయకచర్యల్లో పాల్గొన్నారు.

# ఘనంగా వరహాపురం హై స్కూలు వార్షికోత్సవం




**చీడికాడ, ఫిబ్రవరి 20, (మనసులో మాట)..** మండలంలో వరహాపురం హైస్కూల్లో వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మిస్క అప్పారావు డ్రిల్ మాస్టర్ సింహాచలం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 21 ఫిబ్రవరి 2026



### యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతానికి

# ప్రజల సహకారం అవసరం

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్ శాఖ ఆధ్వర్యంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు విధాన రూపకల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, లబ్ధిదారులకు సేవలు ముందస్తుగా అందించేందుకు అవసరమైన సమగ్ర డేటాను సేకరించడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే ఆర్టీజీఎస్ డేటాను పూర్తి స్థాయిలో సక్రమంగా నమోదు చేసి దాని నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమన్నారు. ఈ సర్వే నిర్వహణ బాధ్యతను స్వర్ణగ్రామ, స్వర్ణవార్డ్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. సర్వే నిమిత్తం సిబ్బంది గృహాలకు వచ్చినప్పుడు ప్రజలు తప్పని సరిగా సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, ఆదాయ ధృవీకరణ, ఉద్యోగ వివరాలు (ఉంటే), విద్య, ఆస్తులు, వాహనాల వివరాలు అందజేయాలని సూచించారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు రద్దు కావచ్చని హెచ్చరించారు.

జిల్లాలో ప్రతి రోజూ 30 వేల కుటుంబాల సర్వే లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో సుమారు 12 శాతం మాత్రమే పూర్తవుతున్నందున ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులు, అనుబంధ యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న వారు అధికంగా ఉన్నందున అవసరమైన పత్రాలు అందించి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 1 గంట నాటికి జిల్లాలో మొత్తం 7,29,662 కుటుంబాల్లో 5,30,962 కుటుంబాల సర్వే పూర్తై 72.77 శాతం పురోగతి నమోదైందన్నారు. మండలాల వారీగా గోకవరం (90.83 శాతం), పెరవలి (86.45 శాతం), నిడదవోలు (అ) (86.46 శాతం), కోరుకొండ (86.30 శాతం) వంటి మండలాలు అత్యధిక శాతం సాధించాయి. ఈ నెలాఖరు నాటికి 100 శాతం సర్వే పూర్తి లక్ష్యం దిశగా ప్రతి రోజు 30 వేల కుటుంబాలు లక్ష్యం నిర్ణయించడం జరిగిందన్నారు. ఆ మేరకు క్షేత్ర స్థాయిలో పర్యటించే సిబ్బందికి అధికారులు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**తక్కువ పురోగతి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి..: కలెక్టర్ ఆదేశాలు**

రాజమహేంద్రవరం రూరల్ (49.32 శాతం), నల్లజర్ల (57.15 శాతం), దేవరపల్లి (61.50 శాతం), రాజనగరం (64.88 శాతం) మండలాల్లో పురోగతి తక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సంబంధిత మండలాల అధికారులు, స్వర్ణగ్రామ, స్వర్ణవార్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పెండింగ్ కుటుంబాల సర్వే వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు అందుబాటులో ఉండి అవసరమైన సమాచారం, పత్రాలు సమర్పించడం ద్వారా ఈ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి కుటుంబం సమగ్రంగా నమోదై సంక్షేమ పథకాల లబ్ధి అందుకునేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు.

## తెలుగు మహా సభలకు రావాలని చంద్రబాబు ను ఆహ్వానించిన కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు



**అమలాపురం(మనసులోమాట ) ఫిబ్రవరి 28..** అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో మార్చి 1న జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు కోరారు.ఈ మేరకు శుక్రవారం విజయవాడ అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చైతన్య రాజు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో భారీగా 3వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్లు చైతన్ రాజు ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, బండారు సత్యానందరావు లు ఉన్నారు. అమలాపురం వేదికగా జరగనున్న ఈ మహాసభల ఏర్పాట్లు, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. రెండు రోజుల పాటు వైభవంగా జరగనున్న ఈ సభలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రముఖులు, భాషాభిమానులు హాజరుకానున్నారన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దుతున్నట్లు చైతన్య రాజు తెలిపారు.



## జగన్మోహన్ రెడ్డిని కలిసిన పాటి శివకుమార్

**రాజోలు ఫిబ్రవరి 20 మనసులోమాట :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ తాడేపల్లిలోని జగన్ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన శివకుమార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాలలో జగన్ కు నమ్మకస్తుడిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాజోలు కొత్తపేట నియోజకవర్గాలతో పాటు జిల్లా పార్టీ వ్యవహారాలపై జగన్ తో చర్చించినట్టు శివకుమార్ తెలిపారు.



## రావులపాలెం నుంచి గుణదల మేరీ మాత కొండ కు పాదయాత్ర

### వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలి, చిర్ల జగ్గిరెడ్డి ఎమ్మెల్యే కావాలన్న లక్ష్యంతో పాదయాత్ర

**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 20..** రాష్ట్ర వైసిపి ఇంటెలెక్చువల్ విభాగం కార్యదర్శి కొడమంచిలి హరీష్ ఆధ్వర్యంలో వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, 2029 ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం చిర్ల జగ్గిరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో అంబేద్కర్ కొనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, వైఎస్ జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పును గుర్తు చేస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో 2029లో మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని, మరింత బలం చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు వైసిపి ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనాభా లెక్కల సేకరణలో

# సెన్సస్ అధికారుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**






**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివరాలు తెలియజేస్తూ, 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణకు సంబంధించి సన్నద్ధత, శిక్షణా కార్యక్రమాలు, మాస్టర్ ట్రైనర్స్, ఫీల్డ్ ట్రైనర్ల ఎంపిక తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ (రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా) కార్యాలయానికి చెందిన డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ సెన్సస్ ఆఫ్ ఇండియా - 2027 దేశంలో 16వది, స్వాతంత్ర్యం తరువాత 8వ జనాభా గణన అన్నారు. జనాభా లెక్కల సేకరణ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పీఈ) గా ఉంటుందని వివరించారు. ఈ సారి మొట్ట మొదటిసారిగా పూర్తి స్థాయి డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ చేపట్టడం ప్రత్యేకత అని తెలిపారు. వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకునే అవకాశం కూడా కల్పించబడుతుందని వెల్లడించారు. జనాభా గణన ద్వారా సేకరించే డేటా ప్రణాళిక, విధాన రూపకల్పన, వనరుల కేటాయింపు మరియు సమాజ అవసరాల అంచనాకు అత్యంత కీలకమని చెప్పడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ, ఖచ్చితమైన డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జనాభా లెక్కల సేకరణ విజయవంతం కావడం క్షేత్ర స్థాయిలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల ఆధ్వర్యంలో అధికారుల, సిబ్బంది అంకితభావం, సమన్వయంపై ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర నోడల్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్-ఎస్ రావత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జే నివాస్ మాట్లాడుతూ దేశంలో తొలి సారిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్న ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తోట రామకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణని బొమ్మూరు పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో తోట రామకృష్ణ సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



### తుని ఏరియా ఆసుపత్రిని

## 200 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చెయ్యాలి

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే దివ్య**

**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 20..** ఎమ్మెల్యే యనమల దివ్య ప్రాతినిధ్యం వహిస్తున్న తుని నియోజకవర్గాన్ని వైద్య పరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేస్తున్న ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదిశగా ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారు.తుని ఏరియా ఆసుపత్రిని పేదోళ్ళకు అపర సంజీవనిగా నిలవాలన్న దృఢసంకల్పం మెండుగా ఉన్న ఆమె ఎప్పటికప్పుడు రివ్యూలు చేస్తూ సమస్యలను తెలుసుకునివాటి పరిష్కరించే బాధ్యతలను భుజానేసుకుంటున్నారూ ఇవాళ ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారు.విశాఖ రాజమండ్రి నేషనల్ హై ఉన్నందున తుని ఏరియా ఆసుపత్రిని 200పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.రోజుకు ఓపీఐ 500 నుంచి 600లు,ఐఓపీ 150 నుంచి 200వరకూ ఉంటున్న ఏరియా ఆసుపత్రి 150 పడకల స్థాయి ఉన్నప్పటికీ వందపడకల స్థాయిలోనే సిబ్బంది ఉన్నారని ఆమె ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.దీని వల్ల రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి 200 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేసి అందుకు అనుగుణంగా సిబ్బంది నియామకంతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని యనమల దివ్య కోరారు. అలాగే మరో ప్రధాన అంశమైన థైరాయిడ్ సెంటర్ గురించి ప్రస్తావిస్తూ తన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ మహిళా దినోత్సవం రోజున శుభవార్త తెలపాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వైద్యులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

**- ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** వైద్యులు సేవా దృక్పథం కలిగి ఉండాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం కాకినాడ శ్రీనగర్ లో తంగెళ్ల హార్ట్ కేర్ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ తంగెళ్ల వెంకటేశ్వరరావు ఎంతో మంది పేదలకు వైద్య సహాయం అందించారని చెప్పారు. డి సి సి బి చైర్మన్ తుమ్మల బాబు డాక్టర్ కన్సల్టేషన్ రూమ్ ను ప్రారంభించి మాట్లాడారు. మహా నగరాలు లో మాత్రమే ఉండే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చిన డాక్టర్ టి వి రావు అభినందనీయులని చెప్పారు. రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలు కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్ లు నిర్వహిస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్వి ఎస్ రావు, జన సేన నాయకులు నున్న దొరబాబు, సంగిశెట్టి అశోక్, తలటం సత్య , అట్ల సత్యనారాయణ తో పాటు పలువురు వైద్యులు, జనసేన నాయకులు పాల్గొన్నారు

## సబ్ జైలును సందర్శించిన జిల్లా జడ్జ్





**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 21;** పెద్దాపురంలో సబ్ జైలును ఏడవ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి శుక్రవారం సందర్శించారు. ప్రజెంట్ మాన్యువల్ నిబంధనల ప్రకారం జైలును సందర్శించి ముద్దాయిల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలకు అందిస్తున్న భోజనం మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలపై న్యాయమూర్తి చంద్రమౌళీశ్వరి నేరుగా ఖైదీలతో మాట్లాడారు. ఖైదీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని, మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించాలని చంద్రమౌళీశ్వరి ఆదేశించారు. సబ్ జైల్ పరిస్థితిలను, ఖైదీలకు అందిస్తున్న ఆహార వివరాలను సూపెర్డెంట్ రమణ బాబు వివరించారు. జైలు ప్రాంతాన్ని న్యాయమూర్తి చంద్రమౌళీశ్వరి స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి డిఎస్పి శ్రీహరి రాజు సోషల్ వెల్ఫేర్ అధికారి వాణి డిప్యూటీ డిఇఓ ప్రభాకర్ శర్మ పిడబ్ల్యుడి ఈ శేషగిరిరావు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి వ్యవసాయ అధికారి సంజయ్ అడ్వకేట్ రాంబాబు పారా లీగల్ వాలంటీర్ కుమారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి లోకేష్ తో ఎమ్మెల్యే వాసు డిన్నర్







**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** మంత్రి లోకేష్ శుక్రవారం ఏర్పాటు చేసిన 'డిన్నర్ ఆత్మీయ సమావేశానికి' రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హాజరయ్యారు. కేవలం రాజకీయాలే కాకుండా, చాలా సరదాగా గడిచిన ఈ సమయం మర్చిపోలేనిదని... ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు తన మనసులో మాట చెప్పారు. అన్న లోకేష్ ఎంతో ఆప్యాయంగా కుటుంబ సభ్యులందరినీ పలకరించి, తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆయన గొప్ప మనసుకి నిదర్శనమన్నారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా, కార్యకర్తలను, నాయకులను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునే మంత్రి లోకేష్ కి... ఎమ్మెల్యే వాసు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మీయత మనందరినీ మరింత ఉత్సాహంగా పని చేసేలా ప్రేరేపిస్తుందని ఎమ్మెల్యే వాసు అన్నారు.



## వైఎస్సార్ సీపీ రాష్ట్ర నేత నగేష్ కు అస్వస్థత

**-పరామర్శించిన మాజీ మంత్రి చెల్లుబోయిన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నక్కా శ్రీనగేష్ ఇటీవల గుండె నొప్పితో స్థానిక బొల్లినేని హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారు. విషయం తెలిసి శుక్రవారం హాస్పిటల్ కు వెళ్ళి నగేష్ ను తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పరామర్శించి ధైర్యం చెప్పారు. అక్కడ వైద్యులతో చెల్లుబోయిన మాట్లాడారు. మెరుగైన వైద్యం అందజేయాలని సూచించారు. నక్కా శ్రీనగేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెల్లుబోయిన కు చెప్పినట్లు తెలిసింది.

## రబీ సీజన్లో శనగలకు మద్దతు ధర రూ.5,875

**- రైతు భరోసా కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభం**
**- జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ దేవరపు ప్రతాప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా తూర్పు గోదావరి జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో రైతులు పండించిన శనగలను కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) క్వింటా ఒక్కింటికి రూ.5,875లు చొప్పున కొనుగోలు చేయుటకు చర్యలు చేపట్టినట్టు జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ దేవరపు ప్రతాప్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశమై, జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల వద్ద శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుటకు నిర్ణయించినట్టు తెలిపారు.

శనగల కొనుగోలు రైతు భరోసా కేంద్రాలలో నిర్వహించబడతాయని,వ కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులు తీసుకువచ్చిన పంట శాంపిల్స్‌ను నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తామన్నారు. అలాగే ఈ-క్రాప్‌లో నమోదైన రైతులకు మాత్రమే రిజిస్ట్రేషన్ నిర్వహించబడుతుందని చెప్పారు. కావున రైతులు తమ శనగ పంట శాంపిల్స్‌ను సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, నాణ్యత పరీక్ష అనంతరం తమ పేర్లను నమోదు చేసుకుని, ప్రభుత్వ నిర్ధారిత మద్దతు ధరను పొందవలసిందిగా కోరారు.

ఇతర వివరముల కొరకు రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు. కావున జిల్లా రైతులందరూ ఈ నెల 20 నుండి తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ దేవరపు ప్రతాప్ కోరారు.

## సహకార ఉద్యోగులు వినూత్న నిరసన

**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 21;** సామర్లకోట సహకార ఉద్యోగులు శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాఖ్య పిలుపుమేరకు సహకార ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గాంధీజీకి వినతి పత్రం అందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం సాగిస్తున్నట్లు సహకార ఉద్యోగుల ప్రతినిధి గుణ్ణం వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నల్లల వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. మహాత్ముడు విగ్రహానికి వినతిపత్రం అందించిన అనంతరం మళ్లీ యధావిధిగా పెద్దాపురం డిసిసిబి కార్యాలయం వద్ద నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అర్జునుడు, బొడ్డు శ్రీనివాసరావు, అప్పాజీ తాతాజీ రమణ గుమ్మడి బాబి, రాంబాబు, నాని తదితరులు పాల్గొన్నారు

**ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా..**

# ఉద్యోగాలను సృష్టించే దిశగా యువత ముందుకు రావాలి

**- రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కే వాణిధర్**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ఉద్యోగాల కోసం ఎదురు చూసే మనస్తత్వం నుంచి ఉద్యోగాలను సృష్టించే దిశగా యువత అడుగులు వేయాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కే వాణిధర్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలోని ఎస్కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వాణిజ్య శాస్త్రం, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు– అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో తొలి రోజు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాణిధర్ రామన్ మాట్లాడుతూ ఇంటర్ ప్రెన్యూర్‌షిప్ అంటే కేవలం వ్యాపారం కాదని, అది ఒక ఆలోచన, ధైర్యం, సమాజం పట్ల బాధ్యత అన్నారు. యువత తమ ప్రతిభను వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా పరిశ్రమ ప్రతినిధులు, నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. వారి అనుభవాలు యువతలో నూతన నైపుణ్యాలు, ఆవిష్కరణ దృక్పథం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి అధికారి టీవీ సూర్యప్రకాష్ కీలకోపన్యాసం చేస్తూ స్టార్టప్ సంస్కృతి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు ఉన్న అవకాశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న పరిశ్రమల శాఖ సహ నిర్వహణ అధికారి జంగం చంద్రమౌళి గౌరవ అతిథిగా మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై భారత యువత ప్రతిభను చాటుకుంటోందని, ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సస్టైనబుల్ బిజినెస్ మోడల్స్ భవిష్యత్తు వ్యాపార ప్రపంచాన్ని తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఏపీ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ గేమింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల బాలాజీ రుద్ర మాట్లాడుతూ విద్యా సంస్థలు పరిశోధనలతో పాటు వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం అందించే కేంద్రాలుగా మారాలని కోరారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమల శాఖ అధికారి డాక్టర్ ఏ జార్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం కలయికే అభివృద్ధికి మూల స్తంభమని అన్నారు. సదస్సు కన్వీనర్ కే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైస్ స్వర్ణ శ్రీ, డాక్టర్ డీవీ రమణమూర్తి, జీ శరత్ బాబు, డీడీఎస్ లక్ష్మి, బీ చిరంజీవి, కే నీలకంటేశ్వరావు, కే శివప్రసాద్, కే దుర్గాబాబు, కే కరుణకుమారి, వీ శివకృష్ణ, ఎం దివ్య తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

**- జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** కోరమాండల్ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. కోరమాండల్ ఫ్యాక్టరీ, ఆసుపత్రిని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ మాన్యుఫాక్చరింగ్ హెడ్ ఎం. జ్ఞానసుందరం యూనిట్ హెడ్ కె. జగన్నాథన్ లు ఎస్పీకి సాదర స్వాగతం పలికారు. తొలుత ఫ్యాక్టరీ ప్రాంగణంలోని బర్డ్స్ ప్యారడైజ్ ను సందర్శించి బైనాక్యులర్ ద్వారా పక్షులను వీక్షించి అక్కడి పర్యావరణ పరిరక్షణను కొనియాడారు. ఈ సందర్భంగా జ్ఞానసుందరం ఎస్పీకి ప్రత్యేక 'బర్డ్స్ ఆల్బమ్'ను బహుకరించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, సమాజం పట్ల కోరమాండల్ సంస్థ చూపుతున్న సామాజిక బాధ్యతను ప్రశంసించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో సంస్థ చురుగ్గా పాల్గొనడం,పోలీస్ శాఖకు బ్రీత్ అనలైజర్లు, సీసీ కెమెరాలు మరియు పెట్రోలింగ్ వాహనాన్ని వితరణ చేయడం వంటి అంశాలను ఆయన గుర్తు చేశారు. అనంతరం, రోడ్డు భద్రతా పోటీల్లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. యాజమా న్యం ఎస్పీ వృత్తిపరమైన ప్రస్థానాన్ని ఒక వీడియో (ఏ వి ) రూపంలో ప్రదర్శించి గౌరవించింది.



**ట్రాఫిక్ నిబంధనలపై ఎస్పీ ఆసక్తికర వ్యాఖ్యలు**

జుట్టు పాడవుతుందని హెల్మెట్ ధరించకపోవడం ప్రాణాలకే ప్రమాదం. హెయిర్ ప్లాంటేషన్ చేసుకోవచ్చు కానీ, హెడ్ ప్లాంటేషన్ చేసుకోలేం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. బైక్ నడిపేవారే కాకుండా వెనుక కూర్చునే వారు (పిలియన్ రైడర్) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అనంతరం ఎస్పీ కోరమాండల్ ఆసుపత్రిని సందర్శించారు. 60 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలోని ఐసీయూ, ఎన్ఐసీయూ, లేబర్ రూమ్, ఫిజియోథెరపీ అత్యాధునిక లాబొరేటరీలను క్షుణ్ణంగా పరిశీలించి, అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంత రం ఎస్పీ హాస్పిటల్ ప్రాంగణంలో మొక్క ను నాటారు. ఈ కార్యక్రమంలో మాన్యు ఫాక్చరింగ్ హెడ్ ఎం. జ్ఞానసుందరం, యూనిట్ హెడ్ కె. జగన్నాథన్, హాస్పిటల్ సీఎంవో డాక్టర్ ప్రమోద్ కుమార్, హెచ్ఆర్ హెడ్ పి. పద్మనాభం, సిఎస్వో జి సాయి కృష్ణ,సీఎస్సార్ ఎజిఎం వంశీ కృష్ణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్. సురేష్ బాబు, కోరమాండల్ పిఆర్వో వి రవికుమార్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, సర్పవరం ఇన్ స్పెక్టర్ బి. పెద్దిరాజు, ట్రాఫిక్-2 ఇన్ స్పెక్టర్ డి. రామారావు మరియు ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల సేకరణ లో జిల్లా ప్రిన్సిపల్

# సెన్స్ అధికారులైన కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలి

**డిప్యూటీ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వి వి ఎల్ ఎన్ శర్మ**






**కాకినాడ మనసులో మాట ఫిబ్రవరి 20..** జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాలి. జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆపి ఇండియా డా.వి.వి.ఎల్.ఎన్ శర్మ సూసించారు (సెంసుస్ అఫ్ ఇండియా 2027)పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు,మాస్టర్ ట్రైనర్స్,ఫీల్డు ట్రైనర్ల ఖరారు,జిల్లా సెన్సస్ అధికారులు,చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వ తేది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది మరియు ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ),రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డా.శర్మ పేర్కొన్నారు. జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి మరియు సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు. అంతేగాక ఖచ్చితమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు. జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు. అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు. జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డా.శర్మతెలిపారు. 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.శర్మ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈసమావేశంలో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర నోడలు అధికారి మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈసారి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్,వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కావున రాష్ట్రంలో విజయవంతంగా జనాభా లెక్కల సేకరణకు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తరపున సిడిఎంఎ జి.సంపత్ కుమార్,కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డు ఆర్.కూర్మనాథ్, స్వర్ణ గ్రామ,వార్డుల డైరెక్టర్ శివ ప్రసాద్,జిల్లా సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు,వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన మున్సిపల్ కమీషనర్లు, జేసిలు, డిఆర్ఓలు,అదనపు కమీషనర్లు,డిప్యూటీ కమీషనర్లు,రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# 'జనతా వారిధి'కి స్పందించిన పంచాయతీ సిబ్బంది

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** జనతా వారధిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదుకు పంచాయతీ సిబ్బంది స్పందించింది. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు గ్రామంలో మల్లయ్య పేట 12 కొట్లు సెంటర్, రామ్ సాయి టౌన్ షిప్ మిలట్రీ కాలనీ, శ్రీదేవి నగర్, లక్ష్మీ నగర్‌లో నెలల తరబడి డ్రెయినేజీలో పూడిక పెరిగిపోయి ప్రజలు దోమలు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను 'జనతా వారధి'లో ఫిర్యాదు చేశారు. ఆ వెను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ పనులను బీజేపీ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిపాట్ల రజిని, జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, మీనాక్షి, బీవీ రామారావు, కండెల సురేష్, పిచ్చికి వెంకట రాంబాబు, ఎం రాంబాబు, పెండ్యాల నాగేశ్వరరావు, ఎం సత్యనారాయణ, రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు తదితరులు డ్రెయినేజీ శుభ్రత పనులు పరిశీలించారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయానికి వాటర్ కూలింగ్ డిస్పెన్సర్ బహుకరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయానికి వాటర్ కూలింగ్ డిస్పెన్సర్ ను పీఎంపీ అసోసియేషన్ అందజేసింది. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి పీ దేవానందం సహకారంతో శుక్రవారం 'వాటర్ కూలింగ్ డిస్పెన్సర్' ను రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎం హెచ్ఓ డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పీఎంపీల సేవలు అభినందనీయం అన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో పీఎంపీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, రాజమండ్రి శాఖ కార్యదర్శి మట్టా రమేష్, డీఎంహెచ్ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ ఉన్నత పాఠశాలకు ఎస్ బీఐ చేయూత




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** స్థానిక లాలా చెరువు హౌసింగ్ బోర్డ్ లో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజమండ్రి రీజనల్ ఆఫీసు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 5 లక్షలు విలువైన సామాగ్రి అందజేశారు. రాజమండ్రి రీజినల్ మేనేజర్ తటవర్తి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎల్వీ రమేష్ కు 5 లక్షల విలువ గల కంప్యూటర్లు ఇంటిగ్రేటెడ్ టీచర్ టేబుల్స్, చైర్స్, ఫర్నిచర్స్ విద్యా అనుబంధ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎల్వీ రమేష్, ఛీఫ్ మేనేజర్ ఎస్వీవీ స్వామి, హెచ్ఆర్ మేనేజర్ అవసరాల వీఎంఎన్ రావు, వీ త్రినాధ్ కుమార్ పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించిన తెలంగాణ న్యాయమూర్తి



సామర్లకోట, (మనసులో మాట) ఫిబ్రవరి 21 సామర్లకోట పంచరామ క్షేత్రం భీమేశ్వర స్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి కుటుంబ సమేతంగా దర్శించారు. శుక్రవారం జస్టిస్ మాది బీజేపీ కుటుంబానికి ఆలయ ఈవో బల్ల నీలకంతం, సూపర్డెంట్ ఈశ్వరరావు ఘన స్వాగతం పలికారు. బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి ఆలయ అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ సత్యనారాయణమూర్తి, రాజగోపాల శర్మ తదితరులు జస్టిస్ మాధవి దేవి కుటుంబ సభ్యుల పేరు మీదగా అభిషేక పూజలు చేశారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామిని దర్శించడం ఆనందదాయకంగా ఉందని జస్టిస్ మాధవి దేవి తెలిపారు. ఆలయ అర్చకులు వేద ఆశీస్సులు అందించగా, ఈవో బల్ల నీలకంతం స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని, పట్టు వస్త్రాలను జస్టిస్ మాధవి దేవికి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ.అడపా గరగారావు, పోలీసులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# వేమగిరిలో వెలసిన మరొక ఆధ్యాత్మిక శిఖరం

**కేవీఆర్ లేఅవుట్ లో ఈ నెల 24 న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలో మరొక ఆధ్యాత్మిక శిఖరం వెలిసింది. రుడా అనుమతులతో మొట్ట మొదటి అతి పెద్ద లేఅవుట్ గా నిలిచిన కేవీఆర్ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించిశీది. రాజమహేంద్రవరం నగరానికి అతి చేరువులో ఉండి శర వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామం వేమగిరి. చెంతనే చల్లని గోదావరి, ఆహ్లాదకరమైన మెట్ట ప్రదేశం అక్కడే వెలిసిన చారిత్రక శ్రీ విశ్వేశ్వర స్వామి, వేణు గోపాలస్వామి, కొండాలమ్మ ఆలయాలు.. బౌద్ధ ఆనవాళు కూడా ఉండటంతో బుద్ధుడి విగ్రహం.. దిగువున అత్యంత పురాతన రామాలయం, లక్ష్మీ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సాయిబాబా, హనుమాన్ ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొన్న ఈ గ్రామంలో మరొక విశిష్ఠ ఆలయాన్ని కోలా వెంకట్రాజు నిర్మాణ రంగ సంస్థ నెలకొల్పింది. విశాలమైన మైదానంలో వైష్ణవ ఆచారంలో వాస్తు సిద్ధంగా చక్కని ఆలయానికి రూపకల్పన చేసింది. అటువంటి అద్భుత ఆలయంలో ఈ నెల 26న విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. కేవీఆర్ సంస్థ యాజమాన్యం కోలా వెంకట్రాజు, అనంతలక్ష్మి వారి కుమారులు కోలా నరసింహమూర్తి, నాగ వెంకట దుర్గా సత్యవాణి, కోలా శ్రీనివాసు, అవంతి అరుణాదేవి దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 24, 25, 26 తేదీల్లో వరుసగా విగ్రహ ఊరేగింపు మొదలుకుని గోపూజ, విశ్వక్సేన పూజ, శ్రీ వెంకటేశ్వర, మహాలక్ష్మి, మహా సుదర్శన వంటి విశేష హోమాలు నిర్వహించడానికి శుభ ముహూర్తాలు నిర్ణయించినట్లు గ్రామ పురోహితులు కొత్తూరి గోపాలకృష్ణ, కొత్తూరి సతీష్ లు తెలిపారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం గోవిందరాజుల వెంకటశాస్త్రి అత్యంత శాస్త్రోక్తంగా గోపుర ప్రతిష్ఠాపన మహోత్సవం జరుపుతారన్నారు, ఈ మేరకు కేవీఆర్ యాజమాన్యం ఆహ్వాన పత్రిక ముద్రించి శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది.

# కాండ్రకోట నూకాలమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు ఖరారు





**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 20;** రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ బోర్డును దేవాదాయ శాఖ అధికారులు ఖరారు చేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖ అధికారులు ట్రస్ట్ బోర్డ్ వివరాలను ప్రకటించారు. లొల్ల సత్యనారాయణమూర్తి, మండపాక వెంకటేశ్వరరావు, అడపా వెంకటలక్ష్మి,మార్నీడి అప్పారావు, జుజ్జూరి సత్యవేణి పొక్కులూరి పద్మిని సాలిపల్లి లక్ష్మీ క్రాంతి ఎలిసెట్టి నాగబాబు కోసన శ్రీనివాస్ జి.నవిత, మంచగిరి సోషేన్ పాలకవర్గ సభ్యులుగా ఎంపిక. లొల్ల సత్యనారాయణ చైర్మన్గా ఎంపిక కానున్నారు. త్వరలోనే నూకాలమ్మ తల్లి ఆశీస్సులతో పాలకవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తదితర ప్రముఖ నేతల ఆధ్వర్యంలో నూకాలమ్మ తల్లి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకార వేడుక నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలిపారు.

# కమ్యూనిస్టులతోనే సామాజిక న్యాయం

**-మోదీ కార్పొరేట్ కంపెనీల జీతగాడు -కార్పొరేట్, పారిశ్రామిక వర్గాలకే బడ్జెట్టు కేటాయింపులు**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు -సంపద పంపిణీలో సామాజిక న్యాయం కోసం సీపీఐ ప్రతిజ్ఞ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం జరగాలని, కుల మత, ప్రాంత, లింగ, పేద, ధనిక భేదాలు లేకుండా రాజ్యాంగ బద్ధంగా పాలన సాగించాలని ప్రమాణం చేసిన పాలకులు అవి మరిచిపోయి ఓట్ల రాజకీయం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు విమర్శించారు. శుక్రవారం ఉదయం స్థానిక గోకవరం బస్ స్టాండు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ తూర్పు గోదావరి జిల్లా సమితి ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సంపద పంపిణీ లో సామాజిక న్యాయం జరగాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఎస్సీ సంఘాలు డిమాండు చేశారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ దేశంలో కొద్దిమంది దగ్గర పోగుపడ్డ సంపదను వివిధ పన్నుల ద్వారా సేకరించి పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధించాలని అన్నారు. నిజంగా సామాజిక న్యాయం దక్కాలంటే ఒక్క కమ్యూనిస్టు పార్టీల వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేడు పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయని అన్నారు. మోదీ 12 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసి రాజ్యాంగానికి ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదని, పైగా పూర్తి మెజార్టీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ గత ఎన్నికల్లో బీజేపీ ప్రచారానికి ఒడిగట్టిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ సంస్థలను పాలకులు చేతిలోకి తీసుకుని గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పీఠిక దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం అందించాలని ప్రకటించిందని, దేశంలో నేటికీ కుల, మత, లింగ వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. పేదలకు, వివక్షకు గురవుతున్న వారికి సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలని మధు అన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా దేశ సంపదలో 46 శాతం కేవలం 1 శాతం మంది దగ్గర గుట్ట పడిందని, 10 శాతం మంది దగ్గర 75 శాతం దేశ సంపద పోగుపడిందన్నారు. మోదీ ప్రభుత్వం అంటేనే బిలియనీర్ల ప్రభుత్వమని, మోదీ కార్పొరేట్ కంపెనీలకు సీఐఓ గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇది కార్పొరేట్ల ప్రభుత్వమని, కార్పొరేట్ పన్ను 35 శాతం నుండి 22 శాతానికి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద పన్ను, వారసత్వ పన్ను చట్టాలను రద్దు చేశారని.. మోదీ పాలనలోనే కార్పొరేట్లకు 20 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీలు, రాయితీలు ఇచ్చారని విమర్శించారు. విమానాశ్రయాలు, పోర్టులు, గనులు, సహజ వాయువు నిక్షేపాలు వగైరాలను కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిఫలంగా వారు బీజేపీకి వేల కోట్లు ఎన్నికల నిధులు ఇస్తున్నారన్నారు. కార్పొరేట్ల సహకారంతో బీజేపీ అధికారాన్ని, మోదీ పాలన సహకారంతో కార్పొరేట్లు దేశ సంపదని స్వంతం చేసుకుంటున్నారని ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ మోదీ వికసిత్ భారత్‌లో పేదలు లేరని, పేదల ఉపాధి హక్కును, సంక్షేమ పథకాలను కత్తిరించారని నిరుద్యోగాన్ని, అధిక ధరల భారాన్ని మోపారని కష్ట జీవులకు, గ్రామీణ పేదలకు ఎంతో తోడ్పాటు ఇచ్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్నత విద్యాలయాలలో ఐదేళ్లుగా (2019-20 నుంచి 2023-24 మధ్య) కుల వివక్ష 118 శాతానికి పెరిగిపోయిందని, అధికారిక లెక్కల ప్రకారం 1100కుపైగా కుల వివక్ష కేసులు నమోదయ్యాయన్నారు. ఇంకా అనధికారికంగా వాటికి ఐదు రెట్లు ఉండొచ్చని.. దీనిపై సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) ఉన్నత విద్యలో తెచ్చిన సమానత్వం అనే మార్గదర్శకాలను తెరచాటుగా ఈ ఆరెస్సెస్, బీజేపీ శక్తులు ఆటంకాలు సృష్టిస్తూ రాజ్యాంగ విరుద్ధ చర్యలకు దిగుతున్నాయని రాంబాబు ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అధిక జనాభా కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమానత్వానికి పెను ముప్పు వాటిల్లుతోందన్నారు. మోదీ ప్రభుత్వానికి సామాజిక న్యాయం పట్టదని, దేశంలో మోదీ సంఘ్ పరివారం, కుల వివక్షను సమర్థించే మను వాదం అంటకాగుతున్నదన్నారు. మైనార్టీల మీద మత విద్వేషాన్ని రెచ్చగొడుతోందని, సామాజిక న్యాయం కోసం పోరాటం అంటే కార్పొరేట్ల దగ్గర పోగుపడ్డ సంపద పునః పంపిణీకి చేసే పోరాటానికి, దేశ సంపదను దోచిపెడుతున్న మోదీ పాలనపైన దళిత సంఘాలు సీపీఐ కు మద్దతుగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కే జ్యోతి రాజు, పీ లావణ్య, పీ త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, జట్ల సంఘం అధికారబడి సభ్యులు నల్ల రామారావు, పీ దేముడు బాబు, వెంకటరావు అప్పలనాయుడు, బాలకృష్ణ, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, కాకి శారద, పోలమ్మ బంగారు గిరి, ఏఐటీయూసీ నాయకులు కే రామకృష్ణ సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు టీ నాగేశ్వరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలాపురం శ్రీకాంత్ వ్యాఖ్యలపై తేజోమూర్తుల ఆగ్రహం

**- ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే గుణపాఠం తప్పదని హెచ్చరిక - కూటమి బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్‌పై దేవదాయ శాఖ మాజీ సలహాదారు, వైసీపీ నాయకుడు జ్వాలాపురం శ్రీకాంత్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన సీనియర్ నాయకుడు తేజోమూర్తుల లక్ష్మీ నరసింహమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సామాజిక వర్గ సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయం ఈ 18 నెలల పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు నిరూపించడం జరిగిందన్నారు. స్థానిక గోరక్షణ పేటలో ఉన్న శ్రీకరం మినీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తేజోమూర్తుల మాట్లాడుతూ నోటికొచ్చినట్టుగా పదజాలం వాడటం, దూషించడం మాకు వచ్చని, అయితే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తమకు నేర్పిన సంస్కారంతోనే జాగ్రత్తగా మాట్లాడుతున్నామన్న విషయాన్ని గుర్తించాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నిస్తున్న జ్వాలాపురం శ్రీకాంత్ గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా క్రెడిట్ సొసైటీ కార్యాలయానికి తాళం వేసినప్పుడు ఏమైపోయారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో బ్రాహ్మణుల సంక్షేమానికి 780 కోట్ల 90 లక్షలు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం ఈ 18 నెలల కాలంలో 2 లక్షల 21 వేల మంది లబ్దిదారులకు 571 కోట్ల 77 లక్షల రూపాయల మేరకు లబ్ధి చేకూర్చిందన్నారు. ఈ వివరాలన్నీ ఆన్‌లైన్‌లోనే ఉన్నాయని, వాటిని చూసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. జగన్ పంపిన స్క్రిప్ట్ చదువుతూ జరిగిన సంక్షేమాన్ని మర్చిపోయి మాట్లాడటం ఆయనకు తగదన్నారు. ఈ సంవత్సరానికి గానూ బడ్జెట్లో బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం 353 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇంకా మూడు సంవత్సరాల కాలం ఉందని, ఈ సమయంలో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ద్వారా ఇప్పటి వరకు సుమారు 337 కోట్ల రూపాయల మేరకు లావాదేవీలు జరుగుతున్నాయని, 58 కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. ఆయన అడిగిన ప్రతీ ప్రశ్నకు తమ వద్ద ఖచ్చితమైన సమాధానం ఉందని, ఆ విషయం తెలుసుకుంటే వైసీపీ కంటే కూటమి ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులకు ఎంత సంక్షేమం జరిగిందో తెలుస్తుందన్నారు. దీనితో పాటు ప్రతీ దేవదాయ కమిటీలోనూ ఒక ఎక్స్ అఫీషియో డైరెక్టర్ గా బ్రాహ్మణులకు అవకాశం కల్పించారని, ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లోనూ నియామకాలు జరిగాయన్నారు. అర్చకులకు నెలకు 15 వేల జీతం ఇస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి రోజా జనసేన కార్యకర్తలు జెండా కూలీలని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. అసలైన కూలీ రోజాయేనని, ఆమెది ఐరన్ లెగ్ అని.. ఆమె ఎక్కడ కాలు పెట్టినా, దేని గురించి మాట్లాడినా అది భస్మం కావడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఆమె పిచ్చిపిచ్చిగా మాట్లాడటం మానుకోవాలని సూచించారు. సమావేశంలో టీడీపీ బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు ముత్య సత్యనారాయణ, టీడీపీ జిల్లా సాధికార సమితి నాయకుడు భమిడిపల్లి వెంకట రమణమూర్తి, దేవాలయాల డైరెక్టర్లు కాళీపట్నం మణికంఠ శర్మ, బోడెం రవికుమార్ శర్మ, కూటమి నాయకులు అక్కిరెడ్డి ప్రసాద్, నిముషకవి వెంకటేష్, గన్నాబత్తుల ఆంజనేయులు, పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లకు

# బ్లడ్ డొనేషన్ ఇచ్చిన దాతలు




**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 20.** ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రిలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దాట్ల పృథ్వీరాజ్, డి సి హెచ్ ఎస్ కార్తికేయ రెడ్డి అనుమతితో అత్యవసర పరిస్థితిలో రోగులకు బ్లడ్ డొనేషన్ ఇప్పించారు. శుక్రవారం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రిలో అధిక రక్తస్రావం ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్ వనచర్ల బాలచంద్రావతికి బి. పాజిటివ్ బ్లడ్ 4 ప్యాకెట్లు కావలసి వచ్చిన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో పేషంట్ సీరియస్ కండిషన్లో ఉన్నందున గవర్నమెంట్ హాస్పటల్ లో పనిచేయుచున్న శానిటైజర్ సూపర్వైజర్ నక్క రమ్య దుర్గాదేవి రాంబాబు వాళు కుటుంబ సభ్యులు ఐదుగురు ఐదు ప్యాకెట్ల బ్లడ్ డొనేషన్డొనేసన్ ఇవ్వడం జరిగింది. మరొక పేషంట్ భారతి దుర్గ కి ఓ. పాజిటివ్ ఒక ప్యాకెట్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో పేషంట్లని ఆదుకున్న రాంబాబు కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎస్ కమిటీ మెంబర్స్ దంగేటి శ్రీను,కుంచె శ్రీను,బద్రి రమాదేవి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎన్ నితీష్ , డాక్టర్ ఎస్ కె జిలాని, డాక్టర్ పి పృధ్వి,హెడ్ నర్స్ వేదమని హాస్పటల్ సిబ్బంది, బ్లడ్ డొనేషన్ చేసిన వారు ఎన్.రాంబాబు ఎన్ వెంకటేశ్వరరావు ఎన్ క్రిష్టఫర్,అన్నవరం,రమ్య తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే ధ్యేయంగా..

**- రూ. 2 కోట్లతో 3వ డివిజన్‌లో అభివృద్ధి పనులు**

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి**

**- రూ. 10 లక్షలతో డ్రెయినేజీల అభివృద్ధికి శంకుస్థాపన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** స్థానిక 3వ డివిజన్‌లో రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సదరు డివిజన్‌లోని డ్రెయినేజీల అభివృద్ధి కోసం రూ.10 లక్షలతో చేపట్టిన పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధే ధ్యేయంగా పనులు చేయటం జరుగుతోందన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఏదో ఒక ప్రాంతంలో నిత్యం అభివృద్ధి పనులు జరుగుతుండటాన్ని మనం చూడొచ్చన్నారు. కాగా 3వ డివిజన్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ. 20 లక్షలతో గతంలో అభివృద్ధి పనులు చేయటం జరిగిందని వివరించారు. ప్రస్తుతం రూ. 10 లక్షలతో డ్రెయిన్స్ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మొత్తంగా రూ. 30 లక్షలతో పనుల పూర్తి చేయడం... చేపట్టడం జరిగిందన్నారు. ఏవీ అప్పారావు రోడ్డు నుంచి ఆర్ట్స్ కళాశాల వరకూ ఉన్న రోడ్డును రూ. కోటి 80 లక్షలతో నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని, దానికి సంబంధించిన పనులు టెండర్ స్టేజ్‌లో ఉన్నాయన్నారు. సదరు 3వ డివిజన్‌లో రోడ్లు డ్రెయినేజీల నిర్మాణానికి మరో రూ. 2 కోట్లు అవసరం ఉందన్నారు. ఆ పనులన్నీ పూర్తయితే ఈ డివిజన్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చేసినట్టు అవుతుందన్నారు. ఇవన్నీ పుష్కరాలలోపు పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నామన్నారు. కాగా గత వైఎస్ఆర్ సీపీ పాలకులు ఉన్న నిధులను ఎలా దుర్వినియోగం చేశారో... సుంకరీకరణ పేరుతో ఎలా ప్రచార ఆర్భాటం చేశారో ప్రజలు గమనించాలన్నారు. ఆ నిధులన్నీ అనవరమైన పనులకు వెచ్చించారని మండిపడ్డారు. ప్రస్తుతం తామయితే ప్రజలకు ఏం అవసరమో... ప్రజల ఆలోచనలకు తగ్గట్టే ఆ పనులు చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవనీ కుమార్, ఛాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు, స్థానిక నాయకులు జక్కంపూడి అర్జున్, అహ్మదున్నీషా, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో

# జనతా వారధి

**- పలు అంశాలపై వచ్చిన విజ్ఞాపనలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), , ఫిబ్రవరి 20:** 'మీ సమస్యడ మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి, కురగని సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి జోన్ కన్వీనర్ బొమ్ముల దత్తు పాల్గొన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య, విద్యార్థుల పిల్లలు ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. అలాగే కిడ్నీ భాదితులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అర్జీలు దాఖలు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని శ్రీదేవి తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ రోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, పార్టీ జోనల్ కో ఇన్ఛార్జ్ పడాల సత్తి రామ్, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, మీనాక్షి, జిల్లా నాయకులు తగరం సురేశ్, రాష్ట్ర నాయకులు కాలెపు సత్యసాయిరాం. కరుటూరి శ్రీనివాసరావు, బోరా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గాలితో విద్యుత్ ఉత్పత్తి చేసే విండ్ మిల్ యూనిట్ ప్రారంభం



**పెద్దాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 20;** పెద్దాపురం సంకురాత్రి ఫౌండేషన్, కిరణ్ కంటి ఆసుపత్రి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విండ్ మిల్ యూనిట్ను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు శుక్రవారం ప్రారంభించారు. సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గాలి నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ఆధునిక విండ్మిల్ యూనిట్ను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పెద్దాపురం పట్టణంలో ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలతో ప్రజలు అభివృద్ధిని సాధించాలని సంకురాత్రి ఫౌండేషన్, కిరణ్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ కోరారు. ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న కిరణ్ కంటి ఆసుపత్రి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఓబిలి శెట్టి గున్ని, ధరణికోట యోహాన్ బల్లమూడి హరికృష్ణ వంగలపూడి సతీష్ హుస్సేన్ పురం చల్లా బుజ్జి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు సెల్ఫ్ గోల్!

## -మాజీ ఎంపీ హర్షకుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫ్ గోల్ వేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ హర్షకుమార్ పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా హర్షకుమార్ సీఎం చంద్రబాబు ను ఉద్దేశించి చేసిన మెస్సేజ్ సంచలనంగా మారింది. ఆ పోస్టులో ఏముందంటే.. "మొత్తం దర్యాప్తు అంత హెరిటేజ్ మీదకు వస్తుండటంతో నిండు సభలో అస్త్ర సన్యాసం చేశారన్నారు. ఇక కల్తీ నెయ్యి సమస్య సున్నితమైనది. భక్తుల మనోభావం దెబ్బతింటుంది. కాబట్టి ఇక నుంచి దాని మీద మాట్లాడను..చర్చ చేయను".. అని ఈ ఒక్క స్టేట్ మెంట్ తో పాపం చంద్ర బాబు అడ్డంగా దొరికేసాడన్నారు. కల్తీ లడ్డూ జంతువుల కొవ్వు అని సంవత్సరం నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఊగి పోయారన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) వేశారు. దాన్ని సుప్రీమ్ కోర్టు మానిటరింగ్ చేసింది. నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీమ్ కోర్టు కు సిట్ రిపోర్ట్ చేసి అదే ప్రకటించిందన్నారు. "అబ్బే నేను ఒప్పుకోను అని.. మళ్ళా వన్ మ్యాన్ కమిషన్ వేస్తానని" చంద్రబాబు ప్రకటించారన్నారు. ఇప్పుడు తోక ముడిచాడు.. ఎందువల్ల?..అని హర్షకుమార్ ప్రశ్నించారు. అన్ని వేళ్ళు చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ వైపు చూపెడుతున్నాయని, పాపం హెరిటేజ్ షేర్స్ 632 రూపాయలు నుంచి 300 రూపాయలకు పడిపోయాయన్నారు. రూ. 2 వేల కోట్లు హుష్ కాకి అయిపోయాయన్నారు. పాపం!..పయ్యావుల కేశవ్ ఆర్థిక మంత్రి పెద్ద గొంతెత్తి గింజు కుంటున్నాడు.. వేంకటేశ్వర స్వామి ఫొటోలు పెట్టి మరీ దేవుడిని రాజకీయాల లోకి లాగుతారా అని.. టీడీపీ ఈ రెండు సంవత్సరాలు ఈ వెంకటేశ్వర స్వామినే గదా బయటకు తీసుకు వచ్చి రాజకీయాలు చేశారని హర్షకుమార్ ప్రశ్నించారు. మీ మాటల వలన అంతర్జాతీయంగా లడ్డూ ను అపవిత్రం చేశారని మండిపడ్డారు. తీరా చూస్తే జంతువుల కొవ్వు కల్తీ జరగలేదని సుప్రీమ్ కోర్టు చెప్పింది. అయినా సిగ్గులేకుండా చట్ట సభల్లో చర్చ పెట్టి అసలు దోషులం మేమే..తగ్గిపోతున్నాం అంటున్నారు.. ఇదే పోస్టు చివర్లో "పూర్ చంద్రబాబు యూ ఆర్ ఫైల్డ్ ఇన్ ఆల్ ఇష్యూస్" అంటూ ముగించారు హర్షకుమార్.

## తంగెళ్ళ హార్ట్ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20..** కాకినాడ టౌన్ సూర్యారావుపేట లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సోదరుడు ప్రముఖ డాక్టర్ తంగెళ్ళ వెంకటేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన తంగెళ్ల హార్ట్ కేర్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంకటేశ్వరరావు కావాలనుకుంటే హైదరాబాద్, అమరావతి వంటి నాగరాలలో తన హాస్పటల్ పెట్టవచ్చు అని కానీ తన అన్నయ్య తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ నియోజకవర్గం లో ప్రజలకు కోసం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం జనసేన నాయకులు పెండెం దొరబాబు,ముత్తా శశిధర్,అశోక్, సత్య,తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

మార్చి 2 నుండి 8 వరకు స్త్రీ విముక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జరుగు

# సభలు, ర్యాలీల ను జయప్రదం చేయండి

**- స్త్రీ విముక్తి పిలుపు**

**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల చేతుల మీదగా మహిళా దినోత్సవ కరపత్ర ఆవిష్కరణ**



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20..** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) కరపత్రాన్ని నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ ఆనాడు అమెరికా, యూరప్ దేశాల్లో 14 నుండి 18 గంటల వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా, శ్రమ దోపిడి , వివక్ష, అనిచివేతల కు వ్యతిరేకంగా, వేతన పెంపు కోసం, మీటింగ్ పెట్టుకునే హక్కు కోసం మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమించి, తుపాకి గుళ్ళకు ఎదురొడ్డి, ప్రాణాలర్పించారు , 8 గంటల పని దినాన్ని, వేతన పెంపును, మరి కొన్ని హక్కులను సాధించారు. మహిళా కార్మికులు చేసిన అసాధారణ పోరాటాలు, త్యాగాలకు సంకేతంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినంగా 1910లో డెన్మార్క్ లో ప్రకటించారు. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారకంగా ప్రకటించింది. అప్పటినుండి మనదేశంలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం, ఆ స్ఫూర్తితో అనేక పోరాటాలు ముందుకు రావడం, అనేక హక్కులు సాధించడం జరిగింది. దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను నేడు పాలకవర్గాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరుగు సభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు రెడ్డి దుర్గాదేవి మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో మద్యం, మాదక ద్రవ్యాల ప్రభావం పెరిగిపోయిందని,నేరాలు పెరిగిపోయాయాని, పసిపిల్లల నుండి 60 ఏళ్ల వృద్ధులు, వికలాంగుల వరకు హత్యలు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనువాద భావ జాలాన్ని తెచ్చి, మహిళలను విద్యా, ఉద్యోగ, రాజకీయ లకు దూరం చేసి, వంటింటికే పరిమితం చేసే కుట్రలు చేస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్ లు , పని గంటలు 8-10 పెంపు వంటి కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారన్నారు. ఇటువంటి తరుణంలో మహిళల హక్కుల పరిరక్షణకై , పితృ స్వామిక ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, మతోన్మాద, మనువాద భావజాలం కి వ్యతిరేకంగా , స్త్రీ- పురుష సమానత్వానికై ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో మార్చి 2న సింగంపల్లి, మార్చి 3న రంపచోడవరం, మార్చి 4న పెద్దాపురం, మార్చి 6న జగ్గంపేట, మార్చి 7న కాకినాడ, మార్చి 8న రాజమండ్రిలో సభలు ,ప్రదర్శనలు జరుగు ను. ఈ సభలను అన్ని వర్గాల మహిళలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు చింతపల్లి రత్నం, మహాలక్ష్మి, పైడిమల్ల యమునా, నాగలక్ష్మి, సుబ్బలక్ష్మి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు,డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లైస్ గోదాము తనిఖీ చేసిన బోర్డు డైరెక్టర్ మాల కొండయ్య



**ముమ్మిడివరం (మనసులో మాట) ఫిబ్రవరి 20.** ఏ పి. సివిల్ సప్లైస్ బోర్డు డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య సివిల్ సప్లై గోదామును తనిఖీ చేశారు. శుక్రవారం ముమ్మిడివరం మండల పరిధిలోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ గోదాములను అధికారికంగా సందర్శించి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పి డి ఎస్) కింద పంపిణీ అయ్యే నిత్యావసర సరుకుల నిల్వ,పంపిణీ విధానాన్ని సమీక్షించారు.తనిఖీ సందర్భంగా డైరెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యత, తూకం యంత్రాలు, పారిశుద్ధ్య పరిస్థితులు, నిల్వ విధానం, భద్రతా చర్యలను పరిశీలించారు. ధాన్యాలు తడవకుండా, పాడవకుండా సరైన నిల్వ ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఎలాంటి కొరత లేకుండా అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంటూ పంపిణీ లేదా రికార్డుల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకోవాలంటూ హెచ్చరించారు.స్టాక్ నిర్వహణలో పారదర్శకత పాటించి ఫెయిర్ ప్రైస్ షాపులకు సమయానికి సరఫరా చేయాలని ఆదేశించారు. పురుగు నివారణ, గాలి ప్రసరణ, అగ్ని ప్రమాద నియంత్రణ పరికరాలు, గోదాముల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు.తనిఖీలో సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని శాఖ మార్గదర్శకాలను వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలకు నాణ్యమైన ఆహార ధాన్యాలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగానే ఈ తనిఖీ నిర్వహించబడింది అని వారు సూచించారు.

# రొయ్య పిల్లల సీడ్ సేకరణలో మత్స్యకారులు సరిహద్దుల పరంగా నెలకొన్న వివాదం పరిష్కారదిశగా ప్రజా ప్రతినిధులు మత్స్యకార సంఘాల సమన్వయంతో మెలగాలి జేసి టి నిషతి







**టలమలాపురం మనసులోమాట ఫిబ్రవరి 20:** తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం మత్స్యకార సహకార సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బొబ్బర్లంక మత్స్య కారుల మధ్య ధవళేశ్వరం ఆనకట్ట వద్ద రొయ్య పిల్లల సీడ్ సేకరణలో సరిహద్దుల పరంగా నెలకొన్న వివాదం పై పరిష్కారదిశగా ప్రజా ప్రతిని ధులు మత్స్యకార సంఘాల సమన్వయంతో సమావేశం నిర్వహించి వివాదశీ పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని రెండుజిల్లా జాయింట్ కలెక్టర్లు టీ నిశాంతి, వై మేఘ స్వరూప్ లు సంఘాల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రెండు జిల్లాల జాయింట్ కలెక్టర్లు జలవనరులు మత్స్యశాఖ సర్వే శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి గత 20 సంవత్సరాలుగా నెలకొన్న బొబ్బర్లంక ధవళేశ్వరం మత్స్య కారులు రొయ్య పిల్లల సేకరణ లో బ్యారేజ్ వద్ద ఎదురైన సమస్యల పూర్వ పరాలపై శాఖల వారీగా సమీక్షించి ప్రస్తుతం ధవళేశ్వరం మత్స్య కార సహకార సంఘాల ప్రతి నిధులు లీజు దరఖాస్తు అంశంపై కోర్టును ఆశ్రయించడం జరిగిందని కోర్టు ఆదేశాల మేరకు ఈ సమావేశం ప్రాముఖ్యత సంత రించుకుందన్నారు. ఈ వివాదంపై ఇటీవల జాయింట్ కమిటీ నుండి నియమించి నివేదిక కోరడం జరిగిందని బొబ్బర్లంక మత్స్యకారుల సహకార సంఘం గా ఏర్పడి ఉండలేదని కేవలం ధవళేశ్వరం మత్స్యకారుల సహకార సంఘం రెండు రకాల రొయ్య సీడును బ్యారేజ్ నుండి లీకేజీ వాటర్ ద్వారా బ్యారేజ్ గోడలు,గేట్లపై నుండి మత్స్యకారులు సేకరిం చడం జరుగుతుందని ఈ రొయ్య సీడును మరల చెరువులలో అభి వృద్ధి చేస్తూ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు రొయ్యల పెంపకం నిమిత్తం విక్రయించడం జరుగుతుందన్నారు. ఇటీవల ధవళేశ్వరం సొసైటీ వారు లీజు నిమిత్తం దరఖాస్తు చేయగా ఈ అంశం కోర్టు పరిధిలోను శాంతిభద్రతల సమస్యగా ఉన్నందున ఇవ్వడం కుదరదని మత్స్యశాఖ అధికారులు స్పష్టం చేశారన్నారు. నవంబర్ నెల నుండి ఫిబ్రవరి మాసం వరకు బ్యారేజ్ వద్ద రొయ్య సీడును సేకరించడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం మత్స్యకార సహకార సంఘం లీజును వివాదం పరిష్కారం అయ్యేవరకు లీజును నిలుపుదల చేయాలన్న జిల్లా కలెక్టర్ల సూచనల మేరకు లీజుకు ఇవ్వలేదని మత్స్యకారుల జీవనోపాదులు, మనుగడ ప్రశ్నార్థకం అవడంతో ధవ లేశ్వరం మత్స్యకారులు కోర్టును ఆశ్రయించడంతో ఈ సమావేశం మరింత ప్రాముఖ్యత సంతరించు కుందన్నారు. కాటన్ బ్యారేజ్ వద్ద ఏ ప్రాంతశీ జిల్లా పరిధిలో ఉందో సరిహద్దు లు కచ్చితంగా నిర్ధారించాలని, బ్యారేజ్ గేట్లు గోడలు వద్ద రొయ్య పిల్లల సేకరణ మూలంగా ఆనకట్టకు పర్యావరణ పరంగా డామేజీ ఉన్నట్లయితే జలవనరుల శాఖ శాస్త్రీయమైన అధ్యయనం ద్వారా నివేదిక సమర్పించాలని వారు సూచించారు. ధవళేశ్వరం హెడ్ వర్క్స్ వారు రొయ్య పిల్లల సేకరణ వల్ల బ్యారేజీకి కలిగే పర్యావరణ నష్టం పై శాస్త్రీయ అధ్యయనం చేసి నివేదిక అందించడం జరిగిందన్నారు. బ్యారేజ్ యొక్క భద్రత పనితీరు నేరుగా ప్రజల క్షేమం ఆహార భద్రత వరద నిర్వహణతో ముడిపడి ఉన్నాయన్నారు. ఇటు వంటి కార్యకలాపాలను అనుమతించలేమని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజల సేకరణ కొనసా గించడం ఎంత మాత్రం క్షేమకరంకాదని సెంట్రల్ డివిజన్ ఇంజనీర్లు తెలి పారన్నారు. లీజు ఒప్పంద సమయంలో కొంతమేర నిధులు డిపాజిట్ చేయించి బ్యారేజ్కు ఎకో సిస్టం పరం గా డామేజ్ అయినట్లయితే ఆ యొక్క డిపాజిట్ సొమ్ము నుండి రికవరీ చేయాలన్నారు.. ఈ కార్యక్ర మంలో మత్స్యశాఖ అధికారులు వర్ధన్, టి సుమలత సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కే ప్రభాకర్, మత్స్య అభివృద్ధి అధికారులు, జల వనరుల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాదగయ హుండీ ఆదాయం రూ. 12.21 లక్షలు..



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 20:** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పిఠాపురం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం (పాదగయ)లో హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది హుండీ కానుకలను లెక్కించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉత్సవాలు సమయంలో గత 17 రోజులకు గాను స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా భారీ ఆదాయం సమకూరిందని తెలిపారు. ప్రధాన ఆలయ హుండీల ద్వారా రూ. 12,07,546 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. అన్నదానం హుండీ ద్వారా రూ. 14,341 వెరసి మొత్తం రూ. 12,21,887/- నగదు ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చాగంటి సురేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారులు బి.ధనలక్ష్మి కె. రవితేజ పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బందితో పాటు బ్యాంకు అధికారులు, రెవిన్యూ, పోలీసు సిబ్బంది, భక్త బృందం, పాత్రికేయులు పాల్గొన్నారు.



# ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కి గొల్లపాలెం విద్యార్థిని ఎంపిక

**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 20..** ఎవరెస్టు బేస్ క్యాంప్ కి గొల్లపాలెం పాఠశాల లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని రూపా సాయి శ్రీ ఎంపిక అయిందని గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్ కుమార్ తెలిపారు . శుక్రవారం గొల్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల కేటగిరి లో దివ్యంగుల విభాగం లో ఎవరెస్టు బేస్ క్యాంప్ శిక్షణ కి ఎంపిక అయిందనీ గత నెలలో కడప జిల్లా గండికోట లో జరిగిన సెలక్షన్ లో రూపా సాయి శ్రీ ఎంపిక అయింది అని ఫిబ్రవరి 23 నుండి మార్చి 6 వరకు లద్దాక్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్టు అధిరోహణ కి పంపిస్తారని తెలిపారు.. ఈ సందర్భంగా పాఠశాల లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి.. రూపా సాయి శ్రీ ని, ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్ గా వెళ్తున్న వీజీ ప్రకాష్ రెడ్డి ని , జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , ఎంపీడీవో రాంబాబు ,తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ గిరిప్రసాద్ ,హెచ్ఎం సుశీలమని, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, సర్పంచ్గా ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ శ్రీమతి తాడి భువనేశ్వరి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ,ఉపాధ్యాయులు ,పీడీ + సునీల్ కుమార్, ౖా గంగరాజు, దీ సురేష్, ధన లక్ష్మి,సాజిదా భాను,జయ శీల, రామలక్ష్మి రత్న కుమారి అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

**కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కటకశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా మారిన ప్రజా దర్బార్ కార్యక్రమం..కరప మండలం యండమూరి గ్రామంలో రాజు గారి పంచాయతీ వద్ద ప్రజా దర్బార్ విశేష స్పందన పొందింది. కాకినాడ రూరల్ టిడిపి కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వివరించారు. సందర్భంగా కటకం శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, ట్రై సైకిళ్లు, సీఎంఆర్ఎఫ్, చంద్రన్న బీమా తదితర అంశాలపై మొత్తం 126 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, మూడో వార్డు ఇంచార్జ్ యాళ్ళ రాజా, గుడాల లోవరాజు, దాసరి దొరబాబు, సవరపు సత్తిబాబు, తోట కృష్ణ,తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం

**- ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు**







**ఏలూరు, ఫిబ్రవరి 20(మనసులో మాట)..** స్థానిక వట్లూరులోని శుక్రవారం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహం -1 ను ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అకస్మిక తనిఖీలు చేశారు. ప్రస్తుత గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రత, శానిటేషన్, భోజనం ఏలా ఉంటుందని తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం ఖచ్చితంగా అందించాలని, లోట్లపాట్లు జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు రావలసిన కాస్మోటిక్ చార్జీలు బకాయిలు, తదితర సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రతను మరింత మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందని, వసతి గృహంలోని విద్యార్థులను స్వంత బిడ్డల్లాగా చూసుకుని, ఉన్నత చదువులకు వెళ్ళేలా తీర్చిదిద్దాలని అన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## దుబాయ్ లో ఇబ్బందులు పడుతున్న వ్యక్తిని స్వదేశానికి తీసుకొచ్చిన మైగ్రేషన్ అధికారి

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 20 :** అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామానికి చెందిన కమ్మసత్తి శ్రీను దుబాయ్ దేశంలో క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా అక్కడ నుంచి స్వదేశానికి కోనసీమ జిల్లా మైగ్రేషన్ అధికారులు సురక్షితంగా తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల చొరవతో ఈ చర్యలు వేగవంతంగా పూర్తి కావడం విశేషం.

ఉపాధి అవకాశాల కోసం, ఆర్థికంగా కుటుంబాన్ని బలపర్చాలనే ఆశతో శ్రీను జూన్ 2025లో దుబాయ్‌కు వెళ్లారు. ఒక ఏజెంట్ చెప్పిన మాయమాటలు నమ్మి దుబాయ్ దేశంలో క్లీనింగ్ ఉద్యోగం, మంచి జీతం, తేలికైన పని అనే నమ్మకంతో అప్పులు చేసి డబ్బులు చెల్లించి విదేశానికి వెళ్లడం జరిగిందన్నారు.

అయితే అక్కడికి చేరుకున్న తరువాత పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండటం గమనార్హం. చెప్పిన పనికి బదులుగా ఎడారి ప్రాంతంలో కఠిన శ్రమకు గురిచేయడం, చేసిన పనికి సరైన జీతం ఇవ్వకపోవడం, అధిక పని ఒత్తిడి, తగిన ఆహారం మరియు విశ్రాంతి లేకపోవడం వంటి ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఈ కారణాల వల్ల ఆయన ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. శరీరం కనీస పనికైనా సహకరించని స్థితికి చేరడంతో తీవ్ర ఆందోళనకు గురై తన తల్లిదండ్రులకు విషయం తెలియజేశారు. తల్లిదండ్రులు పరిచయస్తుల సలహాతో వెంటనే జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల గారిని సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే కలెక్టర్ స్పందించి, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులను ఆదేశించారు. శ్రీను పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి వెంటనే స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆదేశాలు అందుకున్న కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు వెంటనే సంబంధిత ఏజెంట్‌ను పిలిపించి విచారణ జరిపారు. అవసరమైన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి, శ్రీను ను సురక్షితంగా ఇండియాకు తీసుకువచ్చి, స్వగ్రామమైన సమనసకు చేర్చినట్లు ఈ కేంద్రం నోడల్ అధికారి కె. మాధవి మరియు సమన్వయ కర్త గోళ్ళ రమేష్ తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విదేశీ ఉపాధి అవకాశాల పేరుతో మోసపోవద్దు. సరైన అనుమతులు, ప్రభుత్వ గుర్తింపు కలిగిన మార్గాల ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలి. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## పి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

### శాసనసభలో స్పీకర్ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 20:** పి. గన్నవరం నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో ఉన్న పి. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని శాసనసభలో పీ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం విజయవాడ అమరావతి శాసనసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలంటే 100 పడకల సంఖ్య పెంపు అత్యవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా పి. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ సదుపాయం లేకపోవడంతో ప్రజలు రాజోలు, అమలాపురం ప్రాంతాలకు వెళ్లవలసి వస్తోందని తెలిపారు. పీ గన్నవరం ఆసుపత్రిలోనే మార్చురీ ఏర్పాటు చేయాలని అధ్యక్షుల ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. పి. గన్నవరం మండలం పోతవరంలో శాంక్షన్ అయిన ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని సభ దృష్టి కితీసుకొచ్చారు. అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించాలంటే ఫైర్ స్టేషన్‌ను త్వరితగతిన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పి. గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామంలో మంజూరైన పీహెచ్సీకి సంబంధించిన భవనం నిర్మాణం సిబ్బంది నియామకాలు ఇంకా జరగలేదని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందించాలంటే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ అభివృద్ధి పనులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన అమలు చేయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సభ దృష్టి తీసుకొచ్చారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలి

### - సారవంతమైన వ్యవసాయ భూములు కాపాడాలి - ఢిల్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20..** రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఢిల్లీలో 'నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్' కి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ తో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాకినాడ జిల్లాలో రామవరం తాళ్ళూరు గ్రామాల మధ్య ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు (10.45 కి.మీ)ను పునఃసమీక్షించాలని, ఇప్పటికే పలుమార్లు భూసేకరణలో పోలవరం కాలువకు, పురుషోత్తపట్నం పైప్ లైన్, పుష్కర కాలువకు, విశాఖ విస్కో పైప్ లైన్, పెట్రోలు డీజిల్ పైప్ లైన్, హై టెన్షన్ విద్యుత్ టవర్ల వల్ల వందలాది ఎకరాలు సారవంతమైన భూమిని కొల్పోయిన కొన్ని వందల రైతుల కుటుంబాల నిరాశ్రయులయ్యారని మళ్లీ ఇప్పుడు 154.93 ఎకరాల సారవంతమైన ఎక్వేర్ చేయడం వల్ల సారవంతమైన వ్యవసాయ భూములు కోల్పోతారని ఈ గ్రామాలలో బైపాస్ బదులు పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి తీసి స్తంభాలతో కూడిన ఎలిమినేటెడ్ ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసి రైతులకు జీవనోపాధి కల్పించాలని వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేయటం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తాన ని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేయగా ఆయన కేంద్ర మంత్రి నితిన్ గత్కారికి వివరించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బాల్య వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన



కాజులూరు (మనుషుల మాట) ఫిబ్రవరి 20.. బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం పై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల విభాగం పరిరక్షణ సోషల్ వర్కర్ ఎం చిన్నబాబు అన్నారు .మండలంలోని పల్లిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ అధ్యక్షతన బాల్య వివాహ్ ముక్త్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం జిల్లా సోషల్ వర్కర్ చిన్న బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా కాకినాడ జిల్లా , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు సీడీపీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 27,2025 నుండి మార్చి 8 2026 వరకు నిర్వహించబడుతుందని మొదటి నెల అంతా కూడా పాఠశాల కళాశాలలో నిర్వహించామని, ప్రస్తుతం ప్రార్థనా మందిరాలలో మరియు దేవాలయాలలో ఉన్న మత గురువులకు బాల్య వివాహ నిరోధక చట్టం గురించి మరియు పడే శిక్షలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు బాల్యవివాహనిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల నిండని బాలికకు ఇరవై ఒక్క సంవత్సరం నిండని బాలురకు వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుందని అటువంటి వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని చెప్పారు.

గ్రామపంచాయతీ సెక్రటరీ వీరబాబు మాట్లాడుతూ బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ , చేయించడం జరిగింది. బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలి నిర్వహించడం జరిగింది . గ్రామంలో ఉన్న స్థానిక జూబ్లీ మినిస్ట్రీ చర్చిలో కూడా బాల్య వివాహాల గురించి మరియు చట్టాల, దత్తత ప్రక్రియ గురించి అవగాహన కల్పించడం చర్చి సభ్యులచే బాల్య వివాహాలుకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంరక్షణాధికారి నాగలక్ష్మి, గ్రామం మహిళా సంరక్షణ కార్యదర్శిప్రసన్న( , పారా లీగల్ వాలంటీర్ మల్లికార్జునఅబ్దుల్, ఎశ్రీప్రజూ విజయ, ఆశ వర్కర్స్, అంగనవాడి టీచర్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## 2019 నుండి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయాలి - సిఐటియు

### - అమలు తేదీ లేకుండా ఉత్తుత్తి ప్రకటనలు ఎవరిని మభ్యపెట్టడానికి

### - 50 ఏళ్ళు దాటిన నిర్మాణ కార్మికులకు పెంక్షన్ ఇవ్వాలని డిమాండ్



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** జిల్లా కార్మికశాఖ కార్యాలయం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు నిలుపుదల చేసిన 2019 నుండి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చీఫ్ సెక్రెటరికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డిసిఎల్ ద్వారా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిట్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కల రాజ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తేదీ చెప్పకుండా భవన నిర్మాణ కార్మికులను మభ్య పెట్టేందుకే ఉత్తుత్తి ప్రకటనలు కూటమి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిలుపుదల చేసిన 2019 నుండి పెండింగ్లో ఉన్న క్లయిముల పరిహారాలను కార్మికులకు చెల్లించాలని, గత ఆరేళ్లలో అర్హులైఉండి పథకాలు పొందని భవన నిర్మాణ కార్మికులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, 50 ఏళ్ళు వయసు దాటిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి సంక్షేమ బోర్డు నిధుల నుండి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అభ్యంస్ పెడుతూ 2020లో ఇచ్చిన 1214 మెమో సర్కులర్ రద్దు చేశామని కార్మికశాఖా మంత్రి ప్రకటన తప్ప కార్మికశాఖ అధికారులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని, తక్షణం రద్దు ఉతర్యులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ తక్షణం తమ గుర్తింపు కార్డులను రెన్యువల్ చేసుకోవాలని, అలాగే స్కిల్ డెవలప్మెంట్ కోసం తమ వివరాలను కార్మికశాఖ అధికారులకు 23వతేదిలోపు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఓరుగంటి నందేశ్వరడు, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, ఆనంద్, పెద్దాపురం ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల సత్యనారాయణ, జుత్తుగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న అప్పు కట్టమంటే... తట్టుకోలేని పరిస్థితిలో వ్యక్తి ఆత్మ హత్య



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** జగన్నాథ పురం అన్నమ్మ ఘాటీ రెల్లి పేటకు చెందిన జలఅడుగుల దుర్గా ప్రసాద్ (45) 50 వేలు అప్పుగా బండి నరేంద్ర, ముత్యాల అనిల్, అనే అదే ప్రాంతానికి చెందిన ఈ ఇద్దరు వ్యక్తులు ఇవ్వడం జరిగిందని తదనంతరం బండి నరేంద్ర, ముత్యాల అనిల్ లు పెట్టిన ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డరని మృతుడి కుమార్తె మాధురి భార్య చందు ఆరోపించారు. గత రెండు నెలలుగా తన తండ్రిని బండి నరేంద్ర ముత్యాల అనిల్ మానసికంగా వేధించడంతో చాలాసార్లు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని అయితే ముత్యాల అనిల్ తనకు 15 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా దానిపై సరైన సమాధానం చెప్పడం లేదని అనీలు ఇచ్చే 15 లక్షల రూపాయల లో బండి నరేంద్రకు 50 వేల రూపాయలు ఇచ్చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ లోపు గా బండి నరేంద్ర ఒత్తిడి తీవ్రం కావడంతో మనస్థాపానికి గురైన దుర్గాప్రసాద్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఇదే విషయాన్ని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నప్పుడు ఇంద్రపాలెం పోలీసులకు వాగ్మూలం ఇవ్వడం జరిగిందన్నారు. దుర్గాప్రసాద్ వైద్యం పొందుతూ మృతి చెందడం జరిగిందని సేవా పంచనామా అనంతరం పోస్మార్టం వద్ద తన తండ్రి మరణానికి కారుకులైన ఇద్దరు వ్యక్తుల పేర్లు తొలగించబడ్డాయని దీనికి పోలీసులు ప్రధాన కారణమని వారు ఆరోపించారు. తన తండ్రి మరణానికి కారుకులైన బండి నరేంద్ర ముత్యాల అనీలు చట్టపరంగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పోస్ట్ మాత్రం ఎదురుగా మృతిని బంధువులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. ఇంద్రపాలెం ఎస్సై ఎస్. వీరబాబు వివరణ ఇలా ఉంది. జరిగిన ఘటనలో జిజిహెచ్ ఔట్ పోస్ట్ పోలీసులు సేకరించిన మృతిని వాగ్మూలంలో దుర్గా ప్రసాద్ మరణానికి కారణం గా పేర్కొంటూ ముత్యాల అనిల్ పేరు మాత్రమే ఉందని తెలిపారు. తర్వాత బాధితులు మృతిని బంధువులు, కుటుంబ సభ్యులు మరో వ్యక్తి బండి నరేంద్ర అనే పేరు చెప్పడం మూలంగా ఇద్దరి పేర్లు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని వివరణ ఇచ్చారు.



## సహనం శాంతి ఆత్మవిశ్వాసం... రంజాన్ నేర్పే పాఠం

### తొలి శుక్రవారం ప్రార్థనలు

**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 20..** రంజాన్ మాసం లో ముస్లిం లు ఆచరించే కఠోర ఉపవాసం సహనం శాంతి ఆత్మవిశ్వాసం లను పాఠం గా నేర్పుతుందని జామియా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ అన్నారు.మండపేట కలువపువ్వు సెంటర్ లోనీ ప్రాచీన జామియా మస్జిద్ లో రంజాన్ మాసంలో తొలి శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. మండపేట పరిసర ప్రాంతాల ముస్లిం లు పెద్ద సంఖ్యలో మసీదు కు చేరుకున్నారు. స్థానికులు తో బాటు బీహార్, బెంగాల్, ఒరిస్సా లా నుండి ఇక్కడికి వలస వచ్చిన కార్మికులు మస్జిద్ లో ప్రార్థనలు చేశారు. మసీదు ప్రాంగణం, పై అంతస్తు పూర్తిగా నిండిపోయాయి. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం కుద్బా చేశారు. మానవాళి కి మార్గదర్శనం చూపే పవిత్ర ఖురాన్ గ్రంథం ఈ నెల లో భూపిపైకి అవతరించిందని పేర్కొన్నారు. మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా రసూలుల్లాహ్ సల్లే లాహు వలేహి అస్సలాం వారు రంజాన్ మాసం విశిష్టత ను ఎంతగానో వివరించేవారన్నారు. ఆకలి తో బాటు జీవన సరళి, మంచి అలవాట్లు, ఆరోగ్య ప్రయోజనాలు రంజాన్ ఉపవాస దీక్ష లో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు దానం గుణం కలిగి ఉండాలని ఈ మాసం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఉపవాస విరమణ సమయం లో చేసే ప్రార్థనలు అల్లాహ్ వద్ద అంగీకరింపబడ్తాయని పేర్కొన్నారు. ఉదయం తెల్లవారు జామున నుండి సూర్య అస్తమయం వరకు దీక్ష చేసే వారు జీవితంలో ఎలా జీవించాలో నేర్చుకుంటారని పేర్కొన్నారు. ఇస్లాం దయ, శాంతి, కరుణ కోరుకునే మతమన్నారు. సమస్త మానవాళి కి శుభాలు చేకూర్చే ఈ నెల విశిష్టత ఆయన తెలియజేశారు. ప్రార్థనల అనంతరం మసీదు ఆవరణ లో ఉన్న ఖబరస్తాన్ లో తమ పూర్వీకుల సమాధులు వద్ద శాంతి ప్రార్థనలు చేశారు. మండపేట సైదులు పేట లోని హజరత్ హంజా మస్జిద్, గాంధీనగర్ లోని అల్ అమీనా మస్జిద్, విజయ లక్ష్మీ నగర్ లోని అక్సా మస్జిద్ లలో పెద్ద ఎత్తున తొలి శుక్రవారం ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు.ఆయా మసీదు బాధ్యులు ఏర్పాట్లు చేశారు.

## ఆకస్మిక దాడులు



ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార స్థావరంపై ఎస్సై సుధీర్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గొల్లగూడెం గ్రామానికి చెందిన పంచవ నాగమణి (42) భర్త సునీల్ తమ గృహంలోనే విటులను రప్పించి అసాంఘిక కార్యక్రమాలలో నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. వారిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించి రక్షణ కల్పిస్తామన్నారు. పరిసరాలలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 20..** ఏలేశ్వరం మండలం జడ్డింగ్ అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, మర్రివీడు గ్రామాల్లో సచివాలయం పరిధిలో గల ఐసీడీఎస్ అధికారులు సూచనలతో బాల వివాహాలు నిర్మూలన దిశగా చేపట్టిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్డింగ్ అన్నవరం సర్పంచ్ బి కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూరి కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాల్య వివాహ రహిత ముక్త భారత్ 100 డేస్ కాంపెయిన్ భాగంగా శుక్రవారం జె. అన్నవరం, మర్రివీడు, తూర్పు లక్ష్మీపురం సచివాలయం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బాలల వివాహం నిర్మూలన ప్రతిజ్ఞ చేపట్టారు. బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి కళ్యాణి, సూపర్వైజర్ సూరి కుమారి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 18ఏళ్ళు, అబ్బాయిలకు 21 ఏళ్లు పూర్తయిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. నిర్దేశిత వయసులోపు వివాహా లు చేసినట్లయితే చట్టప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అదేవిధంగా వివాహానికి హాజరైన వారికి కూడా శిక్ష పడుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నదని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ హెల్ప్ లైన్ 100 కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు , పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, ఏఎన్ఎమ్ లు, మహిళా వార్డ్ మెంబర్లు, అంగన్వాడి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## కాకినాడ బకింగ్ హోమ్ కెనాల్ ను అభివృద్ధి పరచాలి..

**శాసనసభలో వనమాడి కొండబాబు ప్రస్తావన..**

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** కాకినాడ నుండి రాజమండ్రి గోదావరి మీదుగా తమిళనాడు పుదుచ్చేరి వరకు విస్తరించి ఉన్న బకింగ్ హోమ్ కెనాల్ ను అభివృద్ధి పరిచి టూరిజం మరియు రవాణా రంగానికి వినియోగించుకొనెలా చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు శుక్రవారం శాసనసభలో ప్రస్తావించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు విస్తరించి ఉన్న బకింగ్ హోమ్ కెనాల్ ను రవాణా రంగానికి వినియోగించు కొనే వారని, బకింగ్ హోమ్ కెనాల్ అభివృద్ధికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో అభివృద్ధిపరిచి టూరిజం, రవాణా రంగానికి ఉపయోగపడేలా ప్రణాళికలు సిద్ధం చేయగా గత వైసిపి ప్రభుత్వం బకింగ్ హోమ్ కెనాల్ అభివృద్ధిని విస్మరించిందని, నేడు పరిశ్రమలు మరియు పట్టణాలు నుండి మురుగునీరు కెనాల్ లోకి చేరుతుందని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టి మురుగునీరు కెనాల్ లోకి చేరకుండా చర్యలు చేపట్టాలని, కాకినాడ నుండి తమిళనాడు వరకు విస్తరించి ఉన్న బకింగ్ హోమ్ కెనాల్ ను టూరిజం, రవాణా రంగానికి ఉపయోగపడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పరచాలని కొండబాబు శాసనసభలో కోరారు.

## రేపు కౌన్సిల్ అత్యవసర సమావేశం

**- వైస్ చైర్మన్ లలో ఒకరికి అవకాశం**
**- మరో నెల లో ముగియనున్న కౌన్సిల్ పదవి కాలం**



మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20
మండపేట కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈ నెల 21 శనివారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన అజెండా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. అజెండా పూర్తి అయిన అనంతరం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి విడుదల చేస్తారు. కౌన్సిలర్ కు మీటింగ్ సమాచారం ఇస్తారు. ఈ కౌన్సిల్ ఏర్పడి ఐదేళ్లు వచ్చే నెల మార్చి 19 కి పూర్తి అవుతుంది. గత కౌన్సిల్ లో వైస్ చైర్మన్ లకు టీడీపీ అవకాశం ఇచ్చింది. దాదాపు 1995 నుండి ఈ సాంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. కాగా ఈసారి ఒక్క నెల మాత్రమే గడువు ఉంది. దీంతో ఈ నెల రెండు సమావేశాలు, వచ్చే నెల లో రెండు సమావేశాలు ఏర్పాటు చేసి వైస్ చైర్మన్ లకు చైర్మన్ సీటు పై అధిష్టించేలా చేస్తారని సమాచారం. ఈ క్రమంలో రేపు శనివారం జరిగే సమావేశానికి వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్యా బాబు, పిల్లి గణేష్ లలో ఒకరికి అవకాశం ఇస్తారని తెలిసింది. దాదాపు వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్య బాబు కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిసింది. రేపు సమావేశం సమయం లో కానీ ఈ అంశం పై స్పష్టత రాదు. ఇక రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యులుగా హాజరు కానున్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఎంపీడీవో రాంబాబు**



కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 20.. ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా, సమర్థవంతంగా జరగాలంటే గ్రామస్థాయి వరకు ఖచ్చితమైన సమాచార సేకరణ అత్యంత కీలకమని ఈ నేపథ్యంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్యవటం సచివాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సిబ్బందితో సమీక్షించారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, నివాస స్థితి వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వానికి స్పష్టమైన డేటా అందుబాటులోకి వస్తుందన్నారు.
యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సరైన సమయంలో సరైన పథకాలను అందించడం. అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అర్హత లేని వారు లబ్ధి పొందడం లేదా నిజంగా అవసరమైన వారికి సాయం అందకపోవడం జరుగుతుంది. ఈ సమస్యలకు పరిష్కారం సర్వే ద్వారా లభించే సమగ్ర సమాచారమే యూనిఫైడ్ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు.
గ్రామ సచివాలయ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, ప్రజలు కూడా తమ వివరాలను నిజాయితీగా అందించాలని కోరారు. సర్వేలో నమోదు చేసిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, ఇది పూర్తిగా ప్రభుత్వ ప్రయోజనాల కోసమే వినియోగించబడుతుందని తెలిపారు.
ఈ సర్వే ద్వారా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, గృహ నిర్మాణం, విద్యా సౌకర్యాల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో ప్రణాళికలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చనీ అలాగే భవిష్యత్తులో కొత్త పథకాలను రూపొందించడానికి కూడా ఈ డేటా దోహదపడుతుందన్నారు.
కాబట్టి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడం ప్రతి అధికారికి, సిబ్బందికి బాధ్యతగా భావించాలనీ ప్రజల సహకారంతో ఈ సర్వే విజయవంతమైతే గ్రామాల సమగ్రాభివృద్ధికి ఇది బాటలు వేస్తుందని ఎంపీడీవో రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను “ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే“ను సద్వినియోగం చేసుకోవాలి

**- ధరఖాస్తు చేసిన ప్రతి అర్జీని శాఖపరమైన అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి.**
**- ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే లో వచ్చిన అర్జీలు 46 - జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు**



**ఏలూరు,ఫిబ్రవరి 20(మనసులో మాట)..** ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను పరిష్కరించే విధంగా నెలలో ప్రతి మూడవ శుక్రవారం జిల్లా స్థాయి “ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే“ నిర్వహించటం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు గ్రీవెన్స్ డే పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నెలలో ప్రతి మూడవ శుక్రవారం జిల్లా స్థాయి “ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే“ ద్వారా పరిష్కారం పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులు సంక్షేమం, సేవా భద్రత, పదోన్నతులు, బదిలీలు, ఇతర పరిపాలనా అంశాలుపై వచ్చిన వినతులను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగి తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రభుత్వ జిల్లాస్థాయి అధికారులు ఉద్యోగులు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను శాఖలు వారీగా సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఉద్యోగులు సమస్యలు పరిష్కారం చెయ్యుటలో కాలయాపన చేయరాదని, ధరఖాస్తు సమర్పించిన ప్రతి ఉద్యోగికి సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.
**ఈ రోజు గ్రీవెన్స్ డేలో వచ్చిన అర్జీలలో కొన్ని.**
చింతలపూడి మండలం యర్రగుంటపల్లి ప్రభుత్వ బిసి బాలురు వసతి గృహ హాస్టల్ వెల్ఫేర్ అధికారి బి.శశి కుమార్ తన సస్పెన్షన్ రద్దు చెయ్యాలని కోరారు, ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి జిల్లా పరిషత్తు+1 స్కూలు అసిస్టెంటు (పిడి) పెండింగులో ఉన్న ఇంక్రిమెంటు మంజూరు చెయ్యాలని అర్జీని సమర్పించారు, ఏలూరు జిల్లా ప్రజా పరిషత్తు ఏవో కె.కనకరాజు నోషనల్ ప్రమోషన్ మరియు పే ఫిక్సేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యాలని కోరారు, కుక్కునూరు మండలం కుక్కునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి వి.వి.యన్. ఆంజనేయులు తనపై ఉన్న సస్పెన్షన్ రద్దు చెయ్యాలని కోరారు.
కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.నాగసాయమ్మ గ్రేడ్-1 ప్రమోషన్, 6,8,16 సంవత్సరాలు పెండింగులో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యాలని కోరారు.

## గంజాయి కేసులో పట్టుబడ్డ ముద్దాయి





**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20 ..** గతంలో గంజాయి కేసులో నిందుతుడు గా ఉన్న ఏ 8 ముద్దాయిని ఈరోజు కిర్లంపూడి మండలం బురుగుపూడి వద్ద అరెస్ట్ చేయడం జరిగింది. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం 29.09.2025 తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు ముక్కోలు పుంత రోడ్ సమీపం, రాజుపాలెం కిర్లంపూడి వద్ద ఏ3, ఏ5, ఏ6లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 355.570 కిలోల గంజాయి, ఇన్నోవా కారు నెం. అర్ జె 50యూఏ 4616 మరియు ఒక వివో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఏ1 లాల్ సింగ్ (సువ్వన్ లాక్ సింగ్)ను 29.11.2025న తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకుపల్లి పోలీస్ అరెస్ట్ చేశారు. రికార్డులు సేకరించిన అనంతరం 08.01.2026న పీటీ వారెంట్ ద్వారా హాజరు పరచగా, 04.02.2026 నుండి 06.02.2026 వరకు పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఏ 1 ఒప్పుకోలు ప్రకారంపోలీస్ కస్టడీలో విచారణలో ఏ 1 స్వచ్ఛందంగా ఒప్పుకోలు ఇచ్చి, ఏ 2 శ్రవణ్ లాల్ యాదవ్ కు దాకమర్రి గ్రామానికి చెందిన చెల్లూరి నాగేశ్ బాబుతో సంబంధాలు ఉన్నట్లు తెలిపాడు. ఏ 2, నాగేశ్ బాబు వద్ద నుండి గంజాయి సేకరించేవాడని, అలాగే 55,000 మొత్తాన్ని ఫోన్ పే ద్వారా నాగేశ్ బాబు ఖాతాకు బదిలీ చేసినట్లు తెలిపాడు. అదనంగా, నాగేశ్ బాబు పాడేరు వద్దకు వచ్చినప్పుడు గంజాయి సరఫరా కోసం కొంత చెల్లింపులు చేసేవారని తెలిపాడు. శ్రవణ్ లాల్ యాదవ్ ఆదేశాల మేరకు, ఏ 1 గంజాయి సరఫరా డబ్బులను కవర్లలో నాగేశ్ బాబుకు జి.మాడుగుల సమీపంలో 2-3 సార్లు అందజేశాడని వెల్లడించాడు.
బ్యాంక్ లావాదేవీల ఆధారాలు మరియు ఒప్పుకోలు ఆధారంగా, చెల్లూరి నాగేశ్ బాబు గంజాయి సేకరణ మరియు రవాణా కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైంది. అందువల్ల అతనిని ఈ కేసులో ఏ8గా చేర్చారు. ఈరోజు చెల్లూరి నాగేశ్ బాబు (ఏ 8)ను కిర్లంపూడి మండలం బురుగుపూడి గ్రామ శివారులో అరెస్ట్ చేయగా అతను స్వచ్ఛందంగా నేరంలో తన పాత్రను అంగీకరించాడు. అతనిని న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుంది. కిర్లంపూడి పోలీస్ స్టేషన్ నిందితులు సువ్వన్ లాక్ సింగ్ శ్రవణ్ లాల్ యాదవ్,కదం సింగ్ జై సింగ్,సువ్వన్ కంకర్ దేవి మాపీ కన్వర్,అనితా గుర్జర్ సాహెబాచెల్లూరి నాగేశ్ బాబు,

## యర్రవరం సచివాలయంలో బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన సదస్సు



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 2...** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సూచనలతో బాల్య వివాహాలు నిర్మూలన దిశగా చేపట్టిన అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి చక్రవేణి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.
ముక్త భారత్ 100 రోజులకార్యక్రమంలో భాగంగా యర్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా బాల్యవివాహాల నిర్మూలల ప్రతిజ్ఞను చేపట్టారు.
బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా గ్రామంలో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో బాల్య వివాహం దిశగాఆలోచించే కుటుంబాన్ని కలిసి వారికి అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు సూపర్వైజర్ చక్రవేణి మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన కమిటీ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. గ్రామంలో బాల్య వివాహ నిర్మూలన దిశగా ఈ కమిటీ పని చేయాలని వారు కోరారు.
బాల్యవివాహాల వల్ల ముఖ్యంగా మహిళలు అనారోగ్యం గురవుతారని, అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు ప్రజలకు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ టీచర్స్, ఎస్ ఎల్ వి నాగమణి, టి అనంతలక్ష్మి, ఎన్ అమ్మాజి, ఎమ్ జ్యోతి, పి చంద్రావతి, కే బుజ్జమ్మ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య,ఆశ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




**ప్రజా సమస్యలు పరిష్కారానికి సరైన వేదిక ప్రజాదర్బార్**

## ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

**- వచ్చిన ప్రతి ధరఖాస్తును అధికార్లు అత్యంత బాధ్యతతో పరిష్కారం చూపాలి.**
**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో నూజివీడులో ప్రజాదర్బార్ ...**

**నూజివీడు: ఫిబ్రవరి:20(మనసులో మాట)** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యుల ఆదేశాలతో నేడు నూజివీడు మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ ను అధికారులు నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అధికారులు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికార్లు పరిశీలించే క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలించి పరిష్కారం చూపాలని,కింద స్థాయి అధికారులకు చూసించారు.
ఈ రోజు మొత్తం 23అర్జీలు రాగా వాటిలో రెవిన్యూ10, క్రైమ్1,విద్యుత్1,పంచాయతీ రాజ్2,పింఛన్లు5, ఆర్, టి, సి,1,హౌసింగ్3, రాగా సంభందిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరలో పరిస్కార మార్గం చేపడతామని అర్జీ దారులకు భరోసా ఇచ్చిన అధికారులు.
ఆర్, టి, సి, షాపింగ్ లో ఫాన్సీ షాపునకు అనుమతులు తీసుకొని టైర్ల షాపు నడుపుతున్నారని ఇది రూల్కి విరుద్ధం అని వెంటనే చర్యలు తీసుకోవాలని గోపి పిర్యాదు చేసారు. సీతారామ పురం గ్రామానికి చెందిన కె, శ్రీనివాసు పిర్యాదు చేస్తూ తమ ఇంటికి కొంతమంది వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని అధికారులు రక్షించాలని కోరారు. వెంకటయ్య పాలెంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పూడికలు తీయాలని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలు అన్ని పరిష్కరిస్తామన్నారు.
ఈ సంధర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి వర్చువల్లో మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలనలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని మంత్రి తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని దానికి అధికారులు అంతా సహకరించాలని చూసించారు. ప్రజాసమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజాదర్బార్ లు నిర్వహించడం ద్వారా రికార్డుస్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అధికారులు అంతా అంకితభావంతో పనిచేసి ప్రజా సమస్యలు తీర్చడంలో ముఖ్య పాత్ర పోషించాలని ఆదేశించారు. అధికారులు అంతా సమిష్టిగా పనిచేసి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. వచ్చిన అర్జీలు మొత్తం భద్రసరచి ఒక్కొక్కటిగా పరిష్కరించి,పరిస్కారం కానివి ఎందుకు కాలేదో ఇబ్బంది ఏమిటో అర్జీ దారునికి తెలియజేయాలని అధికారులకు సూచించారు.

## రౌతులపూడి ముస్లిమ్స్ కు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బిల్ కలెక్టర్ అబ్దుల్ రజాక్



**రౌతులపూడి, (మనసులో మాట)ఫిబ్రవరి 20:** మండలంలోని రౌతులపూడి గ్రామంలో ఉన్న స్థానిక మదీన మసీదులో ఉపవాసముంటున్నవారికీ పెద్దాపురం బిల్ కలెక్టర్ షేక్ అబ్దుల్ రజాక్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిమ్స్ తో కలిపి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసం ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఉపవాస విసర్జన చేయించడం ద్వారా అల్లాహ్ కృపకు పాత్రుడు అవుతారని, రంజాన్ అనేది దానముల పండగ అని ఈ మాసంలో పేదవారికి అభాగ్యులకు దానాలు చేయడమే ఈ మాసం లక్ష్యమని రజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్నా, షేక్ సర్దార్, షేక్ హుస్సేన్, షేక్ తాను షావలి, షేక్ సలీం షేక్ కాలీషా, షేక్ నాసిర్, షేక్ బషీర్ పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ డే



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఫిబ్రవరి 20..** తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగా శ్రీనివాసు మాట్లాడుతూ వచ్చే మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు అహర్నిశలు శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, అలాగే మండలంలో తమ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. పాఠశాల పిఏసి కమిటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు,ఇతర సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని హితవుపలికారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



వైభవంగా కేశవ స్వామి ప్రతిష్ట మహోత్సవాలు. పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 21; పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత కేసవ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ నూనె పట్టాభి రామారావు చౌదరి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేద పండితులు వాడపల్లి గోపాల ఆచార్యుల బ్రహ్మత్వంలో శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించారు. లోక కళ్యాణార్థం స్వామివారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల వేద పఠనం, హోమ పూజలతో కైకవోలు గ్రామం మారుమోగింది. పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. గ్రామస్తులు ఉత్సవ కమిటీ నేతలు ఆలయ ప్రాంగణంలో ప్రజలకు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గ్రామస్తులు భక్తులు దేవాదాయ శాఖ అధికారుల సహకారంతో కేశవస్వామి ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు

## రెవిన్యూ ఉద్యోగులకు డైరీలే కీలకం తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 20..** రెవిన్యూ ఉద్యోగులకు డైరీలు రాసుకోవడం అనేది కీలకమని కాజులూరు తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ జిల్లా రెవెన్యూ అధికారుల ఉపాధ్యక్షులు కిషోర్ ఆధ్వర్యంలో తాహసిల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ రెవిన్యూ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఠాగూర్ మాట్లాడుతూ

ప్రభుత్వ పరిపాలనలో రెవిన్యూ శాఖకు ప్రత్యేక స్థానం ఉందనీ భూ సంబంధిత వ్యవహారాలు, పన్నుల సేకరణ, పౌరులకు ధృవపత్రాల జారీ, విపత్తుల నిర్వహణ వంటి అనేక కీలక బాధ్యతలను ఈ శాఖ నిర్వర్తిస్తుంనీ. ఇలాంటి విభాగంలో పని చేసే ఉద్యోగులకు సమయపాలన, క్రమశిక్షణ, సమాచారం నిర్వహణ అత్యంత అవసరమని తెలిపారు.

డైరీ అనేది కేవలం రోజువారీ పనుల నమోదు పుస్తకం మాత్రమే కాదనీ. అది ఒక అధికారిక రికార్డు. ఒక రెవిన్యూ అధికారి రోజూ తన వద్దకు వచ్చిన దరఖాస్తులు, పరిశీలించిన ఫైళ్లు, నిర్వహించిన సమావేశాలు, గ్రామ సందర్శనలు, ప్రజా సమస్యలు వంటి వివరాలను నమోదు చేస్తే భవిష్యత్తులో అవి ఆధారాలుగా ఉపయోగపడతాయనీ. ఏ పనిని ఎప్పుడు ప్రారంభించారు? ఎప్పుడు పూర్తిచేశారు? మధ్యలో ఎలాంటి అడ్డంకులు వచ్చాయి? వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం డైరీ ద్వారా లభిస్తుందన్నారు.

ప్రభుత్వ సేవల్లో పారదర్శకత (ఀఘఅంఝఖతీవఅఎఎ) అత్యంత ముఖ్యమైనదనీ డైరీ నిర్వహణ వల్ల అధికారుల పనితీరుపై స్పష్టత ఉంటుందనీ ఉన్నతాధికారులు పరిశీలించినప్పుడు డైరీ ఆధారంగా ఉద్యోగి పనితీరును అంచనా వేయగలరనీ ప్రజల ఫిర్యాదులకు సమాధానం ఇవ్వడంలో కూడా ఇది ఉపయుక్తంగా ఉంటుందన్నారు వివాదాస్పద భూ సమస్యల విషయంలో తేదీలు, వివరాలు స్పష్టంగా ఉండటం వల్ల అపార్థాలు తగ్గుతాయన్నారు.

రెవిన్యూ శాఖలో ప్రతి పని ఒక నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. డైరీ ఉంటే ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించడం సులభమవుతుంది. ఏ పని అత్యవసరం? ఏది కొంత సమయం తీసుకోవచ్చు? అనే విషయంలో స్పష్టత ఏర్పడుతుందనీ. తద్వారా పనిలో ఆలస్యం తగ్గి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు గ్రామ రెవెన్యూ అధికారులు రాయుడు, సుబ్రహ్మణ్యం ,సత్యనారాయణ ,లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### కొమరిపాలెంలో సైన్సు ఎగ్జిబిషన్ - కరస్పాండెంట్ కర్రి శ్రీనివాసరెడ్డి



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 20:** బిక్కవోలు విద్యార్థులు విద్యార్థి దశ నుంచి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి అని శ్రీ రామ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కర్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు మండలంలో కొమరిపాలెం గ్రామంలోని శ్రీరామ ఇంగ్లీషు మీడియం పాఠశాల వద్ద ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థులు ప్రజ్ఞావంతమైన పరికరాలను తయారు చేసి ప్రాజెక్టులను, సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వాటిని డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్, హెచ్ ఎం. కర్రి శ్రీనువాసరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మూడ నమ్మకాలు, సామాజిక రుగ్మతను పారదోలేందుకు సైన్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి సృజనాత్మక ఆలోచన ఉండాలన్నారు . వారిలో ఉన్న చిన్ని చిన్ని ఆలోచనలతో గొప్పగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయన్నారు. మొత్తం. 324 మంది విద్యార్థులు 208 ప్రాజెక్టులకు తయారు చేశారన్నారు. న్యాయ నిర్ణేతలు పరిశీలించడానికి వచ్చిన వారికే సూచనలు ద్వారా విజేతలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కేవలం సైన్స్ నమూనా కాకుండా రాజధాని నమూనాగా అమరావతి, ఆలయాలు గురించి అయోధ్య, వాహనాలు అవగాహన గురించి ట్రాఫిక్ లైట్స్, తక్కువ సమయంలో ఎక్కువగా లెక్కలు చేయడానికి ఉపయోగపడే అబాకస్ , సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే విధంగా పారాయణ శ్లోకాలు పై అవగాహన కోసం నిత్య పారాయణం శ్లోకాలు ,ఆరోగ్య పరిరక్షణ కోసం పర్యావరణ పరిరక్షణ, అంతరిక్షం పై గ్రహాల అవగాహన కల్పించడానికి అంతరిక్షం, తదితరుల ప్రాజెక్టు సందడి చేశారు. అలాగే ప్రాజెక్టు పరిశీలించడానికి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులకు, గ్రామస్థులకు ఉచిత మెడికల్ క్యాంప్, ఆటపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలోని పాఠశాల డైరెక్టర్ కర్రిదేవి ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగ పద్మ, మణి , పావని, బండారు మహాలక్ష్మి ,శివ పార్వతి, యాసలపు అమ్మాజి, సంధ్య రాజరాజేశ్వరి, క్రాంతి, వినయ్, శ్రీదేవి, క్రాంతి, శ్యామల, సింధు,నగినా, తదితరు పాల్గొన్నారు.

# పాఠం శెట్టి సూర్యచంద్ర పై మండిపడ్డ జగ్గంపేట నియోజకవర్గ టిడిపి నేతలు



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20...** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బూరుగు పూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర మండిపడ్డారు. ముఖ్యంగా నిన్నటి రోజు విలేకరుల సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ అవినీతి నిరూపిస్తా కాలువలు కొలుద్దాం రండి అంటూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పైన పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ తన అవినీతిని కప్పిపెట్టుకుని పదే పదే నిందలు వేయటం సరికాదని జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నియోజకవర్గాన్ని 40 సంవత్సరాలుగా నాలుగు సార్లు శాసనసభ్యుడిగా అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి జ్యోతుల నెహ్రూ అని అన్నారు. ముఖ్యంగా 2005 నుంచి పోలవరం కాలవ ఏర్పడిన దగ్గర్నుండి జెసిబి లు ట్రాక్టర్లు తో మట్టిని తోలుకుంటున్నారని అంతేకాకుండా సూరంపాలెం గొల్ల మెట్ట ను గత వైసిపి ప్రభుత్వం అప్పటి కలెక్టర్ మురళీధర్ రెడ్డి కాకినాడ కు 23 వేల లారీల మట్టిని తోలడం జరిగిందని అదేవిధంగా ఇళ్ల నిర్మాణాన్ని పునాదులకు వ్యవసాయాన్ని మెరక చేసుకునేందుకు అనేకమంది మట్టి తోలుకుంటున్నారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితం ఇసుక విధానాన్ని తీసుకొచ్చి సామాన్యులను ఆదుకుంటుందని గత ప్రభుత్వంలో ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల దగ్గర నుండి అందరూ ఇబ్బందులు గురి అవ్వడం నీకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. గురువింద గింజ మాదిరిగా నువ్వు దేశ విదేశాల్లో జనసేన పార్టీలో జనసైనికుల దగ్గర నుండి విరాళాలు సేకరించి ఇంటింటికి గ్లాసు మొక్క పంపిణీ చేశానని ముసుగులో కోట్లాది రూపాయలు దోచుకున్నావని ఆ డబ్బులు మీ కుటుంబ సభ్యులందరి బ్యాంక్ అకౌంట్ లో ఉన్నాయని అవన్నీ ముందు బయట పెట్టాలని నీ కొడుకులను ఎంబిబిఎస్ ఏ విధంగా చదివిస్తున్నావో ప్రజలకు వివరించాలని గత మూడుసార్లు సర్పంచ్ గా బూరుగు పూడి గ్రామాన్ని ఏ విధంగా దోచుకున్నావో ప్రజలందరికీ తెలుసని వారు అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెర్చుకుని జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి మాట్లాడలని నువ్వు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలకు జ్యోతుల నెహ్రూ గురించి తెలిసినని నువ్వు నీ స్వలాభం కోసం వేరే పార్టీలు మారాలనే ఉద్దేశంతోనే మా నాయకుడిని కావాలని విమర్శిస్తున్నామని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశి బాబు, పిల్లా చంటిబాబు, రేఖ బుల్లి రాజు, అడబాల భాస్కరరావు, బుర్రి సత్తిబాబు, ఉంగరాల రాము, దేవరపల్లి మూర్తి, కుంచే రాజా, బస్వ చినబాబు, రాయి సాయి, సాంబతుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట నియోజకవర్గంలో 20 సంవత్సరాల్లో

# ముగ్గురు ఎమ్మెల్యేలు 1000 కోట్లు దోచేశారు

### జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివగణేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 20..** 20 సంవత్సరాల నుండి జగ్గంపేట ఎమ్మెల్యేలుగా ఎన్నుకోబడిన ముగ్గురు ఎమ్మెల్యేలు తోట న ర ి ం వ ా ం , జ్యో త ు ల చంటిబాబు,జ్యోతుల నెహ్రూ లు ఇసుక,మట్టి,చెరువులు కబ్జా,కాలుష్య పరిశ్రమలకు అనుమతులు మరియు నిర్వహణ, ప్రభుత్వ ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోలులో సగానికి సగం కమిషన్లు, మానవ ప్రాణాలను హరించే గుమ్మల దొడ్డి అస్సాగో కాలుష్య పరిశ్రమ, జగ్గంపేటలో దేవి ఫిషరీస్, మామిడాడలో రాజ్యలక్ష్మి మెరైన్స్ మరియు యల్లమిల్లి గ్రామంలో పరిమితిని దాటి లోతులో హై ఫ్రీక్వెన్సీ బ్లాస్టింగ్ వల్ల కొన్ని వేల బోరు బావులు కూలిపోయే దానికి కారణమైన జెట్టి గ్రానైట్స్ కు అనుమతులు, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ కొనుగోలు చేసే రైస్ మిల్లర్స్ ను కాపాడడం, కొలతలతో మోసం చేసే పెట్రోల్ డీజిల్ బంకులను కాపాడడం, ఇసుక మట్టి అక్రమ రవాణా, చారిటీల పేరుతో సొమ్ములు వసూలు, ఏలేరు, పుష్కర, మల్లవరం ఎత్తిపోతల పథకం తదితరుల కాంట్రాక్టర్ల దగ్గర నుండి అధిక మొత్తంలో వసూళ్లు, బ్రాందీ షాపుల నుండి వసూళ్లు, జగ్గంపేట వాసుదేవ నగర్ ప్రభుత్వ భూమికి అనుమతుల మంజూరు, కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఆరు ఎకరాల ల్యాండ్ అపహరణ, జగ్గంపేట పశువుల సంత నుండి వసూళ్లు, పోలవరం, పుష్కర కాలువల మట్టి దందా, ఎలక్ట్రికల్ సబ్స్టేషన్లలో ఉద్యోగాలకి 10 లక్షల చొప్పున సొమ్ము వసూళ్లు తదితర అవినీతి అక్రమ వసూళ్లతో పైన తెలిపిన మాజీ మరియు తాజా ముగ్గురు ఎమ్మెల్యేలు వెయ్యి కోట్ల రూపాయలు జగ్గంపేట నియోజకవర్గం లో దోచేశారు అని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ నేడు స్థానిక టౌన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తోట నరసింహం, జ్యోతుల చంటిబాబు, జ్యోతుల నెహ్రూలు వారి నిజాయితీని నిరూపించుకోవాలంటే గుమ్మలదొడ్డి అస్సా గో పరిశ్రమ నుండి, జగ్గంపేట దేవి ఫిషరీస్ నుండి, మామిడాడ రాజ్యలక్ష్మి మెరైన్స్ నుండి, ఎల్లమెల్లి జెట్టి గ్రానైట్స్ నుండి, జగ్గంపేట బాలాజీ రైస్ మిల్లర్స్ నుండి అక్రమంగా ఏ విధమైన ఆర్థికలబ్ధి పొందలేదని వారికి నచ్చిన దైవం పైన వారి బిడ్డలు సాక్షిగా ప్రమాణం చేసి వారి నిజాయితీని నిరూపించుకోవాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ డిమాండ్ చేశారు మరియు సవాలు చేశారు. ప్రమాణానికి సిద్ధపడనీ పక్షంలో అవినీతికి పాల్పడి నట్లేనని ప్రజలు బ . ా వి స ా ు ం ి ని అన్నారు. 20 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే దానికి వేలకోట్ల ఆర్థిక సామర్థ్యం కలిగిన పారిశ్రామిక వేత్తలతో ప్రజల తరపున పోరాడుతున్న మరోతి శివ గణేష్ అనే నాకు జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి పౌరుడు నెలకు 100 రూపాయలు గౌరవ వేతనం నన్ను మీరందరూ ఆశీర్వదించి చట్టసభకు పంపించే వరకు అందించాలని శివ గణేష్ మీడియా ద్వారా జగ్గంపేట నియోజకవర్గం ప్రజలను అభ్యర్థించారు. గౌరవ వేతనం వంద రూపాయల సొమ్మును నా ఫోన్ నెంబర్ 996365589 కు ఫోన్ పే చేయవలసిందిగా శివ గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ, గండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదురి భాస్కరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నకిరెడ్డి విష్ణు చక్రం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడ చైతన్యకుమార్, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏగుపాటి మహేష్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రంథాలయానికి కుర్చీలు విరాళం..

**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 20:** స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో టీడీపీ నాయకులు, చిత్రాడ గ్రామ వార్డు మెంబర్ కేతవరపు కృష్ణ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని సామాజిక బాధ్యతగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం రూ. 5 వేల విలువైన కుర్చీలను ఆయన విరాళంగా అందజేశారు. ఈ కుర్చీలను గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, నాగేశ్వరరావులకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేతవరపు కృష్ణ సేవా గుణాన్ని కొనియాడుతూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి చిన్నా, నాయకులు మట్ట గణేష్, సోనాబాబు, అందుగుల సత్తిబాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# శాంతినికేతన్ స్కూల్‌లో ప్రేరణాత్మక కార్యక్రమం ఘనవిజయం

**కోటనందూరు (మనసులో మాట )ఫిబ్రవరి 20..** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో కే ఓ మల్లవరం గ్రామం శాంతినికేతన్ స్కూల్‌లో నిర్వహించిన ప్రేరణాత్మక కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె వి ఎస్ జి మురలీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్‌గా సేవలందించారు. ఈ సందర్భంగా డా. మురళీ కృష్ణ విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలపై విలువైన సందేశాలను అందించారు. లక్ష్యసాధనలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, మంచి ఆలోచన విధానం ఎంత ముఖ్యమో వివరించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కష్టపడే స్వభావం మరియు సానుకూల దృక్పథం అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో సంతోషంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

స్కూల్ చైర్మన్ చిటికెల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఇటువంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. డైరెక్టర్ ప్రియాంక పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ బి సువర్ణ జ్యోతి , అకాడమిక్ కోఆర్డినేటర్లు సంజయ్, రవికాంత్, ప్రధానోపాధ్యాయులు గోవిందరావు మరియు బోధనా సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచారం

### నెల్లిపాక ప్రధాన కూడలి వద్ద బాల్య వివాహాలపై అవగాహన



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకోబడిన బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో సీడీపీఓ పి.అరుణ అధ్యక్షతన బాల్య వివాహ నిర్మూలన, ముత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఎటపాక మండల పరిధిలో గల నెల్లిపాక గ్రామంలో ఉన్న హై స్కూల్ నుండి నెల్లిపాక ప్రధాన కూడలి వరకు ర్యాలీ గా వెళ్ళి మానవహారం నిర్వహించి కమ్యూనిటీ స్థాయి అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు గంజాయి డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు గురించి అలాగే మహిళల రక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కన్నపరాజు , ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు, ఎంఈఓ రాజులు, మెడికల్ ఆఫీసర్ బి.దుర్గ ప్రసాద్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు , అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొనున్నారు. బాల్య వివాహాలు, గంజాయి,డ్రగ్స్ వలన జరిగే నష్టాల గురించి, మహిళా రక్షణ కోసం కమ్యూనిటీ స్థాయి లో అవగాహన కల్పించడం జరిగింది.

# నియోజకవర్గ అభివృద్ధిలోపాత్రికేయుల పాత్ర కీలకమైంది

### - వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

### అన్నవరం, రాతులపూడి, పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ముద్రగడ గిరిబాబు.



ప్రత్తిపాడు (మనసులోమాట) ఫిబ్రవరి 20: ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమైందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలోని శంఖవరం మండలం అన్నవరం రౌతులపూడి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో శుక్రవారం మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏసి సభ్యులు ముద్రగడ నివాసం కిర్లంపూడి లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా, పరిష్కార మార్గాన్ని వెతకడం పాత్రికేయ వృత్తికే చెల్లిందన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఇంతవరకు వ్యక్తిగతంగా కలవ లేకపోవడంవల్ల పాత్రికేయ మిత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోఆర్డినేటర్ గా తానునియోజకవర్గం పార్టీ బాధ్యతలు చేపట్టి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ప్రయత్నాలు,ప్రచారంతోబాటు మంచి సలహాలు,సూచనలు అందించాలని మీడియా మిత్రులను ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో అన్నవరం, శంఖవరం ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో పాటు మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్,జెడ్.పి.టి.సి గొల్లు చినదివాణం వైసిపి నాయకులు అన్నవరం సర్పంచ్ ఎస్.కుమార్ రాజా,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హఠాన్మరణం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** రాజానగరం నియోజకవర్గం సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న దొరబాబు మృతిచెందారు. గురువారం సాయంత్రం ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా గుండెపోటు వచ్చి మృతి చెందారు. ఆయన జూనియర్ కళాశాల మ్యాథ్స్ అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు. ఎందరో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దారు. తూర్పు గోదావరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థకు అనేక సేవలు అందించారు. తనదైన శైలిలో అందరికీ సహాయ సహకారాలు అందించి అందరి మన్ననలు పొందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దొరబాబు స్వగ్రామం రంప యర్రంపాలెం. ఆయన అకాల మరణానికి చింతిస్తూ పలువురు సంతాపం తెలిపారు. ఆయా కళాశాలల ప్రధానాచార్యులు సుధాకర్ రెడ్డి, వేమగిరి శ్రీనివాసరావు, కృష్ణకిషోర్, బీ మేరీ సుజాత, ఎల్ లక్ష్మణ రావు, ఏ శ్రీనివాసరావు, పీ త్రినాథ రాజా, తూర్పు గోదావరి జిల్లా జేఎల్ అసోసియేషన్ సభ్యులు ఏ వెంకట రమణ, ఏ కిరణ్ కుమార్, డీ బాబూరావు, వై శివకుమారి, లైబ్రరీ అసోసియేషన్ బీ రామక్రిష్ణ, కే వెంకట్రావు, చిన్నారావు, కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు బీజే గాంధీ, పీ సాంబశివమూర్తి, యూ లక్ష్మణ రావు, పీ భాస్కర రావు, సీహెచ్ నరసింహం, కేఎస్వీఎల్ నరసింహం, సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, బంధు మిత్రులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## 27న శ్రీ సీతారామస్వామి భూములకు బహిరంగ వేలం

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 20:** మండల పరిధిలోని కాపులపాలెంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామివారి దేవస్థానానికి సంబంధించి యానాం కనకాలపేట గ్రామంలో ఉన్న రెండు ప్రతులకుగానూ సుమారు 3 ఎకరాల 72 సెంట్ల ఖాళీ భూమికి లైసెన్స్ హక్కునకు ఈ నెల 27వ తేదీన బహిరంగా వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ యర్రా వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కాకినాడ ఉపకమీషనర్ పర్యవేక్షణలో స్థానిక ఆలయ ప్రాంగణంలో 27వ తేదీ ఉదయం 11 గంటల నుంచి వేలం పాట జరుగుతుందన్నారు. నెలవారీ అద్దె చెల్లించు పద్దతిన అప్పగించిన తేదీనుంచి 11 ఏళ్ల కాలానికి లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ విజయవాడ కమీషనర్ వారి ఉత్తర్వులకు లోబడి బహిరంగ వేలము, సీల్డ్ టెండర్-కం-ఈ-టెండర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చూపిన ధరావత్తు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవచ్చున్నారు. లైసెన్స్ దారులు ఖాళీ స్థలములలో తాత్కాలిక షెడ్స్ వేసుకొని మాత్రమే వ్యాపారాలు నిర్వహించవచ్చున్నారు. ప్రతీ మూడేళ్లకు 30 శాతం అద్దెను పెంపుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఈ వేలంపాటలో పాల్గొనాలని ఈఓ వెంకటేశ్వరరావు కోరారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయానికి రూ.25 వేలు, విలువైన కూలర్లు బహుకరణ



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 20..** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి పొలమరశెట్టి సావిత్రి అత్తిలి,లక్ష్మీ నారాయణపురం, గ్రామానికి చెందిన పొలమశెట్టి సావిత్రి రూ.25 వేల రూపాయలు విలువచేసే కూలర్లు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు అందజేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ భక్తులకు ఎండకాలంలో చల్లని వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్లు తెలిపారు.

# రాష్ట్రపతి రోడ్డును సిసి రోడ్డుగా నిర్మించేందుకు ప్రణాళికలు

**- తణుకులో రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధికి మరింత కృషి - గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రోడ్లు అభివృద్ధి**

**- మరోసారి కూటమి హయాంలో మరింత అభివృద్ధి - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**



**తణుకు (మనసులో మాట) ఫిబ్రవరి 20..** తణుకు పట్టణంలోని ప్రధాన రహదారి అయిన రాష్ట్రపతి రోడ్డును సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రకటించారు. మహిళా కళాశాల నుంచి తేతలి వై జంక్షన్ వరకు ఈ రోడ్డు నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. గత నెల తణుకు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా మండల, పట్టణ కమిటీల సమావేశంలో చర్చించిన అంశాలపై శుక్రవారం ఎమ్మెల్యే రాధాకృష్ణ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా ఆయా వార్డుల్లో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని చెప్పారు. గత ఏడాది మార్చి 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తణుకు వచ్చిన సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రపతి రోడ్డు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. తణుకు పట్టణంలో గత 20 నెలలుగా జరిగిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో అవసరాలను తీర్చే విధంగా చర్చించి తణుకు పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ మెమొరండం అందించినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా తణుకు పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా రోడ్లు, డ్రైనేజీలు పునరుద్ధరించి మరింత ప్రయోజకరంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని అన్ని రోడ్లు సిమెంట్ రోడ్లు నిర్మించే విధంగా ముఖ్యంగా గత తెలుగుదేశం పార్టీ హయాంలో వేల్పూరు రోడ్డులో నరేంద్ర సెంటర్ నుంచి కప్పల వెంకన్న సెంటర్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. ప్రస్తుతం కప్పల వెంకన్న సెంటర్ నుంచి వీరనారాయణ థియేటర్ వరకు మొదటి దశలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ చౌక్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మించామని ప్రస్తుతం రైల్వే స్టేషన్ నుంచి రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో హైవే వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి డీఎల్కే రోడ్డు నిర్మాణానికి రూ. 3.60 కోట్లు మంజూరు అవుతున్నాయని తెలిపారు. తణుకు పట్టణంలోని ప్రధాన రోడ్లు సిమెంట్ రోడ్లుగా మార్చే విధంగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తణుకు పట్టణంలో మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రోడ్లు విస్తరించి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే రాధాకృష్ణ హామీ ఇచ్చారు. తణుకులోని సచివాలయ సిబ్బందితో కలిసి తణుకు పట్టణ కమిటీ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా వార్డుల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళిక చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే గతంలో అభివృద్ధి సాధ్యమైందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అలాంటి అభివృద్ధి మరోసారి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెలడించారు.

### సామాజిక, ఆర్థిక అసమానతల తొలగింపుకు

# ప్రభుత్వాలు పూనుకోవాలి

**- ప్రజా రిపబ్లిక్ కన్వీనర్ డివీవీయస్ వర్మ**



**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 20..** దేశంలో 75 శాతం సంపద కేవలం 10 శాతం మంది కుబేరుల దగ్గరే పోగుపడడం కారణంగా సమాజంలో అంతరాలు పెరిగి సామాజిక న్యాయం కొరవడుతుందని సామాజిక ఉద్యమనేత, ప్రజారిపబ్లిక్ కన్వీనర్ డివీవీయస్ వర్మ అన్నారు. సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకు ఎన్టీఆర్ పార్క్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అసమానతలు తొలగించి సామాజిక న్యాయం సాధించుకోవడానికి కార్పోరేట్ శక్తులపై,బడాపెట్టుబడి దారులపై సంపద పన్ను విధించాలన్నారు. అలా వచ్చిన సొమ్ముతో జాతీయ సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సంపద సృష్టి కర్తలైన శ్రమజీవులకు, పేదలకు, సామాన్యులకు వివిధ పద్ధతుల్లో పునః పంపిణి చేయాలన్నారు. దేశంలో 80 కోట్ల మందికి రేషన్ ఇస్తున్నారన్నారు. పేదరికం కారణంగా జబ్బుల బారినపడి చిన్న వయసులోనే ప్రతీఏటా వేలాదిమంది పౌష్టికాహార లోపంతో చనిపోతున్నారన్నారు. రేషన్ తో పాటు, పప్పు దినుసులు, నిత్యావసరాలు ఇవ్వాలన్నారు. పేరుకుపోతున్న అంతరాలు తొలగించడానికి ప్రజలను చైతన్యపరచి సామాజిక ఉద్యమాలకు పూనుకోవాలన్నారు. సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్షత రూపు మాపడంలో చిత్తశుద్ధి లేకపోవడం కారణంగానే అణగారిన వర్గాలు,మహిళల పట్ల దాడులు, అత్యచారాలు అధికమవుతున్నాయ న్నారు. రాజ్యాంగం చూపిన సమన్యాయం పక్కన పెట్టి స్వార్థ రాజకీయాలతో మతం, కులం పేరుతో విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వివక్ష, సామాజిక ఆర్థిక అసమానతలు అంతానికి బలమైన సామాజికోద్యమాలు నిర్మించాలన్నారు. సామాజిక ఉద్యమ నేత యస్. మనోరమ మాట్లాడుతూ భారత రాజ్యాంగ లక్ష్య సాధన సామాజిక న్యాయమన్నారు. అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ళయిన బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేరకపోవడం అన్యాయమన్నారు. సామాజిక న్యాయం అణగారిన వర్గాల నినాదం కావాలనన్నారు.

సామాజికోద్యమంలో ఐదు దశాబ్దాలకు పైగా నిర్విరామంగా కృషి చేస్తున్న డివీవీయస్ వర్మ, మనోరమ దంపతులను ఘనంగా సత్కరించారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈసభలో సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సామాజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షుడు పేరూరి మురళీ కుమార్, ఏఐటీయూసీ,సీపీఐ నాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు, పుట్టా అమ్మిరాజు,బండి సత్యనారాయణ,పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్,డివిఎన్ హనుమంతరావు,పతి రాజశేఖర్, మందుల ముత్తయ్య,కొంబత్తుల రవికుమార్, బొద్దాని మురళీకృష్ణ, బొద్దాని కృష్ణ కిషోర్, సారిపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల ప్రోత్సాహం చట్టరీత్యా నేరం..



**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 20:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో 'బాల్య వివాహ ముక్త భారత్' 100 రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ బుధవారం పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా నిరోధక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.సత్యనారాయణమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో సమాజం పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి దృష్టికి సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు

**- కోలంక సహకార సంఘం అధ్యక్షుడు నరసింహనాయుడు**



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 20..** సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకు వెళ్తానని కోలంక సహకార సంఘం అధ్యక్షుడు బొండా వెంకట నరసింహనాయుడు అన్నారు. శుక్రవారం తాళ్ళరేవు సహకార బ్యాంకు పరిధిలోగల ఆరు సొసైటీల ఉద్యోగులు కోలంక సహకార సంఘం అధ్యక్షుడు నరసింహనాయుడు కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు .ఈ సందర్భంగా నరసింహ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న సహకార సంఘాలు రైతులు, చిన్న వ్యాపారులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు కీలక సేవలు అందిస్తున్నాయనీ ఈ వ్యవస్థను బలోపేతం చేయడంలో సహకార సంఘ ఉద్యోగుల పాత్ర అపారమైనదన్నారు. అయితే, వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయనీ ఈ సమస్యలను మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లడం అత్యవసరంగా మారిందన్నారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కు ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే తక్కువ వేతనాలు లభిస్తున్నాయనీ సమాన పనికి సమాన వేతనం అనే సూత్రం ఇక్కడ అమలు కావడం లేదన్నారు. దీని వల్ల ఉద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతోం దన్నారు. చాలా సహకార సంఘాల్లో శాశ్వత నియామకాలు లేకపోవడం, కాంట్రాక్ట్ లేదా తాత్కాలిక నియామకాలే ఎక్కువగా ఉండడం వల్ల ఉద్యోగ భద్రత లేకుండా పోతోంది. భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంటోందన్నారు. సేవా నియమావళి స్పష్టంగా లేకపోవడం వల్ల పదోన్నతులు ఆలస్యమవుతున్నాయనీ ప్రతిభ, అనుభవం ఉన్నా అవకాశాలు లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో నిరుత్సాహం పెరుగుతోందన్నారు.



## రామాలయానికి వెండి కిరీటాలు అందజేత..

**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 20:** స్థానిక చింతావారి వీధిలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మి గణపతి సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయానికి నూతనంగా తయారు చేయించిన ఇత్తడి కిరీటాలను శుక్రవారం శాస్త్రోక్తంగా అలంకరించారు. చింతావారి వీధికి చెందిన యూనియన్ బ్యాంక్ ఉద్యోగి వంగలపూడి సత్యనారాయణ, వీర వెంకట మాధవి దంపతులు తమ కుమారులు వెంకట రవి రామ్, శ్రీనివాస్‌లతో కలిసి సుమారు 60 వేల రూపాయల వ్యయంతో ఈ కిరీటాలను స్వామి, అమ్మవార్లకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ నిర్వాహకులు దాత కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, డాక్టర్ కోరుమిల్లి సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, చింతా వెంకటేశ్వరరావు, గుండు బుల్లిరాజు, వానపల్లి రాము, దూళిపూడి భీమేశ్వరరావు, గెద్దమూరి శ్రీనివాస్, కోన చిన్నారావు, కొత్తపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుని గా పోనుగుపాటి శ్రీనివాస్



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 20..** బిజెపి సీనియర్ నాయకుడు పొనుగుపాటి శ్రీనివాస్ కొత్తపేట బిజెపి నాయకులను కార్యకర్తలను, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొనుగుపాటి శ్రీనివాస్ ని దుశ్శాలువాతో సత్కరించారు.. పాలూరి సత్యానందం మాట్లాడుతూ బిజెపి సీనియర్ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శ్రీనివాస్ ని ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ కి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, యువ నాయకులు కోటిపల్లి రఘురాం వేణుగోపాల్, ఆరెస్సెస్ బౌద్ధ ప్రముఖ్ తొగరు సీతారామాంజనేయులు, గంగారాం, అంజిబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమా కుక్కుటేశ్వరుని సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి..




**పిఠాపురం,( మనసులో మాట) ఫిబ్రవరి 20:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి టి. మాధవి దంపతులు పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి కనపర్తి నాగేశ్వరరావు, ఆలయ సహాయ కమిషనర్ జగన్మోహన్, ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణి కుమార్ లు ఆలయ మర్యాదలతో న్యాయమూర్తి దంపతులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి దంపతులు దత్తాత్రేయ స్వామి కుక్కుటేశ్వర స్వామి రాజరాజేశ్వరి దేవి, పురుహూతిక అమ్మవార్లను దర్శించుకుని విశేష పూజలు ఆచరించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసారు. ఆలయ విశిష్టత తెలిపే చిత్రపటాన్ని న్యాయమూర్తి దంపతులకు ఈవో అందజేశారు.

## కాకినాడ జిల్లాలో ఉద్యోగుల పీజీఆర్ఎస్ కు 11 అర్జీలు..



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 20..** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలపై 11 అర్జీలు అందాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 21 ఫిబ్రవరి 2026


ఇద్దరు ఎమ్మెల్యేలకు బలిజ సంఘం తరపున

# కృతజ్ఞతలు



**పలమనేరు ఫిబ్రవరి 20( మనసులో మాట ):** పలమనేరు పట్టణంలోని గంగమ్మ తోపులో ఉన్న బలిజ బాస్ భవనం నందు శుక్రవారం విలేకరుల సమావేశాన్ని బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్, బాస్ అధ్యక్షులు రూపేష్, జిల్లేడు అరుణ్ కుమార్,నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మొన్నటి రోజు రాజధాని అమరావతిలో ఉన్న అసెంబ్లీ సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, నిన్నటి రోజు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అయితే నేమి శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారకంగా జరపడానికి అవకాశం కల్పించాలని అభ్యర్థన చేసినారు.దానికిగాను అసెంబ్లీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సానుకూలంగా స్పందించారు. ఇందుకు గాను పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి,ఆర్డీవో భవాని గారికి వినతి పత్రం ఇవ్వనన్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో పలమనేరు బాస్ తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాస్ గౌరవ అధ్యక్షులు, మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్, బాస్ ప్రెసిడెంట్ వి .ఎమ్ రూపేష్, జిల్లేడు అరుణ్, దైవప్రసాద్,కోటి,శ్రీధర్, చెంచు రెడ్డి,డాక్టర్ జనార్దన్, ముని రాజా, హేమంత్, నరేష్,గణేష్, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగుకు సిద్ధం కండి




**పెనుమూరు, ఫిబ్రవరి 20 (మనసులో మాట):** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పంట పొలాల్లో నవధాన్యాల సాగుకు సిద్ధం కావాలని ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారి మహేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో చిత్తూరు డివిజన్ 5 మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వేసవి వస్తున్న దృస్త్యా ఖాళీగా ఉన్న భూముల్లో పీఎండిఎస్, ఆర్డీఎస్, నవధాన్యాల సాగు చేపట్టాలని సూచించారు. ఇందుకు కావలసిన విత్తనాల సేకరణ ఎలా చేయాలి? ఏ ఏ విత్తనాలు చేయాలి? ఎంత మోతాదులో చేయాలి? కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. 20 నుంచి 30 రకాలు విత్తనాలు సేకరించి రైతులకు అందించి ప్రతి ఒక్క రైతు నవధాన్యాలు సాగు చేసేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం కషాయాలు ద్రావణాలు తయారు చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా విత్తన గుళికలు ఎలా తయారు చేయాలో ప్రత్యక్షంగా చేసి అవగాహన కల్పించారు. ఏ ఏ విత్తనాలు ఎలా చేయాలి? ఏ విత్తనాలు చేయకూడదు అని సిబ్బందికి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు హనుమంతు, లక్ష్మి, మురళి సురేష్, భారతి, బాలకృష్ణ, ధనలక్ష్మి, మేరీ హరికృష్ణా రెడ్డి, గౌతమి, వెంకటేష్ భాస్కర్ అనిలమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా సురేంద్ర ఎంపిక



**పలమనేరు ఫిబ్రవరి 20( మనసులో మాట ) :** మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గుండా సురేంద్ర ను నియమించినట్లు వారు తెలిపారు. ఈ పదవి వచ్చిన శుభ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గుండా సురేంద్రకు, రాష్ట్ర ఎస్టి సెల్ సంయుక్త కార్యదర్శి, పలమనేరు మున్సిపాలిటీ13వ వార్డు కౌన్సిలర్ కే యం నాగరాజు గుండా సురేంద్రకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రిషి విద్యాలయలో మహాశివరాత్రి సెలవుల్లో 'నో ఫోన్ ఛాలెంజ్' విజేతలకు బహుమతులు



**ధర్మవరం ఫిబ్రవరి 20 (మనసులో మాట)..** పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా ఇచ్చిన మూడు రోజుల సెలవుల్లో రిషి విద్యాలయ పూర్వ శిశు నుండి 7 వ తరగతి వరకు విద్యార్థులకు 'నో ఫోన్ ఛాలెంజ్' నిర్వహించబడింది అని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు రోజుల పాటు మొబైల్ వినియోగం చేయకుండా స్వీయ నియంత్రణతో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

సెలవులను సద్వినియోగం చేసుకుని సవాల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విజేతలను ప్రశంసించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ మొబైల్ వినియోగంపై నియంత్రణ అవసరాన్ని వివరించారు. సీఏఓ రవీంద్ర ఆత్మనిగ్రహం, సమయపాలన ప్రాముఖ్యతను తెలియజేశారు.

వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఏఓ రంగారెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తల్లిదండ్రుల సహకారం ముఖ్యపాత్ర పోషించింది అని, తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేశారు.



# మహా సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి

పలమనేరు ఫిబ్రవరి 20 ( మనసులో మాట):పలమనేరు శ్రీ భూనీల కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థాన మహా సంప్రోక్షణ పూజల్లో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన నూతన విమాన గోపుర రాజగోపుర మహా కుంభాభిషేక మరియు స్వామి వారి నవీకరణ జీర్ణోద్ధారణ,అష్ట బంధన పూజల్లో ఆమె పాల్గొన్నారు. స్వామి వారి దర్శన అనంతరం ఆలయ కమిటీ, అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ పూజల్లో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్. వి. బాలాజీ, సత్యప్రకాష్, శంకర, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పూజలు నిర్వహించిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం ఫిబ్రవరి 20 (మనసులో మాట) మండల పరిధిలోని మల్లాకాలువ గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణంతో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఆలయం నిర్మిస్తున్నారని.. ఇది మంచి పరిణామమన్నారు. గ్రామాల్లో ఉత్సవాలు, జాతరలు అందరి ఐక్యతకు చిహ్నంగా ఉంటాయన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈప్రాంత ప్రజలపై ఉండాలని.. పాడిపంటలతో రైతులంతా సంతోషంగా ఉండాలని శ్రీరామ్ ఆకాంక్షించారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండా

# కర్ణాటక మద్యం

## నాటు సారా విక్రయించరాదు - ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య



ధర్మవరం ఫిబ్రవరి 20 (మనసులో మాట) ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యము కానీ నాటు సారాగాని అక్రమంగా విక్రయించరాదని అలా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. అనంతరం

ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి బాటిల్ ను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలి అని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేయాలి అని, ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాత నేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. అదేవిధంగా ప్రతి షాప్ లో ఎమ్మార్పీ రెట్లను పక్కాగా అమలు చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ శ్రీరామ్ , ఎక్సైజ్ సీఐ చంద్రమని, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం

**పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతా..**

**• కరాటే కల్యాణి స్పష్టీకరణ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం.. పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతానని కరాటే కళ్యాణి స్పష్టీకరించారు. హిందూ దేవుళ్లనే కాకుండా.. భారతదేశ ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా తెలుగు యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేశ్ వ్యాఖ్యలు చేశారని ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్వేశ్ లాంటి వారిని ఉపేక్షించకూడదని హెచ్చరించారు. ఫాలోవర్స్ ఉంటే ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుందని అనుకుంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. హిందూ దేవుళ్లను కించపరిచినందుకే అన్వేశ్‌పై కేసు పెట్టామని.. తమ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని కరాటే కల్యాణి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. అన్వేశ్ జీరోకు వచ్చారని.. ఎక్కడ స్టార్ట్ అయ్యారో.. అక్కడికే రావాలన్నది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. అన్వేశ్‌లో మేకపోతు గాంభీర్యం కనిపిస్తోందని విమర్శించారు. యూట్యూబ్ పోతే పుట్టు లేదన్న భయం అతనికి పట్టుకుందని కరాటే కల్యాణి ఎద్దేవా చేశారు. ఇన్‌స్టాగ్రామ్ బ్యాన్ అయ్యాక బుర్ర లేకుండా అతను మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అన్వేశ్ మానసిక స్థితి కూడా బాగోలేదని చెప్పుకొచ్చారు. అన్వేశ్ పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు తన పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. అన్వేశ్‌ను భారతదేశం రప్పించడమే తమ లక్ష్యమని కరాటే కల్యాణి పేర్కొన్నారు.




# ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ

- ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
- పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
- దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి
- కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల

**కామారెడ్డి, ఫిబ్రవరి 20:** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖలతో పాటు హిందుస్తాన్ యూనిలివర్‌లిమిటెడ్‌ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ తోటల కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతు సింగిరెడ్డి బలరాం వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడారు. సాంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగు ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో సాగు విస్తరణకు రూ. 456 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన కర్మాగారం త్వరలో అందుబాటులోకి రానుందని చెప్పారు. ఆయిల్ పామ్ పంట నాలుగేళ్లలో దిగుబడి ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఎకరాకు రూ. 51,000 సబ్సిడీ అందిస్తున్నామని, మొక్కలు, ఎరువులు, చుక్కల నీటి సదుపాయం రాయితీపై ఇస్తున్నామని తెలిపారు. ఎకరానికి సంవత్సరానికి రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేని పంట ఇదేనని వివరించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు. హిందుస్తాన్‌యూనిలివర్ లిమిటెడ్‌ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడుతూ సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. చుక్కల నీటి సదుపాయానికి అదనంగా రూ. 5,000 ప్రోత్సాహకం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

**మెదక్, ఫిబ్రవరి 20:** జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

# గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

**నోడల్ అధికారుల నియామకానికి ప్రభుత్వం ఆదేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 20:** గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే నోడల్ అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆకస్మిక సందర్శనలతో పాటూ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. తనిఖీ నివేదికలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అధికారులు తీసుకున్న చర్యల వివరాలు వెంటనే తెలియజేయాలని హుకుం జారీ చేసింది. ప్రతి నెలా 5వ తేదీలోపు నివేదిక సమర్పణని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# గ్లోబల్ లీడర్ భారత్ కావాలి

## ఏఐ విప్లవానికి హైదరాబాద్ వార్ రూమ్

**కేంద్రంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి**

**మానవ మేధస్సుకు ఏఐ సవాల్.. ▪ అవకాశాలను అందుకుందాం**

**ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**



"గతంలో పారిశ్రామిక విప్లవం, సాఫ్ట్‌వేర్ విప్లవాలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో, ఇప్పుడు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విప్లవం కూడా అదే స్థాయిలో మానవ పరిణామ క్రమాన్ని మలుపు తిప్పబోతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐ రంగంలో భారత్ ప్రపంచ నాయకత్వం వహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు."

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్ల వం నడుస్తోందని, అందులో భాగమే ఏ ఐ విప్లవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసా యం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్క రణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వ యంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 :** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్‌ఐఆ÷-కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ÷ూబోయే ఎస్‌ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.





# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

**హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

**కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.



# సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

**గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి**

**క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి 20:** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు. ఇకపోతే సీఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ కార్యక్రమం సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అ÷-లథెట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన అథ్లెట్స్ ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. వివిధ అ÷-లథెట్స్ లో మెడల్స్ సాధించి భారత, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అథ్లెట్స్ ను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

# దేవాదుల మోటర్లు ఆపి రైతులపై పగబట్టారా?

- గోదావరిలో నీరున్నా పొలాలకు ఎందుకు ఇవ్వరు?
- 10 రోజులుగా ఆగిన మోటర్లు.. ఎండిపోతున్న 60 వేల ఎకరాల పంటలు
- రైతు భరోసాపై సీఎం రేవంత్‌కు హరీష్‌రావు సూటి ప్రశ్న



**వరంగల్, ఫిబ్రవరి 20:** అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ధ్వజమెత్తారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం పగబట్టినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించిన ఆయన, దేవన్నపేట పంప్‌హౌస్ వద్ద ఆగిపోయిన దేవాదుల మోటర్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా, దేవన్నపేటలో మూడు మోటర్లు పది రోజులుగా ఎందుకు పనిచేయడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. “గతంలో మంత్రులు వచ్చి మోటర్లు ప్రారంభిస్తామని ఫోజులిచ్చి వెళ్లారు తప్ప, ఇప్పటికీ అవి తిరగడం లేదు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారు. దీనివల్ల 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది“ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల థర్డ్ ఫేస్ పనులు పూర్తి చేసి, ఆయకట్టును 3.17 లక్షల ఎకరాలకు పెంచామని, కానీ కాంగ్రెస్ వచ్చాక కనీసం పైసా ఖర్చు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతు భరోసా నిధుల విడుదలపై ప్రభుత్వం చేస్తున్న తాత్సారాన్ని హరీష్ రావు తప్పుపట్టారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే 17వ తేదీన రైతు బంధు (రైతు భరోసా) ఇస్తామని చెప్పి, నేడు 20వ తేదీ వచ్చినా ఎందుకు నిధులు వేయలేదని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. “రైతు బంధు ఎప్పుడు ఇస్తారు? నాట్లు వేసేటప్పుడా లేక కోతలు జరిగేటప్పుడా? బడా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ల కోసం రూ. 20 వేల కోట్ల బకాయిలు చెల్లించిన సర్కార్‌కు, రైతులకు వేయడానికి డబ్బులు లేవా?“ అని ఆయన నిలదీశారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని చెప్పిన మంత్రులు ఇప్పుడు ఎక్కడికి పోయారని హరీష్ రావు ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రూ. 7,300 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రూ. 100 కోట్లు కూడా ఖర్చు చేయడం లేదని విమర్శించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్ ఉండాలి

**సిద్దిపేట, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు హామీలు అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులు దాటినా ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా చెల్లించలేదని ఆరోపించారు. రాబోయే బడ్జెట్‌లో మహిళలకు, పింఛన్ దారులకు నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. విద్యార్థులకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ చదువులకుగాను ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లు అమలు కాలేదని విమర్శించారు. రైతులకు ఏటా ఆర్థిక సాయం, పంటల బీమా, బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ ఆదర్శం

- 'తెలంగాణ రైజింగ్-2047'లో ట్రాన్స్‌ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ
- కృత్రిమ మేధ ప్రజలకు చేరువ కావాలి
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 :** ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్: ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి అన్నారు. తెలంగాణలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడెన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వెల్లువ వల్ల ఎదురయ్యే సవాళ్లను, అది తీసుకువచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందే సంసిద్ధమైంది. దానికి తగ్గట్టుగా సాఫ్ట్ వేర్ నిపుణుల నైపుణ్యాలు పెంచే కార్యక్రమాలు ప్రారంభించాం. ఇదిలావుంటే ఏఐతో ఉద్యోగ విధుల్లో గణనీయమైన మార్పులు వస్తాయి. అందుకు అవసరమైన సన్నధను మొదలు పెట్టింది మా ప్రభుత్వమే.ఏఐ పరిశోధన కేంద్రాలు, అప్లికేషన్లు, సేవల వల్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. యువత దీనిని అందిపుచ్చుకోవాలి.యువత, వృత్తి నిపుణులు మరింత సృజనాత్మక బాధ్యతలు చేపట్టేందుకు ఏఐ అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది.స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ అనేది రెండేళ్లుగా మేం మంత్రంలా జపిస్తున్నాం.ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఏఐ వినియోగం వల్ల లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెరుగుతుంది. దుర్వినియోగానికి ద్వారాలను మూసివేస్తుంది. ఇందుకు అవసరమైన అప్లికేషన్లను రూపొందించడం, నూతన ఆవిష్కరణలను చేపట్టేందుకు గ్లోబల్ టెక్ కంపెనీలు ముందుకు రావాలని అన్నారు. కృత్రిమ మేధ ఫలాలను ప్రజలందరి వద్దకు చేర్చేందుకు ప్రతి గ్రామానికి ఇంర్నెట్ కనెక్టివిటీని అందించే బృహత్తర యజ్ఞం ఇప్పటికే మొదలైంది. టీ-ఫైబర్ ప్రతి గ్రామాన్ని ప్రపంచంతో కనెక్ట్ చేసేందుకు రెండేళ్లుగా శ్రమిస్తోంది. ఏఐ ఓ గేమ్ ఛేంజర్. దాన్ని మచ్చిక చేసుకోవాలి. మన నైపుణ్యాలకు పదును పెట్టుకుని దానిని నియంత్రణలోకి తెచ్చుకోవాలి. పెట్టుబడులకు తెలంగాణా స్వర్గధామం లాంటిది. కొత్తదనానికి రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతూ ఉంటోంది.దీనికి అనుకూలమైన ఎకోసిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేశాం. నిరంతర విద్యుత్తు సరఫరా, స్థిరమైన విధానాలు అమలు చేస్తున్నాం అని వివరించారు.

# వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

**డీపీఆర్వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 :** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డీపీఆర్వోలను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ పక్రియ విధి విధానాలపై డీపీఆర్వోలకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిఓ నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డీపీఆర్వోలకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ పక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

# విజేతలకు కలెక్టర్ అభినందనలు

- రాష్ట్ర స్థాయి క్రీడల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ
- కలెక్టరేట్‌లో విద్యార్థుల ఘన సత్కారం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా కీర్తిని చాటిన విద్యార్థులను శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆయన కలిశారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని దోమలగూడ శారీరక విద్యా కళాశాలలో జరిగిన పోటీల్లో జిల్లా నుంచి 20 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారని కలెక్టర్ తెలిపారు.

### మెరిసిన జిల్లా విద్యార్థులు

జూలపల్లి మండలానికి చెందిన బడుగు సందీప్ ప్రథమ బహుమతి సాధించగా, కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎడునూరి పౌర్ణమి చెస్ పోటీలో మొదటి స్థానంలో నిలిచారు. రొంపికుంట ఉన్నత పాఠశాల విద్యార్థి కటకం శ్రీరామ్ చరణ్ పరుగు పందెంలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఆయన మ్యూజికల్ చైర్ వంటి విభాగాల్లోనూ ద్వితీయ బహుమతులు సాధించి ప్రశంసలు అందుకున్నారు. విజేతలను కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి శారద కొనియాడారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఐఈ కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై రైతుల ఫిర్యాదు

**జంగరాయి వాగుల నుంచి జోరుగా ఇసుక దోపిడీ**

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ రవాణా**

**పంట పొలాలు గోతులుగా మారుతున్నాయని ఆవేదన**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి, చందాపూర్ గ్రామ శివారు వాగుల నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని కోరుతూ శుక్రవారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో కొందరు వ్యక్తులు అనుమతులు పొంది, విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా సాగుతున్న తవ్వకాల వల్ల పంట పొలాలు గోతులుగా మారుతున్నాయని రైతులు ఆరోపించారు. ఒక ట్రిప్పు పేరుతో అనుమతి తీసుకుని, పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇతర గ్రామాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని, అధికారులు స్పందించి ఇసుక రవాణాను నియంత్రించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బాధిత రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు నిరంతర ఆదాయం

**జగిత్యాల జిల్లా వెంగలాపూర్‌లో అవగాహన సదస్సు**

**వరి కంటే ఆయిల్ పామ్ సాగే మేలన్న అధికారి అర్చన**



**గొల్లపల్లి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామంలో ఉద్యానవన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మూడేళ్ల నుంచే దిగుబడి ప్రారంభమై ముప్పై ఏళ్ల వరకు ఆదాయం వస్తుందన్నారు. వరి సాగుతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల ఈ తోటలకు నష్టం ఉండదని, కోతుల బెడద కూడా అసలే ఉండదని వివరించారు. ప్రభుత్వం మొక్కలపై 90 శాతం రాయితీ కల్పిస్తూ కేవలం 20 రూపాయలకే అందజేస్తోందని, డ్రిప్ పై 100 శాతం వరకు సబ్సిడీ అందుతుందని తెలిపారు. దీనికి తోడు ఎకరానికి ఏటా 4,200 రూపాయల చొప్పున నాలుగేళ్ల పాటు సాగు ఖర్చులు కూడా ప్రభుత్వం అందజేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కంపెనీ గెలలను కొనుగోలు చేస్తుందని, మార్కెటింగ్ విషయంలో రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి రాంరెడ్డి, ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ, కంపెనీ ప్రతినిధి సంజీవ్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**లాప్రోస్కోప్ పద్ధతిలో మహిళకు అత్యవసర ఆపరేషన్**

**కడుపునొప్పికి కారణమైన డెర్మాయిడ్ సిస్ట్ తొలగింపు**

**వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

పెద్దపల్లి పట్టణానికి చెందిన 33 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక ఆమెకు పరీక్షలు నిర్వహించి, ఎడమ వైపు అండాశయంలో డెర్మాయిడ్ సిస్ట్ ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే అత్యవసర శస్త్రచికిత్సను ప్రారంభించింది. అధునాతన లాప్రోస్కోప్ పద్ధతి ద్వారా ఆ సిస్ట్‌ను సురక్షితంగా తొలగించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సర్జరీ చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం, టూ డీ ఎకో, యూరాలజీ, కంటి, ఆర్థో, ఫిజియోథెరపీ, ప్రసూతి తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సేవల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు.

# లింగారెడ్డిపేట్‌లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**ఉపాధి హామీ నిధులతో భవన నిర్మాణం**

**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత**

**పనులను ప్రారంభించిన సర్పంచ్ పెంటా గౌడ్**



**తూప్రాన్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామంలో శుక్రవారం మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ శివగోని పెంటా గౌడ్ ఈ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని గాంధీ విగ్రహం సమీపంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి, సాధికారతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, సమావేశాలకు ఈ నూతన భవనం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ మధు, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉపసర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు హాజరయ్యారు. యువజన నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్ చారి, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు.



# నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు

- రాంపూర్‌లో ఘనంగా బోనాల ఊరేగింపు
- శివసత్తుల పూనకాలు - డప్పు చప్పుల హోరు
- గ్రామ క్షేమం కోసం సర్పంచ్ ప్రత్యేక పూజలు



**కొల్చారం, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. రాంపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఈ వేడుకలను నిర్వహించారు. పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజు నిర్వహించిన ఈ బోనాల ఊరేగింపులో గ్రామ మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వైభవంగా సాగిన ఊరేగింపు

గ్రామ వీధుల్లో డప్పు చప్పుళ్లు, శివసత్తుల ఆటపాటలు, శబ్ద యంత్రాల సంగీతంతో ఊరేగింపు కోలాహలంగా సాగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను తలపై మోస్తూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సర్పంచ్ సంగమేశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేదల కొంగుబంగారంగా వెలుగొందుతున్న అమ్మవార్ల కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

### పాడిపంటలు బాగుండాలని ఆకాంక్ష

గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. దైవకృపతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం, జంగిటి కృష్ణ, ఆకుల రాజు, ఆకుల మధు, ప్రశాంత్, పవన్, రవి ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థుల సేవా గుణం.. పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**తూప్రాన్ గురుకుల విద్యార్థులకు అండగా నిలిచిన యువత**

**ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**



**తూప్రాన్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని టోల్ గేట్ వద్ద గల ప్రభుత్వ బాలుర గురుకుల కళాశాలలో ఓయూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పేద విద్యార్థులకు తమ వంతు సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. సుహాసిని రెడ్డి చేతుల మీదుగా ఈ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదువుతున్న ఓయూ విద్యార్థులు సామాజిక బాధ్యతతో స్పందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థులు భీమరి సాయి సమ్మర్, గణేష్ తో పాటు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఈటల రాజేందర్‌కు ఘన సత్కారం

**హయత్ నగర్ అభివృద్ధికి సహకరించినందుకు ధన్యవాదాలు**

**పార్లమెంట్ సభ్యులను కలిసిన మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి**

**కోట్ల రూపాయల నిధుల మంజూరుపై హర్షం**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈటల నివాసంలో ఆయనను ఆత్మీయంగా సత్కరించి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. హయత్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతుల కల్పనలో ఆయన సహకారం ఎంతో కీలకమని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందిస్తూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఈటల అని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా హయత్ నగర్ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# కిన్నెర మొగులయ్యకు ఘన సన్మానం

**గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా అభినందనలు**

**శాలువాతో సత్కరించిన వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్**

**కళారంగంలో మొగులయ్య కృషి అజరామరం**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప కళాకారుడు, పద్మశ్రీ దర్శనం మొగులయ్యను వనస్థలిపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్ టి. మహేశ్ గౌడ్ ఘనంగా సన్మానించారు. మొగులయ్యకు ఇటీవల గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మహేశ్ గౌడ్ తన కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

**రాష్ట్రానికి గర్వకారణం**

ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్య కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. కళారంగంలో ఆయన సాధించిన ఈ విజయం రాష్ట్రానికి, దేశానికి ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అరుదైన కిన్నెర కళను కాపాడుతున్న మొగులయ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మొగులయ్య అభిమానులు పాల్గొన్నారు.

# ప్యాలమద్దిలో మహిళా రైతుల విజయోత్సవం

**ఐదేళ్ల సేంద్రియ వ్యవసాయ ప్రస్థానం పూర్తి**

**ముగ్గురు ఆదర్శ రైతులకు ప్రత్యేక సన్మానం**

**నేడు ప్యాలమద్దిలో రైతు సేవల కంపెనీ సమావేశం**

**కొడంగల్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా కొడంగల్ రైతు సేవల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ప్యాలమద్ది గ్రామ శివారులో మహిళా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. గత ఐదేళ్లుగా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేపడుతున్న మహిళా రైతులు తమ ఐదేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ప్యాలమద్ది సమీపంలోని సంస్థ సొంత కార్యాలయంలో ఉదయం పదకొండు గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ ఐదేళ్ల కాలంలో సేంద్రియ సాగులో సాధించిన పురోగతి, మహిళా రైతులు సాధించిన లాభాలపై ఈ సమావేశంలో సమగ్రంగా వివరించనున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ మహిళా రైతులుగా ఎంపికైన ముగ్గురిని సంస్థ తరపున ఘనంగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు వందల మంది మహిళా రైతులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. సీజీఐ, ఏఎల్ సంస్థల ప్రతినిధులతో పాటు కాడ ప్రతినిధులు, ముఖ్య అతిథులు, సంస్థ సభ్యులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. సేంద్రియ సాగును మరింత విస్తరించడమే లక్ష్యంగా ఈ సదస్సు కొనసాగుతుందని పేర్కొన్నారు.

# మద్రాస్ ఫిల్టర్ కాఫీని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- హయత్ నగర్ ఇంజాపూర్ ప్రధాన రహదారిపై కొత్త కేంద్రం ఏర్పాటు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- యువత స్వయం ఉపాధి దిశగా రావడం అభినందనీయం






**ఎల్బీనగర్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

హయత్ నగర్ ఇంజాపూర్ ప్రధాన రోడ్డు మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేంద్రాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. యువ పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. హయత్ నగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్త వ్యాపార సంస్థలు రావడం శుభపరిణామన్నారు. మద్రాస్ ఫిల్టర్ కాఫీ నిర్వాహకులు కౌశిక్, శివ కుమార్, సాయి కుమార్ లకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు కూడా స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, నక్క రవీందర్ గౌడ్, భాస్కర్ సాగర్, పరంధ రమేష్, సంఘీ అశోక్ పాల్గొన్నారు. తమ పిలుపు మేరకు విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల ఆకలి తీర్చడం అభినందనీయం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- రంజాన్ మాసంలో 250 మందికి నిత్యావసరాల పంపిణీ
- బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- పేదలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట, జాంగీర్ నగర్ కాలనీలో ఉన్న అల్ ఫిర్దోస్ మసీదులో బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**సేవా దృక్పథం గొప్పది**

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సుమారు 250 మందికి నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఇందుకు చొరవ చూపిన బిస్మిల్లా వెల్ఫేర్ సర్వీసెస్ వ్యవస్థాపకులు అంజాద్ ఖాన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు సహాయం చేయడంలోనే అసలైన మానవత్వం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డితో పాటు కైసర్, నవీద్, ముక్తార్, హకాని, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు. నిత్యావసరాలు అందుకున్న పేద ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవసాయ యాంత్రీకరణతోనే అన్నదాతకు మేలు

**స్టేషన్ ఘనపూర్‌లో సబ్సిడీ పనిముట్ల పంపిణీ**

**50 శాతం రాయితీతో రైతులకు ఆధునిక యంత్రాలు**

**ముఖ్య అతిథులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జిల్లాలో 3,320 యూనిట్ల మంజూరు: కలెక్టర్ రిజ్వాన్ భాషా**

**స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

రైతులపై ఆర్థిక భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు రోటవేటర్లు, బేయిలర్లు వంటి యంత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళా సంఘాలకు రాయితీపై అందించిన చేపల విక్రయ మొబైల్ వాహనాన్ని ప్రారంభించారు.

**రైతుల ఆత్మగౌరవమే ముఖ్యం: ఎంపీ కావ్య**

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సాగునీరు, రాయితీపై పనిముట్లు, మద్దతు ధర, రైతు భరోసా వంటి పథకాల ద్వారా అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని వివరించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లోనే పనిముట్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**యాంత్రీకరణతో పెట్టుబడి భారం తగ్గుతుంది: ఎమ్మెల్యే శ్రీహరి**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు యాంత్రీకరణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే ఈ పంపిణీ చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం వచ్చినా మొదట మన నియోజకవర్గంలోనే ప్రారంభించుకుంటున్నామని గుర్తు చేశారు. 50 శాతం సబ్సిడీతో పనిముట్లు అందిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్నవడ్లకు బోనస్, రైతు భరోసా నిధులు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు.

**మార్చి లోపు దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ.. జిల్లాకు మొత్తం 3,320 యూనిట్లు మంజూరు కాగా, ఒక్క ఘనపూర్ నియోజకవర్గానికే 1,600 యూనిట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మార్చి లోపు ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డబ్బు చెల్లించిన 15 రోజుల్లోనే పనిముట్లు అందుతాయని తెలిపారు.



# అమరవీరుడు సిరిపురం యాదయ్యకు ఘన నివాళులు

**యాదయ్య 16వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు**

**తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ అంజలి**

**అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పెట్రోల్ పోసుకుని ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు సిరిపురం యాదయ్య 16వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట చౌరస్తాలో ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ అక్కడ ఉన్న యాదయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**త్యాగం చిరస్మరణీయం**

ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన యాదయ్య వంటి వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో వారి త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమ నాయకులు కొంతం యాదిరెడ్డి, గోర స్వామి సుందర్ గౌడ్, కారింగుల నరేందర్ గౌడ్, జానకి రెడ్డితో పాటు ఇతర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. వీరందరూ యాదయ్య విగ్రహం వద్ద నిశ్శబ్దంగా నిలబడి నివాళులు అర్పించారు.

# పార్కిన్సన్ వ్యాధికి ఆధునిక చికిత్స

మందులు పనిచేయని దశలో డీబీఎస్ కీలకం



## విద్యుత్ సంకేతాల ద్వారా మెదడు పనితీరు మెరుగు

## రోగులకు దీర్ఘకాలిక ఉపశమనం కల్పిస్తున్న వైద్యులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

పార్కిన్సన్ వ్యాధి చికిత్సలో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) ఒక గొప్ప వైద్య పురోగతిగా నిలుస్తోందని న్యూరాలజీ నిపుణులు తెలిపారు. వ్యాధి ప్రారంభ దశలో లక్షణాలను మందులతో అరికట్టవచ్చని, కానీ వ్యాధి ముదిరిన కొద్దీ మందుల ప్రభావం తగ్గుతుందని వారు వివరించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో డీబీఎస్ చికిత్స రోగులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

### చికిత్స విధానం ఇలా..

ఈ పద్ధతిలో మెదడులోని కొన్ని భాగాల్లో సూక్ష్మ ఎలక్ట్రోడ్లను అమరుస్తారు. వీటిని ఛాతీ దగ్గర ఉండే ఒక చిన్న పరికరంతో కలుపుతారు. ఆ పరికరం నుంచి వచ్చే విద్యుత్ సంకేతాలు మెదడుకు చేరుతాయి. దీనివల్ల చేతుల వణుకు, శరీరం బిగుసుకుపోవడం, నడకలో ఇబ్బందులు వంటి సమస్యలు గణనీయంగా తగ్గుతాయి. రోగి అవసరాలను బట్టి ఈ విద్యుత్ సంకేతాల తీవ్రతను మార్చుకునే సౌకర్యం కూడా ఉంది. న్యూరాలజీ వైద్యులు రాజేష్ అలుగు మాట్లాడుతూ.. ఈ ఆధునిక చికిత్సపై ప్రజల్లో అవగాహన పెరగాలని కోరారు. ఎంఆర్జీఎఫ్‌యూఎస్ వంటి కొత్త పద్ధతులు వచ్చినా, డీబీఎస్ ద్వారా దీర్ఘకాలిక భద్రత ఉంటుందని అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయని తెలిపారు. మందులు ప్రభావం చూపని రోగులు వైద్యుల సలహాతో ఈ చికిత్సను ఎంచుకోవడం ఉత్తమమని సూచించారు.



# పార్టీ ఫిరాయింపులపై ద్వంద్వ ప్రమాణాలు

## వాట్సాప్ సందేశాలు చట్టపరమైన నోటీసులు కావు

## పది మంది ఎమ్మెల్యేల చేరికపై ఎందుకు మౌనం?

## కాంగ్రెస్ తీరుపై శ్రీకాంత్ గౌడ్ ధ్వజం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

పార్టీ ఫిరాయింపులు, అనర్హత వేటు వంటి అంశాల గురించి మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది గడిల శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను ఆయన తీవ్రంగా ఖండించారు.

### ఎమ్మెల్యేల విషయంలో ఒకలా.. కౌన్సిలర్ విషయంలో మరోలా?

పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బహిరంగంగానే కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ, వారు పార్టీ మారలేదని చెబుతూ అసెంబ్లీ స్పీకర్ వారిని అనర్హులుగా ప్రకటించకపోవడం గమనార్హం అని శ్రీకాంత్ గౌడ్ గుర్తు చేశారు. అక్కడ అంత మంది ఎమ్మెల్యేల విషయంలో మౌనంగా ఉండి, ఇప్పుడు ఒక మున్సిపల్ కౌన్సిలర్ మీద అనర్హత వేటు వేయాలని చూడటం అన్యాయమని మండిపడ్డారు. ఇది దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని ఎద్దేవా చేశారు. అనైతిక పద్ధతులతో గెలిచిన కాంగ్రెస్ ఇప్పుడు నైతికత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

### వాట్సాప్ విప్ చట్టబద్ధం కాదు

మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో పార్టీ విప్ ఉల్లంఘన జరిగిందంటూ కాంగ్రెస్ చేస్తున్న వాదనను ఆయన కొట్టిపారేశారు. కేవలం వాట్సాప్ ద్వారా సమాచారం పంపడం, అందులో బ్లూ టిక్స్ కనిపించడాన్ని చట్టబద్ధమైన నోటీసుగా పరిగణించలేమన్నారు. అనర్హత వేటు వేయడం అనేది ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతినిధి హక్కులను రద్దు చేసే తీవ్రమైన చర్య అని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-రెండొందల పంతొమ్మిది కి తోడు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు.

### నిరూపణ భారం ఫిర్యాదుదారులదే

వాట్సాప్ స్క్రీన్‌షాట్లు వంటి ఎలక్ట్రానిక్ ఆధారాలకు భారత సాక్ష్యాధార చట్టం సెక్షన్ అరవై ఐదు బి ప్రకారం కచ్చితమైన ధ్రువీకరణ ఉండాలని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. విప్ చట్టబద్ధంగా జారీ అయిందా, అది సరైన విధానంలో చేరిందా అనే అంశాలను ఫిర్యాదు చేసిన వారే నిరూపించాల్సి ఉంటుందన్నారు. చట్ట పరిపాలన, న్యాయ ప్రక్రియల పరిరక్షణ కోసమే తాను ఈ విషయాలను లేవనెత్తుతున్నట్లు ఆయన వివరించారు.

# వంగిన విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

## సంగారెడ్డి బైపాస్ రోడ్డులో అస్తవ్యస్తంగా స్తంభం

## ప్రాణనష్టం జరిగే ముందే స్పందించాలని డిమాండ్

## అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఎన్ఐసీ కార్యాలయ సమీపంలో ఉన్న ఒక విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఒకవైపు బాగా వంగిపోయి ఉండటంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రధాన మార్గం గుండా ప్రతిరోజూ వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### తక్షణమే మార్చాలని విజ్ఞప్తి

చాలా కాలం క్రితం ఏర్పాటు చేసిన ఈ పాత స్తంభం ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. ఒకవేళ ఇది కూలితే భారీ ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగే ముప్పు ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అపశ్రుతి జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ఆ పాత స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని శుక్రవారం స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేశారు.



# మంచిర్యాల కార్పొరేటర్లకు టీఎన్జీవోల సన్మానం

## తొలి కార్పొరేటర్లుగా గెలిచిన గోపాల్ రావు, హరికృష్ణలకు సత్కారం

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ల హామీ

## ప్రేమ్ సాగర్ రావు నేతృత్వంలో అభివృద్ధికి పిలుపు

**మంచిర్యాల, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

టీఎన్జీవో మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి నేతృత్వంలో తొలి కార్పొరేటర్లుగా గెలిచిన రాచకొండ గోపాల్ రావు, సుదమల్ల హరికృష్ణలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు శాలువాలు కప్పి గౌరవించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎల్లవేళలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కార్పొరేటర్లను కోరారు. దీనిపై కార్పొరేటర్లు స్పందిస్తూ.. స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మార్గదర్శకత్వంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నగరాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మలత, వివిధ మండలాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, గొల్ల శ్రీనివాస్, వెంకటేష్, సుమన్, అభిషేక్, పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జీవన్ రెడ్డి నిబద్ధత కాంగ్రెస్‌కు గర్వకారణం

## పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన ధీశాలి

## సీనియర్లను గౌరవించాలని జగ్గారెడ్డి విజ్ఞప్తి

## రాష్ట్ర ఇన్ ఛార్జి, పీసీసీ అధ్యక్షులకు బహిరంగ లేఖ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి నిబద్ధతపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రశంసలు కురిపించారు. పార్టీ రాష్ట్ర ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు ఆయన ఒక బహిరంగ విజ్ఞప్తి చేశారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### సిద్ధాంతాలకే అగ్రతాంబూలం

జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అసలైన ప్రతీక అని జగ్గారెడ్డి కొనియాడారు. పార్టీ పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న కష్టకాలంలో కూడా ఆయన వెనకడుగు వేయకుండా నిలబడ్డారని తెలిపారు. రాజకీయాల్లో ఎన్నో ఆకర్షణీయమైన అవకాశాలు వచ్చినా, వ్యక్తిగత లాభాల కంటే పార్టీ సిద్ధాంతాలకే ఆయన ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ మనోధైర్యం కోల్పోకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. ఇలాంటి నిబద్ధత గల నాయకులు ఏ పార్టీకైనా ఆస్తి వంటి వారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న జీవన్ రెడ్డి కి ఎక్కడా అవమానం జరగకుండా, నిర్లక్ష్యానికి గురికాకుండా అధిష్టానం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. సీనియర్ నాయకులను గౌరవించడం వల్ల పార్టీ బలం మరింత పెరుగుతుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా జీవన్ రెడ్డి సేవలకు తగిన గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వాన్ని హృదయపూర్వకంగా కోరారు.

# అహర్నిశలు విద్యుత్ ఉత్పత్తి

## హైదరాబాద్ వాసి వెంకటకుమార్ అద్భుత ఆవిష్కరణ

## పగలు సౌరశక్తి, రాత్రి గాలితో 24 గంటలు పవర్

## ఐఐటీ హైదరాబాద్ లో పరికరం ప్రదర్శన



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

సాధారణంగా సోలార్ ప్యానెళ్ల ద్వారా పగటిపూట మాత్రమే విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కానీ, ఇప్పుడు రాత్రింబవళ్లు తేడా లేకుండా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సరికొత్త పరికరం అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన తంగిరాల వెంకటకుమార్ ఈ అద్భుతమైన హైబ్రిడ్ సోలార్-విండ్ స్ట్రీమ్ పరికరానికి రూపకల్పన చేశారు.

### ఐఐటీలో ప్రదర్శన

విండ్ స్ట్రీమ్ ఎనర్జీ టెక్నాలజీ సంస్థ అభివృద్ధి చేసిన ఈ వినూత్న పరికరాన్ని ఐఐటీ హైదరాబాద్ వేదికగా జరిగిన ఒక జాతీయ సదస్సులో ప్రదర్శించారు. ఇందులో అమర్చిన ప్రత్యేక వ్యవస్థ ద్వారా గాలికి తిరుగుతూ సెకనుకు 25 మీటర్ల వేగంతో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని నిర్వాహకులు వివరించారు. పగలు సూర్యరశ్మితో, రాత్రి వేళల్లో గాలి ద్వారా ఇది పనిచేస్తుంది. ఈ హైబ్రిడ్ విండ్ స్ట్రీమ్ యూనిట్లు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 38 దేశాల్లో 1252 చోట్ల విజయవంతంగా పనిచేస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. వీటిని అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, ఫ్యాక్టరీలు, కార్యాలయాలతో పాటు బోట్లు, అంబులెన్సులలో కూడా సులభంగా అమర్చుకోవచ్చు. ముఖ్యంగా రైతులు బోరు బావుల వద్ద వీటిని ఏర్పాటు చేసుకుంటే ఎప్పుడైనా నీటిని తోడుకునే వెసులుబాటు ఉంటుంది. ఒక్కో యూనిట్ ఏర్పాటుకు సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని వారు వెల్లడించారు.

# చైర్ పర్సన్ సీమ రమేష్‌కు సన్మానం

## అంగన్వాడీ సమస్యలపై చైర్ పర్సన్ తో టీచర్ల చర్చ

## నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఘన సత్కారం

## సమస్యలు పరిష్కరిస్తామని సీమ శెట్కార్ హామీ



**జుక్కల్, ఫిబ్రవరి 20 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీమ రమేష్ శెట్కార్ ను స్థానిక అంగన్వాడీ టీచర్లు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆమె అంగన్వాడీల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మానం అనంతరం మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను చైర్ పర్సన్ అడిగి తెలుసుకున్నారు. కొన్ని కేంద్రాల్లో టీచర్లు ఉంటే ఆయాలు లేరని, మరికొన్ని చోట్ల ఆయాలు ఉంటే టీచర్లు లేని పరిస్థితి ఉందని వారు వివరించారు. అలాగే మెజారిటీ కేంద్రాలు సొంత భవనాలు లేక అద్దె గదుల్లోనే కొనసాగుతున్నాయని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ సీమ శెట్కార్ స్పందిస్తూ.. అంగన్వాడీల సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పిల్లల సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శకుంతల, అనసూయ, మంగల్ బాయ్, జయలక్ష్మి, శాంత, శారద, సంగీత పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ముస్లిం లు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసం కేవలం ఆహార నియమాలకే పరిమితం కాదు. ఇది క్రమశిక్షణకు, దానగుణానికి, ఆత్మశోధనకు, దైవచింతనకు ప్రతీక. ఉపవాసం అనేది కేవలం ఒక మతానికి సంబంధించిన ఆచారం కాదు, అది మానవ పరిణామ క్రమంలో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఏర్పడిన ఒక అద్భుతమైన ప్రక్రియ. మానవాళికి మార్గదర్శకంగా, సత్య, అధర్మాల మధ్య తేడాను గుర్తించే ప్రమాణంగా ఖురాన్ అవతరించిన మాసం రంజాన్.

రచన:
ఎం. విజయభాస్కర్
(మనసులో మాట ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి, సామాజిక, ఆధ్యాత్మిక విశ్లేషకులు)



**ఇస్లాం దృష్టిలో రంజాన్**

ఖురాన్ అవతరణ ముస్లింల విశ్వాసం ప్రకారం, రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. ఎందుకంటే మానవాళికి సత్యానికి, అసత్యానికి మధ్య తేడాను చూపే 'ఖురాన్' ఈ మాసంలోనే అవతరించింది.

# ఉపవాసం

## ఒక ఆధ్యాత్మిక మార్గం -ఆత్మశుద్ధికి సోపానం

**లైలత్ అల్-ఖదర్**

రంజాన్ చివరి పది రోజుల్లో వచ్చే బేసి సంఖ్య రాత్రులలో ఒకటైన 'లైలత్ అల్-ఖదర్' (శక్తి రాత్రి) నాడు ప్రవక్త ముహమ్మద్‌కు మొదటి దైవ సందేశం అందింది.

**సౌలభ్యం - కష్టం కాదు**

ఖురాన్ (సూరా అల్-బఖరా 2:185) స్పష్టంగా చెబుతోంది – "అల్లాహ్ మీకు సౌలభ్యాన్ని కోరుకుంటున్నాడు, కష్టాన్ని కాదు." అనారోగ్యంతో ఉన్నవారు లేదా ప్రయాణంలో ఉన్నవారు రంజాన్ తర్వాత ఆ ఉపవాసాలను పూర్తి చేయవచ్చు. ఇది దేవుని పట్ల కృతజ్ఞతను చాటుకునే మార్గం.

**తఖ్వా (దైవభీతి):**

ఉపవాసం ద్వారా కేవలం ఆకలిని భరించడమే కాదు, దేవుని పట్ల భక్తిని, క్రమశిక్షణను (తఖ్వా) పెంపొందించుకోవడమే ప్రధాన లక్ష్యం.



### సనాతన ధర్మంలో ఉపవాస ప్రాశస్త్యం

భారతీయ సంస్కృతిలో ఉపవాసం అనేది వేల ఏళ్ల నాటి సంప్రదాయం. క్రీస్తుపూర్వం 1500 నాటి వేదాలలోనే దీని ప్రస్తావన ఉంది.

**పురాణాల సాక్షిగా:** కూర్మ పురాణం ప్రకారం, వ్రతాలు, ఉపవాసాలు, నియమనిష్ఠలు పాటించడం ద్వారా 'సాయుజ్య ముక్తి' లభిస్తుంది. అంటే జీవాత్మ పరమాత్మలో లీనం కావడం.

**నిత్య కృత్యం:** ఏకాదశి, మహాశివరాత్రి, కార్తీక మాస దీక్షలు వంటివి హిందూ ధర్మంలో ఉపవాసానికి ఉన్న ప్రాముఖ్యతను చాటుతాయి. దానధర్మాలను నిత్య కర్మలో భాగంగా మార్చడం ద్వారా సామాజిక బాధ్యతను కూడా ఇది గుర్తు చేస్తుంది. సనాతన హిందూ ధర్మంలో ఉన్న ఆచారాలు, వ్యవహారాలు, ఇతిహాసాలు, పురాణాలు ఉపవాసదీక్ష ప్రాముఖ్యతను విశదపరిచాయి. దానధర్మాలని నిత్య కర్మలో భాగం చేశారు. అయితే ఇస్లాంలో రంజాన్ మాసలో అవే ఆచార సంప్రదాయాలు మనకు కనిపిస్తాయి.





### 'ఉపవాసం' - అంతరార్థం ఏమిటి?

*భాషా పరంగా చూస్తే, 'ఉపవాస' అనే పదం రెండు సంస్కృత పదాల కలయిక:*

ఉప అంటే దగ్గరగా, వాసం అనగా నివసించడం అంటే, మనలోని ఇంద్రియాలను, ఆలోచనలను అదుపులో ఉంచుకుని, భగవంతుని సన్నిధిలో నివసించడమే ఉపవాసం. కేవలం కడుపు మాడ్చుకోవడం కాకుండా, హృదయాన్ని దైవచింతనతో నింపుకోవడమే దీని అసలైన ఉద్దేశ్యం. మక్కాలో ఇస్లామిక్ పూర్వం అన్యమతస్థులు పాపాన్ని పోగొట్టుకోవడానికి మరియు కరువును నివారించడానికి ముహర్రం పదవ రోజున ఉపవాసం ఉండేవారని వారు సూచిస్తున్నారు.

**శాస్త్రీయ కోణం:** ఆరోగ్య ప్రదాయిని ఆధునిక వైద్యశాస్త్రం కూడా ఉపవాసంలోని గొప్పతనాన్ని అంగీకరిస్తోంది. ఉపవాసం వల్ల శరీరంలో జరిగే అద్భుత మార్పులు ఇవే:

**డిటాక్సిఫికేషన్ (విషతుల్యాల తొలగింపు):** శరీరంలోని హానికరమైన రసాయనాలు బయటకు పంపబడతాయి.

**జీర్ణవ్యవస్థకు విశ్రాంతి:** నిరంతరం పనిచేసే జీర్ణకోశానికి విశ్రాంతి లభించడం వల్ల అజీర్ణం తొలగి, ఆకలి పెరుగుతుంది.

**అవయవాల పునరుజ్జీవం:** కాలేయం శుద్ధి అవుతుంది. మూత్రపిండాల్లోని విషపదార్థాలు, రాళ్లు విసర్జించబడతాయి. ఊపిరితిత్తుల్లోని నంజు తగ్గి శ్వాసక్రియ సాఫీగా జరుగుతుంది.

**గుండె ఆరోగ్యం:** శరీరంలో పేరుకుపోయిన అనవసర కొవ్వు కరగడం వల్ల హృదయ స్పందన మెరుగుపడుతుంది.

**చర్మ కాంతి:** రక్త ప్రసరణ చురుగ్గా మారి, చర్మ వ్యాధులు నయమవుతాయి, ముఖం కాంతివంతంగా తయారవుతుంది.





### సామాజిక విప్లవం - సూఫీ ఉద్యమం

భారతదేశంలో 14-16 శతాబ్దాల మధ్య వ్యాపించిన సూఫీ ఉద్యమం, ఇస్లామిక్ ఆధ్యాత్మికతను భారతీయ వేదాంతంతో ముడివేసింది.

ప్రేమ, భక్తి, మానవతావాదం ద్వారా దేవుణ్ణి చేరుకోవచ్చని చిస్తీ, సుహ్రావర్దీ వంటి సూఫీ సాధువులు బోధించారు.

ఇది మతాల మధ్య గోడలను తొలగించి, సాంస్కృతిక సమ్మేళనానికి దారితీసింది.

స్వాతంత్రోద్యమ సమయంలో 'నిరాహార దీక్ష' అనేది ఒక రాజకీయ ఆయుధంగా మారి, అహింసా మార్గంలో నిరసన తెలిపే గొప్ప సాధనంగా రూపుదిద్దుకుంది.

ఉపవాసం అనేది కేవలం ఒక రోజు పస్తు ఉండటం కాదు, అది ఒక జీవన విధానం. అది మనలోని అహంకారాన్ని చంపి, సహనాన్ని పెంచుతుంది. పేదవారి ఆకలి బాధను అర్థం చేసుకునేలా చేస్తుంది. ఏ మతాన్ని అయినా తాత్విక దృక్పథంతో చూసినప్పుడు, అది మానవాళి శ్రేయస్సు కోసమే అని అర్థమవుతుంది. ఈ రంజాన్ వేళ, ఉపవాస దీక్షల ద్వారా అటు ఆధ్యాత్మిక ఉన్నతిని, ఇటు శారీరక ఆరోగ్యాన్ని పొందుదాం.



# ఫైనల్‌లో భారత మహిళల ఏ జట్టు!

## సెమీస్‌లో శ్రీలంక ఏ పై ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం

### నాలుగు వికెట్లు, అజేయంగా 31 పరుగులతో చెలరేగిన రాధా యాదవ్

## ఆదివారం బంగ్లాదేశ్ ఏ తో టైటిల్ పోరు

**బ్యాంకాక్:** మహిళల ఏషియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత ఏ జట్టు సత్తా చాటింది. టైటిల్ దక్కించుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగిన యువ భారత్.. దర్జాగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం బ్యాంకాక్ వేదికగా జరిగిన తొలి సెమీ ఫైనల్ పోరులో శ్రీలంక ఏ జట్టును 5వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన రాధా యాదవ్ (4వికెట్లు, 31పరుగులు నాటౌట్) ఒంటిచేత్తో జట్టుకు విజయాన్ని అందించింది.

### రాధా యాదవ్ స్పిన్ మాయాజాలం..

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల ధాటికి శ్రీలంక బ్యాటర్లు ఏ దశలోనూ కోలుకోలేకపోయారు. ముఖ్యంగా రాధా యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి వెన్నువిరిచింది. కచ్చితమైన లెంగ్త్ తో బంతులు విసురుతూ కీలకమైన నాలుగు వికెట్లు పడగొట్టి శ్రీలంక పతనాన్ని శాసించింది. మిగతా బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆ జట్టు 19.4 ఓవర్లలో కేవలం 118 పరుగులకే కుప్పకూలింది.

### దంచికొట్టిన బృందా దినేశ్..

119 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత జట్టుకు ఓపెనర్ బృందా దినేశ్ (42 పరుగులు) అదిరిపోయే శుభారంభం ఇచ్చింది. క్రీజులోకి వచ్చినప్పటి నుంచే శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. అయితే, మిడిలార్డర్ లో స్వల్ప తడబాటుతో భారత జట్టు వరుసగా వికెట్లు కోల్పోయి కాస్త కష్టాల్లో పడినట్లు కనిపించింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రాధా యాదవ్.. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అజేయంగా 31 పరుగులు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చింది. దీంతో భారత జట్టు కేవలం 13.3 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 119 పరుగులు సాధించి దర్జాగా ఫైనల్ లో అడుగుపెట్టింది. బౌలింగ్ లో నాలుగు వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్ లోనూ అద్భుతంగా రాణించిన రాధా యాదవ్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ ఘన విజయంతో ఊపుమీదున్న భారత జట్టు, ఆదివారం జరగనున్న ఫైనల్ సమరంలో బంగ్లాదేశ్ ఏ జట్టుతో అమీతుమీ తేల్చుకోనుంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు స్టార్ క్రికెటర్ గుడ్ బై



**చెన్నై:** టీ20 ప్రపంచ కప్ 2026లో మరో మ్యాచ్‌తో గ్రూప్ స్టేజ్ ముగియనుంది. దీంతో అనేక జట్ల ప్రయాణం ముగిసింది. ఎనిమిది జట్లు ఇప్పటికే సూపర్ 8 దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో కెనడా క్రికెట్ చరిత్రలోనే విజయవంతమైన ఆటగాడు, ఆ జట్టు మాజీ కెప్టెన్ నవనీత్ ధలివాల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. గురువారం చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా అఫ్గానిస్థాన్ జట్టుతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ అనంతరం తన 11 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు.

### కోచ్‌గా సరికొత్త ఇన్నింగ్స్..

మైదానాన్ని వీడినా.. క్రికెట్‌ను వీడనని నవనీత్ తెలిపాడు. కెనడాలో అట్టడుగు స్థాయిలో ఉన్న యువ క్రికెటర్లను తీర్చిదిద్దేందుకు కోచింగ్ వైపు వెళ్లనున్నట్టు ప్రకటించాడు. 19 ఏళ్ల యువ ఆటగాడు యువరాజ్ సమ్రా.. న్యూజిలాండ్‌పై సెంచరీ బాదడం చూస్తుంటే కెనడా క్రికెట్ భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని తాను నమ్ముతున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా ఈ టోర్నీలో కెనడా గ్రూప్ స్టేజిలోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే.

# ఆస్ట్రేలియా ఘన విజయం!

## తొమ్మిది వికెట్ల తేడాతో ఒమన్ చిత్తు.. ఊరట గెలుపుతో ఆసీస్ వీడ్కోలు

- 104 పరుగులకే కుప్పకూలిన ఒమన్ బ్యాటింగ్ లైనప్
- నాలుగు వికెట్లతో చెలరేగిన ఆడమ్ జంపా
- ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డ మిచెల్ మార్ష్ (64 నాటౌట్)



**కాండీ (శ్రీలంక):** టి20 ప్రపంచకప్‌లో ఇప్పటికే సూపర్-ఎయిట్ అవకాశాలను కోల్పోయి తీవ్ర నిరాశలో ఉన్న ఆస్ట్రేలియా జట్టు.. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఒమన్ పై ప్రతాపం చూపించింది. శుక్రవారం పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్-బి నామమాత్రపు మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో ఒమన్ ను చిత్తు చేసింది. బౌలింగ్‌లో ఆడమ్ జంపా (4/21), బ్యాటింగ్ లో కెప్టెన్ మిచెల్ మార్ష్ అద్భుత అర్ధ శతకంతో రాణించడంతో ఆసీస్ అలవోక విజయాన్ని అందుకుంది. ఈ ఓదార్పు గెలుపుతో గ్రూప్-బిలో మూడో స్థానంతో ఆస్ట్రేలియా టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2009 తర్వాత టి20 ప్రపంచకప్ లో ఆసీస్ గ్రూప్ దశలోనే వెనుదిరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



### కట్టుదిట్టమైన బౌలింగ్.. తడబడిన ఒమన్

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు కచ్చితమైన లైన్, లెంగ్త్ తో దాడి చేయడంతో ఒమన్ బ్యాటర్లు ఏ దశలోనూ నిలదొక్కుకోలేకపోయారు. ఇన్నింగ్స్ తొలి బంతికే అమీర్ కలీమ్ ను క్లీన్ బౌల్డ్ చేసిన పేసర్ జేవియర్ బార్ట్ లెట్.. ఆసీస్ కు అదిరిపోయే శుభారంభం ఇచ్చాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో ఒమన్ వికెట్లు కోల్పోతూ కష్టాల్లో పడింది. మిడిలార్డర్ లో వసీం అలీ (32 పరుగులు) కాసేపు ఒంటరి పోరాటం చేశాడు. జతీందర్ సింగ్ (17), హమ్మద్ మీర్జా (16) మినహా మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. ముఖ్యంగా స్పిన్నర్ ఆడమ్ జంపా వరుస బంతుల్లో వికెట్లు పడగొట్టి ఒమన్ పతనాన్ని శాసించాడు. దీంతో 16.2 ఓవర్లలో కేవలం 104 పరుగులకే ఒమన్ జట్టు కుప్పకూలింది. ఆసీస్ బౌలర్లలో జంపా నాలుగు, బార్ట్ లెట్ రెండు, మ్యాక్స్ వెల్ రెండు వికెట్లు పడగొట్టగా.. నాథన్ ఎల్లిస్, మార్కస్ స్టోయినిస్ తలో వికెట్ తీశారు.

### రెచ్చిపోయిన మార్ష్.. సునాయాస ఛేదన

105 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏమాత్రం తడబడలేదు. ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ తొలి ఓవర్ నుంచే ఒమన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. పవర్ ప్లే ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా 73 పరుగులు రాబట్టారు. 33 బంతులు ఎదుర్కొన్న మార్ష్.. 7 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో ఎండ్ లో ట్రావిస్ హెడ్ (32) ధాటిగా ఆడుతూ షకీల్ అహ్మద్ బౌలింగ్ లో వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జోష్ ఇంగ్లిస్ (12 నాటౌట్) మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా కేవలం 9.4 ఓవర్లలో వికెట్ నష్టపోయి 108 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. అద్భుత బౌలింగ్ ప్రదర్శన కనబరిచిన ఆడమ్ జంపాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# నేటి నుంచి సూపర్-8 సమరం!




- గ్రూప్ దశను దాటి సత్తా చాటనున్న ఎనిమిది మేటి జట్లు
- కొలంబో వేదికగా న్యూజిలాండ్, పాకిస్థాన్ మధ్య తొలి పోరు
- రేపు అహ్మదాబాద్ లో దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనున్న టీమిండియా

**అహ్మదాబాద్ :** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచకప్ సూపర్-8 పోరుకు రంగం సిద్ధమైంది. లీగ్ దశలో తమదైన ఆటతో ఆకట్టుకున్న ఎనిమిది మేటి జట్లు ఇక అసలు సిసలు సమరానికి సై అంటున్నాయి. కొలంబో వేదికగా శనివారం (ఫిబ్రవరి 21న) పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్ తో ఈ సెకండ్ ఫేజ్ మొదలుకానుంది. ట్రోఫీ దిశగా అడుగులు వేయాలంటే ఇక్కడి నుంచి ప్రతి మ్యాచ్ అత్యంత కీలకమే. ఈ నేపథ్యంలో రెండు గ్రూపుల్లోని జట్ల బలాబలాలు, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో ఒకసారి పరిశీలిద్దాం.

### గ్రూప్-1: టైటిల్ ఫేవరెట్ల సమూహం

ఈ గ్రూపులో భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉన్నాయి. సొంతగడ్డపై ఆడుతుండటం టీమిండియాకు అతిపెద్ద బలం. బ్యాటింగ్ లో టాప్ ఆర్డర్ అద్భుత ఫామ్ లో ఉంది. ముఖ్యంగా పిచ్ లు స్పిన్ కు అనుకూలిస్తున్న నేపథ్యంలో భారత స్పిన్నర్లు ప్రత్యర్థి బ్యాటర్లకు సింహస్వప్నంగా మారే అవకాశం ఉంది. లీగ్ దశలో ఓటమెరగకుండా దూసుకొచ్చిన టీమిండియా.. కచ్చితంగా టైటిల్ ఫేవరెట్లలో ఒకటి. రేపు (ఫిబ్రవరి 22న) అహ్మదాబాద్ వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్ ఆడనుంది. బ్యాటింగ్, పేస్ బౌలింగ్ విభాగాల్లో అత్యంత సమతూకంగా ఉన్న జట్టు దక్షిణాఫ్రికా. భారీ హిట్టర్లకు ఏమాత్రం కొదవ లేదు. అయితే నాకౌట్, కీలక మ్యాచుల్లో ఒత్తిడికి చిత్తయ్యే పాత అలవాటును వదిలించుకుంటే ఈ జట్టును ఆపడం ప్రత్యర్థులకు పెను సవాలే. టీ20 ఫార్మాట్ కు పెట్టింది పేరు కరీబియన్లు. భారీ సిక్సర్లు కొట్టే బ్యాటర్లతో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా వెస్టిండీస్ కు ఉంది. లీగ్ దశలో కాస్త తడబడినా, సూపర్-8లో వీరు మరింత ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉంది. పెద్దగా అంచనాలు లేకుండా బరిలోకి దిగుతున్న జింబాబ్వే జట్టు అండర్ డాగ్ గా సత్తా చాటేందుకు చూస్తోంది. లీగ్ దశలో సమిష్టి కృషితో సంచలనాలు సృష్టించి ఇక్కడిదాకా చేరుకుంది. పెద్ద జట్లకు షాకివ్వగల సామర్థ్యం వీరికి ఉంది.

### గ్రూప్-2: ఉత్కంఠ రేపే పోరు

ఈ గ్రూపులో శ్రీలంక, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. టోర్నీకి సహ ఆతిథ్యం ఇస్తున్న శ్రీలంక.. సొంత పరిస్థితులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని చూస్తోంది. సొంత ప్రేక్షకుల మద్దతు వీరికి అదనపు బలం. స్పిన్నర్లే ఆ జట్టుకు ప్రధాన ఆయుధం. బ్యాటర్లు నిలకడగా రాణిస్తే సెమీస్ చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎప్పుడు ఎలా ఆడుతుందో ఊహించడం కష్టమైన జట్టు పాకిస్థాన్. అద్భుతమైన పేస్ బౌలింగ్ దళం ఆ జట్టు సొంతం. కెప్టెన్ బాబర్ ఆజం ఫామ్ లోకి రావడం ఆ జట్టుకు సానుకూలాంశం. లీగ్ దశలో ఆకట్టుకున్న ఈ జట్టు, సూపర్-8లో తొలి పోరులో న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. తొలి బంతి నుంచే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించాలనే దూకుడుతో ఆడే జట్టు ఇంగ్లండ్. బ్యాటింగ్ లో చాలా లోతు ఉంది. ఎనిమిదో స్థానం వరకు భారీ హిట్టర్లు ఉన్నారు. బౌలింగ్ పదును పెంచుకుంటే ఈ జట్టు కూడా ట్రోఫీ రేసులో బలంగా నిలబడుతుంది. ఐసీసీ టోర్నీల్లో ఎంతో క్రమశిక్షణతో ఆడే జట్టు కివీస్. ప్రతి టోర్నీలోనూ ఎలాంటి హడావుడి లేకుండా నిలకడగా రాణిస్తూ సెమీస్ చేరుకోవడం న్యూజిలాండ్ కు అలవాటు. ఫీల్డింగ్ లో అదరగొట్టే ఈ జట్టు, ఏ ప్రత్యర్థినైనా దీటుగా ఎదుర్కొనే వ్యూహాలతో బరిలోకి దిగనుంది. లీగ్ దశ ముగిసిపోవడంతో, ఇక అసలైన క్రికెట్ మజా ప్రేక్షకులకు దక్కనుంది. ప్రతి మ్యాచ్ ఫైనల్ ను తలపించేలా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా



## కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు

నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్.. ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీరు మాములు వాళ్లు కాదండీ' అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు. మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.







## ఉస్తాద్ నుంచి 22న మరో సాంగ్ విడుదల

గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ – డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.



## డాటర్ ఆఫ్ ప్రసాదరావు ట్రైలర్ విడుదల

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. 'రెక్కీ', 'విరాటపా లెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఆస క్తికర థ్రిల్లర్ మూవీ ఇది. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు.



## యశ్ టాక్సిక్ టీజర్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్'. 'ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజెబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.

# వినోదాల 'హే బల్‌వంత్'

## నవ్వుల పందేనికి సుహాస్ సిద్ధం!



**పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా, బలమైన కథా బలముంటే చిన్న సినిమాలు కూడా థియేటర్లలో భారీ విజయాలు సాధిస్తాయని ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రాలు నిరూపించాయి. అదే బాటలో బన్నీ వాస్, వంశీ నందిపాటి నిర్మాణంలో సుహాస్ కథానాయకుడిగా వచ్చిన తాజా చిత్రం 'హే బల్‌వంత్'. వినూత్నమైన ప్రమోషన్లతో ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో చూద్దాం.**

కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తన తండ్రి బల్‌వంత్ (నరేష్) చేసే వ్యాపారాన్నే వారసత్వంగా స్వీకరించాలని అనుకుంటాడు. అయితే ఆ వ్యాపారం ఏమిటో తండ్రి ఎప్పుడూ చెప్పడు. చదువు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యంతో ఉన్న తండ్రి స్థానంలో ఆఫీస్ బాధ్యతలు చేపట్టేందుకు వెళ్లి షాక్‌కు గురవుతాడు. ఇంతకీ ఆ రహస్య వ్యాపారం ఏంటి? దానివల్ల కృష్ణ ప్రేమకు, తండ్రితో ఉన్న బంధానికి ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయన్నదే ఈ చిత్ర కథాంశం.

### మనసును హత్తుకునే ముగింపు

దర్శకుడు గోపి అచ్చర వినోదాన్ని పంచుతూనే అంతర్లీనంగా ఒక మంచి ఎమోషన్‌ను చెప్పడంలో సఫలమయ్యారు. సినిమా ప్రథమార్థంలో వచ్చే సీక్రెట్ బిజినెస్ కామెడీ, కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగిపోతాయి. ముఖ్యంగా ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ కడుపుబ్బ నవ్విస్తుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ల కామెడీ ట్రాక్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ద్వితీయార్థంలో కథ కిడ్నాప్ డ్రామా వైపు మళ్లినా, వెన్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ సన్నివేశాలు వినోదాన్ని పంచుతాయి. ముగింపులో తండ్రి–కొడుకుల భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించారు.

### నటనలో సుహాస్ మార్కు:

సుహాస్ తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ సీన్లలో మరోసారి మెప్పించాడు. మిత్ర పాత్రలో శివాని నాగారం ఉత్సాహంగా కనిపించగా, తండ్రి పాత్రలో నరేష్ నటన వినోదాత్మకంగా ఉంది. సుదర్శన్ కామెడీ టైమింగ్, వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు చక్కని వినోదాన్ని జోడించాయి. వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సన్నివేశాలకు బలాన్ని ఇచ్చింది. నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.



**చివరగా:** నవ్వుతూనే మనసును హత్తుకునే తండ్రి–కొడుకుల కథ 'హే బల్‌వంత్'.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861